3-8Pg1exHMNWJQE.qxd:3-8Pg1exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha Digital
Published from Srikakulam Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
3-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 183 పేజీలు: 12 వెల: 8.00

ప్రజ్వల్ రేవణ్ణకు జీవితఖైదు 5లో

పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ

# రైతును రాజును చేస్తా

## 'అన్నదాత సుఖీభవ' నిధులు విడుదల చేసిన సిఎం చంద్రబాబు

రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7వేలు జమ

46,85,838 మంది రైతులకు లబ్ధి

టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు

వెలుగొండ ఫేజ్-1తో ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు

సూపర్‌సిక్స్ అమలు సక్సెస్: సిఎం

**దర్శి, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్‌లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశంజిల్లా దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చునిఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతులఖాతాల్లో రూ.7వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపుముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింపచేస్తామని సీఎం స్పష్టం చేశారు. **రైతుల కళ్లల్లో ఆనందం చూశా:** అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికి రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేత పట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, >>2


శనివారం తూర్పు వీరాయపాలెంలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన సందర్భంగా సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు రామానాయుడురెడ్డి, అచ్చెన్నాయుడు తదితరులు



# '3'కు చేరువలో భారత్

## స్వదేశీ ఆయుధాలతో 'సిందూర్' సక్సెస్

భారత్ శత్రువులు భూగర్భంలో కూడా ఉండకూడదు

'ఉగ్ర'మద్దతుదారులే ఏడుస్తున్నారు: వారణాసిలో ప్రధాని మోడీ

**వారణాసి, ఆగస్టు 2:** ఆధునిక భారత దేశం శత్రుదేశాలకు కాలభైరవుడు అవుతాడని ప్రధాని మోడీఅన్నారు. తన స్వంత నియోజకవర్గం వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. భారత దేశ శత్రువులు భూగర్భంలో కూడా బ్రతికి ఉండరాదు అని అన్నారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ గురించి ఆయన ప్రస్తావిస్తూ కాంగ్రెస్ పార్టీ వైఖరిని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్‌ను తమాషా అని పేర్కొన్న కాంగ్రెస్‌ను తప్పుపట్టారు. తాజాగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ ఎంపీ పరిణీతి షిండే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్‌ను ఎవరైనా తమాషా అని పిలుస్తారా అని ప్రధాని అన్నారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ వల్ల విపక్ష నేతలకు కడుపు నొప్పి పుడుతోందన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేశామన్న వాస్తవాన్ని కాంగ్రెస్ కానీ, దాని మిత్రులు జీర్ణించుకోలేకపోతున్నట్లు చెప్పారు. విశ్వనాథుడి ఆశీర్వాదంతో ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నామన్నారు. కాశీలో ఉన్న మాస్టర్లను అడగాలనుకుం టున్నానని, భారత శక్తిపై మీరు గర్వంగా ఫీలవ్వడం లేదా అని ప్రధాని అన్నారు. భారత్‌లో తయారీ అయిన ఆయుధాలు ఆపరేషన్ సింధూర్ సమయంలో తమ సత్తాను చాటినట్లు చెప్పారు. పాకిస్థాన్‌లో ఉన్న చాలా వైమానిక స్థావరాలు ఇంకా ఐసీయూ స్థితిలోనే ఉన్నాయని, పాకిస్థాన్ బాధపడుతోందని, దాన్ని ఎవరైనా అర్థం చేసుకోగలరని, కానీ కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు మాత్రం పాకిస్థాన్ బాధను చూడలేకపోతున్నారని ప్రధాని అన్నారు. >>2

## ఉచిత బస్సుపై రేపు ఉపసంఘం కీలక భేటీ

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఈ నెల 15 నుంచి ప్రారంభించనన్నది,ఆ మేరకు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే కీలక ప్రకటన చేసింది,ఈ క్రమంలో ఉచిత బస్సు పథకంపై మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అనిత, సంధ్యారాణితో కూడిన మంత్రివర్గ ఉప సంఘం ఈ నెల 4న సమావేశం కానుంది. అదే విధంగా ఈ నెల 6న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ స్కీం గురించి నిర్ణయం తీసుకొని అధికారికంగా విధివిధానాలు ప్రకటించనున్నారు. ఈ పథకానికి స్త్రీశక్తి అనే పేరు పెట్టారంట్లూ ఓ టికెట్ విస్తతంగా ప్రచారంలోకి వచ్చింది,అయితే . అది డమ్మీ టికెట్ అని, పథకం పేరు ఇంకా ఖరారు కాలేదని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మహిళలకు ఉచితబస్సు ప్రయాణంపై ఏపీఎస్‌ఆర్టీసీ సన్నద్ధమవుతోంది. ఎక్కువ బస్సులు అందుబాటులో ఉండేలా చూడటం, అదనపు డ్రైవర్లను సమకూర్చుకోవడం, కండక్టర్లకు శిక్షణపై అధికారులు దృష్టిపెట్టారు. సంస్థలో 11,449 బస్సులు ఉండగా,అందులో పల్లెవెలుగు, అల్ట్రాపల్లెవెలుగు, సిటీ >>2


శనివారం రహదారి ప్రాజెక్టుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

# ఇథనాల్ సృష్టికర్తలు రైతులే

## దేశ ఆర్థికవ్యవస్థ పటిష్టం వారితోనే..

నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ల వ్యవస్థల వల్లే దేశపురోగతి: కేంద్రమంత్రి గడ్కరీ

రాష్ట్రంలో 27 రహదారులకు శంకుస్థాపన, రెండు ప్రాజెక్టులను ప్రారంభించిన కేంద్రమంత్రి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రగతి నీరు,విద్యుత్తు, రవాణా,కమ్యూనికేషన్ వ్యవస్థలు కీలక పాత్రను వహిస్తాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఏపీ అభివృద్ధిలో నౌకాయాన శాఖ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాజధాని ప్రాంతంలోని ఓ సమావేశ ప్రాంగణంలో రాష్ట్రంలో రూ.5,233 కోట్లు విలువైన 27 జాతీయ రహదారులకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ,సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి శంకుస్థాపన చేసారు.రెండు ప్రాజెక్టలను ప్రారంభించి జాతికి అంకితం చేసారు. రాష్ట్రంలో 185 కి.మీ మేర రూ.2,381 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు శంకుస్థాపన జరిగితే 87కి.మీ మేర రూ.2,852 కోట్ల విలువైన రెండు ప్రాజెక్టులు ఉన్నాయి, ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కె. రామ్మోహన్ నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయశాఖ మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్రమంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీజనార్థన్ రెడ్డి. పాల్గొన్నారు.ఆయా ప్రాజెక్టులను ప్రారంభించిన తరువాత నితిన్ గడ్కరీ మాట్లాడుతూ షిపింగ్, పోర్టులు, రోడ్లు అభివృద్ధి చెందితే ఆ దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామన్నారు. కొద్ది కాలంలోనే జపాన్‌ను అధిగమించామన్నారు. ఒకటి,రెండు స్థానాల్లో అమెరికా చైనా ఉన్నాయి. మోడీ హయంలో మన రైతులు విద్యుత్తుతయారు చేస్తున్నారు. ఇథనాల్ వల్ల దేశంలోరూ.లక్షలకోట్లు ఆదా అవుతాయన్నారు.భవిష్యత్తులో >>2

## లిక్కర్ స్కాం: సిట్‌వద్ద కీలక వీడియో

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో వైసీపీ నేరారోపణను ఎదుర్కొంటున్న వారికి సంబంధించి సిట్‌కు ఓ వీడియో లభ్యమైనట్లు సమాచారం. ఈ కేసులో ఒక నిందితునిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి. డబ్బుల ఉంచిన స్థావరానికి సంబంధించి వెంకటేష్ నాయుడు ఫోన్ నుంచి వీడియోను రిట్రీవ్ చేశారు సిట్ అధికారులు. ఆ వీడియోలో మద్యం ముడుపుల లావాదేవిలు జరిగినట్లు చెప్పబడుతున్న ప్రదేశంలో నోట్ల కట్టలతో చెవిరెడ్డి పీఏ వెంకటేష్ నాయుడు సిట్‌కు అడ్డంగా దొరికిపోయాడు. వెంకటేష్ నాయుడు ఫోన్‌నుంచి రిట్రీవ్ చేసిన వీడియోలో డబ్బుల డెన్‌లో నోట్ల కట్టలు లెక్కించుకుంటూ ఉన్న వీడియో సంచలనం రేపుతోంది. ఈ కేసులో ఇప్పటికే >>2

15 సీట్లు రాకపోయి ఉంటే

## మోడీ ప్రధాని కాలేరు

ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** మూడోసారి ప్రధానిగా పాలన చేపట్టిన నరేంద్రమోడీ అతితక్కువ మెజార్టీతో పదవి చేపట్టారని, మరో 15 సీట్లు రాకపోయి ఉంటే ఆయన ప్రధాని అయ్యేవారు కాదని ఎఐసిసి నాయకుడు రాయ్‌బరేలి ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. తాను దేశానికి రాజు కావాలని అస్సలు అనుకోవడం లేదని, అలాంటి భావనకు తాను పూర్తి వ్యతిరేకినని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. శనివారం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ ప్రసంగాన్ని మొదలుపెట్టగానే, ఇస్ దేశ్ కా రాజా కైసా హో, రాహుల్ గాంధీ జైసా హో అంటూ పలువురు సభికులు నినాదాలు చేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ, "లేదండి, నేను రాజును కాదు. రాజు కావాలని నాకు లేదు. నేను రాజుకు వ్యతిరేకిని. రాజు అనే భావనను కూడా నేను వ్యతిరేకిస్తాను" అని తేల్చి చెప్పారు. గతంలో రాజు అనే పదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రాహుల్ గాంధీ విమర్శించారు. దేశ ప్రజల అభిప్రాయాన్ని,మనోభావాలను మోడీ ఆలకించడం లేదని ఆనాడు కాంగ్రెస్ అగ్రనేత ధ్వజమెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ)పై రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలుచేశారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ ఇప్పటికే చచ్చిపోయిందని ఆయన విరుచుకుపడ్డారు. 2024లోక్‌సభ >>2



# ఎన్డీయె కూటమిని విచ్ఛిన్నం చేయలేరు

రహదారి వ్యవస్థ మరింత పటిష్టం: డిసిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంగాని,రాష్ట్రంగాని ప్రగతి పథంలో ముందుకు నడవాలంటే రవాణా వ్యవస్థ కీలకమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు,ఈ దిశలో కేంద్రంలోను,రాష్ట్రంలోను రహదారి వ్యవస్థను పటిష్టం చేసే దిశలో ఎన్డీఏ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.కూటమిలో ఉన్న మూడు పార్టీల్లోని నేతలు, కార్యకర్తలకు చిన్నచిన్న పొరపచ్చాలు ఉన్నా.. మీ స్థాయిలోనే పరిష్కరించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మన కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి వైసీపీ నేతలు ఎంతో ప్రయత్నం చేస్తారని.. మనం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అభివృద్ధిలో వెనుకబడ్డ ఏపీ తిరిగి ముందుకు వెళ్లే ప్రయత్నం చేయాలని ఆకాంక్షించారు. కనీసం 15 సంవత్సరాలు ఈ కూటమి చాలా బలంగా ఉండాలని ఉద్ఘాటించారు. తమ ఈ ప్రయత్నం వల్లే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని నొక్కిచెప్పారు.శనివారం మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఈరోజు రోడ్లు వేయడమే కాదని.. ఇది భారత భవిష్యత్తుకు బలమైన పునాది అని పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ఈ దేశ ప్రగతికి చిహ్నాలు రవాణా మార్గాలని నొక్కిచెప్పారు. గోల్డెన్ క్వార్డలేటర్ ద్వారా రహదారులు దేశ దశను దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పాయ్ మార్చారని కొనియాడారు. భారతదేశం ఎదుగుదలకు అసలైన బలం మౌలిక వసతులని, దీనికి ప్రధాన కారణం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అని ఉద్ఘాటించారు. 2014లో దేశంలో జాతీయ రహదారులు 91 వేల కిలోమీటర్లు ఉండగా.. ఇప్పుడు లక్షా 40వేల కిలోమీటర్లకు చేరిందని చెప్పుకొచ్చారు. నిర్మాణ వేగం మూడు రెట్లు, బడ్జెట్ ఆరురెట్లు పెరిగిందని వివరించారు. అందుకే గడ్కరీని హైవే మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారని ప్రశంసించారు పవన్ కల్యాణ్.

గత జగన్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం నుంచి సహకారం వచ్చినా సరైన విధంగా స్పందించలేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.550కోట్లు ఇస్తే ఏపీ ప్రభుత్వం రూ.50 కోట్లు ఇచ్చిరోడ్లు వేశామని వెల్లడించారు. రవాణా లేని ఏజెన్సీ ప్రాంతాలను రోడ్లతో కలుపుతున్నామని అక్కడ డోలీ మోతలు లేకుండా చేశామని తెలి పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.50 కోట్లు ఇవ్వడంతో >>2



# దేవాంశ్ కోసం సెలవు పెట్టా..

కుమారుని స్కూలుకు హాజరైన మంత్రి లోకేష్

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మంత్రి నారా లోకేష్ దంపతులు తమ కుమారుడు దేవాంశ్ చదువుతున్న పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరయ్యారు. ఆ సందర్భంగా తీసుకున్న సెల్ఫీ ఫొటోను ఆయన 'ఎక్స్'లో పంచుకున్నారు. 'ప్రజా జీవితంలో తీరిక లేకుండా ఉన్న సమయంలో.. ఇలాంటి క్షణాలు ప్రత్యేక అనుభూతిని ఇస్తాయి. దేవాంష్ నవ్వు, చెప్పే ముచ్చట్లు తండ్రిగా సంతోషాన్నిస్తాయి కుమారుడిని చూసి గర్వపడుతున్నా' అని పేర్కొన్నారు. కొన్ని అనుభూతులు మరువలేని,అవి జ్ఞాపకాల్లో పదిలింగా ఉంటాయన్నారు.ఆయన తన ఎక్స్ పోస్టులో భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాంష్‌తో కలిసి దిగిన స్వీయ ఛాయా చిత్రాన్ని(సెల్ఫీ)నిజతపరిచారు. రాష్ట్రంలోని పెట్టుబడుల ఆకర్షణతోపాటు రాష్ట్రంలో కీలక మంత్రిగా, అంతకంటే ఎక్కువగా ముఖ్యమంత్రి కుమారుడిగా నిరంతరం అనేక సమావేశాలు, అధికార పర్యటనలతో నిత్యం తీరిక లేకుండా గడిపుతున్నారు లోకేష్. అయితే ఈసారి మాత్రం తన కొడుకుపాఠశాలలో జరిగే కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక రోజు సెలవు తీసుకున్నా..అంటూ >>2

## ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగానికి ప్రోత్సాహం

పర్యాటకం అభివృద్ధికి చర్యలు: మంత్రి దుర్గేష్




**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటక, ఆతిథ్యరంగాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ఏపీలోని కూటమి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ ఫెయిర్ మోంట్ ప్యాలెస్ లో ఆగస్ట్ 13 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈవెంట్ అండ్ ఎంటర్ టైన్ మెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ వార్షికోత్సవ కార్యక్రమానికి మంత్రి కందులదుర్గేష్, రాష్ట్రపర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ >>2

# రాగులపాడు లిఫ్ట్ నుండి 10 పంపులతో ఎత్తిపోతలు


రాగులపాడు లిఫ్ట్ నుండి 10 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్న దృశ్యం

హంద్రీనీవా చరిత్రలో సరికొత్త రికార్డు

3,150 క్యూసెక్కుల మేర పారుతున్న కృష్ణా జలాలు

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త:** అసాధ్యం..సుసాధ్యమైంది. రాయలసీమ జిల్లాలకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా కాలువ నీటి ఎత్తిపోతల్లో సరికొత్త రికార్డు శనివారం ఆవిష్కృతమైంది. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామం వద్దగల 8వలిఫ్ట్ నుండి 10పంపులతో కృష్ణా >>2

# రైతును రాజును చేస్తా

>> సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్‌సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5వేలు చొప్పున జమ చేశాం. దీని కోసం కోట్లు ఇస్తున్నాం. జిల్లాలోని 2,65,317 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి కలుగుతోంది. అలాగే దర్శి నియోజకవర్గంలో 42,786 మంది రైతులకు రూ.29 కోట్లు ఇస్తున్నాం. దర్శి మండలంలో 10,972 మంది రైతులకు రూ.7.36 కోట్లు ఇస్తున్నాం. ఒక్క వీరాయపాలెంలోనే 476 మంది రైతులకు రూ.31,00,000 లక్షలు ఇస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.

**సూపర్‌సిక్స్ అమలు సంతోషాన్నిస్తోంది:** రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తు పెట్టుకుని ఎన్నికలకు



శనివారం సీఎం చంద్రబాబుకు జ్ఞాపికను అందచేస్తున్న దృశ్యం

రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2వేలు చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్ర, రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7వేలు జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ధి కలుగుతోంది అని సీఎం తెలిపారు.

**సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబరు:** పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్‌కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. అలాగే 155251 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. అన్నదాత సుఖీభవ కింద ప్రకాశం జిల్లాకు రూ.186 వెళ్లాం. ప్రజలు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేసింది. చాలా సమస్యలు వచ్చాయి. ఎన్ని కష్టాలున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూపర్‌సిక్స్ అమలు చేస్తున్నాం. నేను హామీ ఇచ్చినట్టే పెంచిన రూ.4000 పింఛన్ గత ఏడాది ఏప్రిల్ నుంచే ఇచ్చాను. పింఛన్ల కోసం ఏడాదికి 64 లక్షల మందికి రూ.32,134 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.1000 మాత్రమే పెంచింది. భర్త చనిపోతే భార్యకు వితంతు పెన్షన్ ఎగ్గొట్టారు. ఎవరైనా లబ్దిదారులు రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా మూడు నెలల మొత్తాన్ని ఒకే సారి ఇస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

**15వ తేదీ నుంచి ఉచిత బస్సు:** తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికి రూ.15వేలు ఇచ్చాం. గత ప్రభుత్వం అందరికి ఇస్తామని ఎన్నికల్లో చెప్పి తీరా గెలిచాక మాట మార్చి ఒక్కరికే పరిమితం చేశారు. దీపం పథకం కింద ఆడ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపాను. దీపం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఇందుకోసం రూ.2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. ఈనెల ఆగష్టు 15న స్త్రీ శక్తి కింద ఆడ బిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. దీని వల్ల రాష్ట్రంలో 2 కోట్ల 60 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుంది. మీ పెద్దలు ఇచ్చిన ఆస్తి కంటే నేను నెలవారీ చేసే సాయమే ఎక్కువ. ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు పెట్టి రూ.5కే భోజనం పెడుతుంటే గత ప్రభుత్వం క్యాంటీన్లను మూసేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. **రిజర్వాయర్లు కళకళ :** ముందు చూపుతో అన్ని రిజర్వాయర్లకు నీరు వదలడంతో 700 టీఎంసీలతో రిజర్వాయర్లన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, కాటన్ బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్, సోమశిలలో సమృద్ధిగా నీరు ఉంది. ఎవరికి తాగు, సాగు నీటి కొరత లేకుండా నదుల అనుసంధానం చేస్తాం. భూగర్భ జలాల పెంపుపై ప్రజలు కూడా దృష్టి సారించాలని కోరుతున్నాను. 2014-19 మధ్య కాలంలో సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం రూ.12 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. గత పాలకులు ఉచిత భీమా పథకాన్ని నాశనం చేస్తే కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ మేం దాన్ని పునరుద్దరించాం. వైసీపీ హయాంలో రూ.1,670 కోట్ల ధాన్యం డబ్బులను రైతులకు ఎగ్గొట్టారు. కూటమి వచ్చాకే ఆ బకాయిలన్నీ చెల్లించాం. గుండ్లకమ్మ గేట్లకు మేం మరమ్మత్తులు చేసి ప్రాజెక్టును సంరక్షించాం. వెలిగొండను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. వచ్చే సీజన్‌కి ఫేజ్ వన్ పూర్తి చేసి కృష్ణా జలాలు వెలిగొండ ద్వారా ప్రకాశం జిల్లాకు తీసుకువస్తాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, పార్టీ జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఇథనాల్ సృష్టికర్తలు రైతులే

>> విమానాలు కుడా రైతులు తయారు చేసే ఇంధనంతో నడుస్తాయన్నారు.ఇథనాల్,మిథనాల్, సీఎన్‌జీ,బయో డిజిల్ వినియోగం పెరుగుతుందన్నారు.ఈవీ వాహనాల తయారీ శరవేగంగా పెరుగుతుందన్నారు., లిథియం బ్యాటరీలు ఖర్చు క్రమంగా తగ్గుతుందన్నారు,వందశాతం ఇథనాల్‌తో నడిచే వాహనాలు రావాలన్నారు,.కాలుష్య రహిత దేశమే మన లక్ష్యం కావాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.లక్షల కోట్లుతో పనులు ప్రారంభిస్తామన్నారు.నాగ్‌పూర్, జబల్‌పుర్‌లో వరిగడ్డి వినియోగించి రోడ్లు వేసామన్నారు.ఏపీ అన్ని రంగాల్లో వేగంగా దూసుకుని పోతుంది,మంచి నాయకుడు ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.చంద్రబాబు గురించి వినేవాళ్ళమన్నారు.ఆయన లాంటి విజన్ ఉన్న నాయకులు అరుదుగా ఉంటారన్నారు. మన దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 12శాతంగా ఉందన్నారు.అది 22 శాతానికి పెరగాలన్నదే తమ లక్ష్యం అని గడ్కరీ అన్నారు,మన రైతులు కేవలం అన్నదాతలు మాత్రమే కాదు. ఇంధన దాతలు కూడా. రాష్ట్ర పర్యటనలో భారీ ప్రాజెక్టులను మంజూరు చేస్తూ ప్రకటన చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ హైదరాబాద్ విజయవాడరోడ్డు 6 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.6700కోట్లు విజయవాడ మచిలీపట్నం రోడ్డు 6 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.2600 కోట్ల వినుకొండ గుంటూరు రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.2605 కోట్లుగుంటూరు నిజాంపట్నం రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.2000 కోట్లుబుగ్గకయిప గిద్దలూరు రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.4,200 కోట్లు ఆకివీడు దిగమర్రు రోడ్డు 4 లేన్లు చేస్తారు. రూ.2500 కోట్లు పెడన లక్ష్మీపురం రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.4,200 కోట్లు ముద్దనూరు కడప రోడ్డు 4 లేన్లు చేస్తారు. ఖర్చు రూ.1182 కోట్లు ఇవి కాకుండా హైదరాబాద్ విజయవాడ గ్రీన్ ఫీల్డ్ హైవే కూడా మంజూరు చేశారు.ఏడాదిలో మరో లక్ష కోట్ల రూపాయాల హైవే ప్రాజెక్టుల మంజూరుకు వేదిక నుంచే గడ్కరీ అంగీకారం తెలిపారు. దీనిపై సంతోషాన్ని వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు...గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు

**అభివృద్ధికి నాగరీకతకు రహదారులు చిహ్నాం: సీఎం చంద్రబాబు**

అభివృద్ధి, నాగరికతకు రహదారులు చిహ్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. పోలవరానికి కేంద్రమంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ అండదండలు ఎప్పటికీ మరిచిపోలేమని నొక్కిచెప్పారు. గడ్కరీ అంకితభావం, చిత్తశుద్ధి చాలా గొప్పవని కొనియాడారు. గడ్కరీ చొరవతో రోజుకు 37 కిలోమీటర్ల హైవేల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు.ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టితో రోడ్లకు రూపం ఇస్తే దాన్ని గడ్కరీ ముందుకు తీసుకువెళ్తున్నారు. ఇప్పుడు ఆరు ప్రాజెక్టులు నితిన్ గడ్కరీ అనౌన్స్ చేశారు. భవిష్యత్తులో రోజుకు 50 కిలో మీటర్లు రహదారులు మీ ఆధ్వర్యంలో నిర్మాణం అవుతాయి. నెల్లూరు నుంచి తిరుపతికి గతంలో 10 గంటలు పట్టేది. ఐదేళ్లు ఏపీలో రోడ్లు విధ్వంసం అయిపోయాయి. ఏపీలో 4300 కిమి ఉంటే 5 సంవత్సరాల్లో 8700 కిలోమీటర్లు పెంచే ప్రయత్నం గతంలో చేశాం. 11వేల కోట్లు 760 కిలోమీటర్లు ఒక్క ఏడాదిలో పూర్తిచేసాం.ఏపీలో ల్యాండ్ అక్విజేషన్ సమస్య లేదు... మీరు ఆదేశించండి యుద్ద ప్రాతిపదికను పనులు పూర్తిచేస్తాం. రూ.15000 కోట్లతో 1000కిలోమీటర్లు ఈసంవత్సరం పూర్తిచేస్తాం. రవాణా ఖర్చులు మన దగ్గర తగ్గాలంటే లాజిస్టిక్ పెరగాలి... అంటే పోర్టులు, రోడ్లు బాగుండాలి. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ముందుదేశంలో వేగవంతంగా జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకొని, రాష్ట్రంలోనూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో 'అడవి తల్లి బాట పేరుతో సుందరమైన రోడ్లు వేస్తున్నాం. పీఎం జన్ మన్ పథకం, ఉపాధి హామీ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటు కలుపుకొని రూ.1005 కోట్లతో స్వాతంత్రం వచ్చిన తర్వాత రోడ్లు కూడా చూడని గిరి ప్రాంతాలను అనుసంధానం చేస్తున్నాం. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ఎకో టూరిజం మీద దృష్టి నిలిపి గిరిజన ప్రాంత యువతకు ఉపాధికి దారులు చూపుతున్నామని ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చెప్పారు. గత ప్రభుత్వం కూల్చివేతలతో పాలన మొదలుపెట్టి రహదారుల గుంతలు, విధ్వంసంమిగిలిస్తే, దాన్ని అధిగమించి కూటమి పాలన ముందుకు వెళ్తోందన్నారు. రాష్ట్రంలోని 29జాతీయ రహదారుల శంకుస్థాపనలు, పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో వేస్తున్న రోడ్లు కొత్త భవిష్యత్తుకు పునాది వేస్తాయి. అభివృద్ధిలో వెనుకబడిన గిరిపుత్రుల బతుకుల్లో కొత్త వెలుగులు తీసుకొస్తాయి. అడవి తల్లి బాట పథకానికి అడిగిన వెంటనే రూ.50 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వ గ్రాంటును విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నితిన్ గడ్కరీని ఏపీ సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.

# సిట్‌వద్ద కీలక విడియో

>> వెంకటేష్ నాయుడును సిట్ అరెస్ట్ చేసింది. ఇప్పటివరకూ తనకు మద్యం వ్యాపారంతో సంబంధం లేదని వైసీపీ కీలకనేత చెవిరెడ్డి చెబుతున్నారు.అయితే. చెవిరెడ్డికి అత్యంత సన్నిహితుడైన వెంకటేష్ నాయుడుకు చెందిన ప్రదేశంలో దొరకటంతో ఈ కేసు ఇప్పుడు మరింత రసవత్తరంగా మారింది.

**ఆ 11 కోట్లు బ్యాంకులో జమ :** మద్యం కుంభకోణం ద్వారా పట్టుబడిన రూ.11 కోట్లు బ్యాంకులో సిట్ అధికారులు డిపాజిట్ చేశారు. ఆ నోట్లను వీడియో తీయాలని, విడిగానే ఉంచాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటీషన్ వేశారు. అన్ని నోట్ల కట్టలను ఫొటోలు, వీడియో తీయించినట్లు కోర్టుకు సిట్ అధికారులు తెలిపారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన రూ.11 కోట్లను విడిగానే భద్రపరచాలని సెట్‌కు ఆదేశాలు జారీ చేసింది ఏసీబీ కోర్టు. కోర్టు ఆదేశాల కాపీలను బ్యాంకు అధికారులకు కసిరెడ్డి తరపు న్యాయవాదులు అందజేశారు.లిక్కరు స్కాంలో నిందితులకు చెందినవిగా చెప్పబడిన ప్రదేశంలో ఇటీవల సిట్ అధికారులు రూ.11కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీటితో తమకు సంబంధంలేదని లిక్కర్ కేసులో నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఏపీ హైకోర్టు అఫిడవిట్ దాఖలు చేసారు. ఈ పరిణామాల నడుమ సోదాల్లో దొరికిన సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేయాలని విజయవాడ ఏసీబీ కోర్టు సిట్‌ను ఆదేశించింది. కోర్టు ఆదేశాలను సిట్ అమలుచేసింది.

# ఉచిత బస్సుపై రేపు ఉపసంఘం కీలకభేటీ

>> ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లు అన్నీ కలిపి 8,548 (74 శాతం) ఉన్నాయి. పథకం అమలులో ఇవే కీలకం కానున్నాయి. సాధారణంగా ప్రతి డిపోలో కొన్ని బస్సులు స్పేర్ కింద పక్కన పెట్టేవి కూడా ఆగస్టు 15 నుంచి ఈ బస్సులనూ రోడ్డెక్కించనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం ఆర్టీసీ 371 స్కూల్ బస్సులు నడుపుతోంది. ఇవి ఆయా నగరాలు, పట్టణాలకు సమీపంలోని గ్రామాలకు ఉదయం వెళ్లి విద్యార్థులను బడులకు తీసుకొస్తాయి. మళ్లీ సాయంత్రం బడుల నుంచి ఊళ్లకు తీసుకెళ్తాయి. మిగిలిన సమయమంతా డిపోలోనే ఉంటాయి. ఇకపై మిగిలిన సమయంలో ఈ బస్సులను కూడా ఇతర రూట్లలో నడపనున్నారు. ప్రయాణికులతో సహనంగా వ్యవహరించండి: పథకం మొదలయ్యాక తొలి మూడు నెలలు అధిక రద్దీ ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎక్కువ మంది మహిళలు బస్సుల్లో ప్రయాణించేందుకు ఆసక్తి చూపిస్తారని, దీనివల్ల అన్ని బస్సుల్లో రద్దీ పెరగనుందని భావిస్తున్నారు. దీంతో డ్రైవర్లు, కండక్టర్లకు అధికారులు తగిన సూచనలు చేస్తున్నారు. రద్దీ సమయంలో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేసినా సహనంగా వ్యవహరించాలని పేర్కొంటున్నారు.

**మహిళలకు వేరుగా టికెట్లు:** ఉచిత ప్రయాణం అమలు ఉన్న బస్సుల్లో మహిళలకు వేరుగా జీరో టికెట్లు ఇవ్వనున్నారు. మగవారికి సాధారణ టికెట్లు, మహిళలకు జీరో టికెట్లు ఇస్తారు. భర్త, భార్య ప్రయాణిస్తే భర్తకు ఛార్జీ ఉండే టికెట్, భార్యకు జీరో టికెట్ రెండూ వేర్వేరుగా జారీ చేస్తారు. జీరో టికెట్ల జారీపైకండక్టర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుత టిమ్స్‌లలో కొత్తగా ఉమెన్ ఫ్రీ టికెట్ అనే ఆప్షన్ తీసుకొస్తున్నారు.

# 10 పంపులతో ఎత్తిపోతలు

>> జలాలను ఎత్తిపోస్తున్నారు. 10 పంపులను ఆన్ చేయడం ద్వారా హంద్రీనీవా ప్రధాన కాలువలో 3,150 క్యూసెక్కుల నీరు జీడిపల్లి వైపు పరుగులు తీస్తుండటంతో నిండుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత హంద్రీనీవా ప్రధాన కాలువను 3,650 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని నిర్ణయించి పనులు ప్రారంభించి కేవలం 100 రోజుల్లో మొదటి దశ కాలువ వెడల్పు పనులు పూర్తీ చేయడంతో అసాధ్యమనుకున్నది సుసాధ్యమైంది. కాగా ఉదయం దాదాపు గంటపాటు 10 పంపులతో ఎత్తిపోతలు కొనసాగింగిన అధికారులు ఆ తరువాత ఒక పంపును ఆఫ్‌చేసి 9 పంపులతో ఎత్తిపోతలు కొనసాగిస్తున్నారు. 2013 నుండి హంద్రీనీవా కాలువకు నీరు వస్తుండగా ప్రతి ఏడాది గరిష్టంగా 6 పంపులతో మాత్రమే నీటిని ఎత్తిపోసినట్లు తెలుస్తోంది. జూలై 17న కర్నూల్ జిల్లా మల్యాల వద్ద నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాలువకు నీటి విడుదల చేశారు. ఈ క్రమంలోనే 22వ తేదీ నుండి రాగులపాడు లిఫ్ట్ నుండినీటి ఎత్తిపోతలు ప్రారంభంకాగా అతితక్కువ సమయంలోనే 1.68 టీఎంసీల నీటి సామర్థ్యంగల బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయం నిండటంతో అక్కడి నుండి నీటిని 11.100 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యంగల పీఏబీఆర్ జలాశయం విడుదల చేస్తున్నారు.

# ఈవెంట్ మేనేజ్ మెంట్ రంగానికి ప్రోత్సాహం

>> లో పలువురు ఈవెంట్ మేనేజర్లతో వారు చర్చించారు. స్వర్ణాంధ్ర టూరిజం విజన్ 2029ను, ఏపీలో పర్యాటక వృద్ధికి గల అవకాశాలను కూలంకషంగా వివరించారు. ఈ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాల పెంచడానికి కృషి చేస్తోందని తెలిపారు. సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాల ద్వారా పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని ఇన్వెస్టర్లకు చెబుతూ నూతన పర్యాటక పాలసీ విధివిధానాలు, రాష్ట్ర వనరుల గురించి, పర్యాటకాభివృద్ధిలో ఈవెంట్ మేనేజ్ మెంట్ భాగస్వామ్య ఆవశ్యకతను వివరించారు. ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెడితే భరోసా కల్పించే బాధ్యత మాదని ఈ సందర్భంగా ఇన్వెస్టర్లకు వారు వివరించారు. ప్రస్తుతం ఏ రంగంలోనైనా ఎలాంటి కార్యక్రమం చేపట్టాలన్నా ఈవెంట్ మేనేజ్ మెంట్ పరిశ్రమ భాగస్వామ్యం తప్పనిసరి అని మంత్రి దుర్గేష్ అన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో ప్రకృతి సౌందర్యంతో పాటు ఈవెంట్ మేనేజ్మెంట్ ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కి ప్రాముఖ్యత సంతరించుకుందని, ప్రజల్లో పెరుగుతున్న పర్యాటక ఆసక్తిని, ఇంట్లో జరిగే శుభకార్యాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు చేస్తున్న ఈవెంట్లను, ఈవెంట్ మేనేజ్ మెంట్ కు పెరిగిన ఆదరణ, ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యులను చేయాలని భావిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఏపీ టూరిజం అథారిటీ 21 ఈవెంట్ మేనేజ్ మెంట్ ఏజెన్సీలను 2 కేటగిరీల క్రింద ఎంప్యానెల్ మెంట్ చేసిందన్నారు. కేటగిరి ఏలో మెగా, జిల్లా స్థాయి ఈవెంట్స్, కేటగిరి బీలో జిల్లా స్థాయి ఈవెంట్స్ ఉంటాయన్నారు.110కి పైగా టూరిజం ఆపరేట్లను ఎంప్యానెల్ చేసిన విషయం వెల్లడించారు.ఈ నేపథ్యంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నంలో మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కన్వెన్షన్స్, ఎగ్జిబిషన్స్(ఎంఐసీఈ), వైజాగ్ బీచ్, కాకినాడ, అమరావతిలలో మ్యూజిక్ మరియు ఎంటర్ టైన్ మెంట్ ఈవెంట్స్,లేపాక్షి, తిరుపతి, అమరావతిలో పండుగలు, ఫెయిర్స్, విజయవాడ, తిరుపతిలో స్పోర్ట్స్ ఈవెంట్స్, కూచిపూడి గ్రామం,అమరావతి, వైజాగ్ లో ఆర్ట్ అండ్ కల్చరల్ ఈవెంట్స్, దిండి, అరకు వ్యాలీ, హార్సిలీ హిల్స్ లో డెస్టినేషన్ వెడ్డింగ్స్, తిరుపతి, అమరావతిలో ఎడ్యుకేషనల్ ఈవెంట్స్ నిర్వహించి తద్వారా పర్యాటకులను ఆకర్షించాలని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో 8 మెగా ఈవెంట్స్, 15 జిల్లా ఈవెంట్స్ నిర్వహించేందుకు ఈవెంట్ క్యాలెండర్ ను సిద్ధం చేశామన్నారు. గడిచిన 6 నెలల్లో ఏపీ ప్రభుత్వం 85కి పైగా ప్రఖ్యాత హోటల్లు, ఎంఐసీఈలతో ఎంవోయూలు కుదుర్చుకుందని మంత్రి దుర్గేష్ తెలిపారు. అంతేగాక 10,655 కోట్ల పెట్టుబడులు రాబట్టామన్నారు. తద్వారా 8163 గదులు ఏర్పాటు అవుతాయని, 7 ఎంఐసీఈ కన్వెన్షన్ సెంటర్ లు నెలకొల్పబడుతాయన్నారు. వీటి ద్వారా రాబోయే నాలుగేళ్లలో 22325 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కలగనుందన్నారు.

# 15 సీట్లు రాకపోయి ఉంటే మోడీ ప్రధాని కాలేరు

>> ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందన్నారు. దాదాపు 70 నుంచి 100 లోక్‌సభ సీట్లలో రిగ్గింగ్ జరిగి ఉండొచ్చని, ఒకవేళ 15 సీట్లలోనే రిగ్గింగ్ జరిగి ఉంటే మోడీకి ప్రధానిగా అవకాశమే లభించేది కాదని రాహుల్ కామెంట్ చేశారు. చాలా స్వల్ప మెజారిటీతో ప్రధానమంత్రి కుర్చీపై నరేంద్ర మోడీకూర్చొని ఉన్నారనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఇంకొన్ని సీట్లు తక్కువగా వచ్చి ఉంటే ఆయన అక్కడ కూర్చోగలిగే వారే కాదని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరిగే అవకాశం ఉంటుందని రాబోయేకొన్ని రోజుల్లో తాము నిరూపించబోతున్నామని ఆయన వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని ఒక అసెంబ్లీ స్థానంలో ఉన్న ఓటర్ల ఫొటోలు, పేర్లను తమ పార్టీ తనిఖీ చేయగా, మొత్తం 6.5 లక్షల ఓటర్లలోని 1.5 లక్షల మంది ఓటర్లు నకిలీలే అని తేలిందని రాహుల్ చెప్పారు. ఈ సమాచారాన్ని కాంగ్రెస్ విడుదల చేశాక ఎన్నికల వ్యవస్థలో ప్రకంపనలు రావడాన్ని అందరూ చూస్తారని, అది ఆటం బాంబులా కుదిపేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం కొందరి హస్తాల్లోకి వెళ్లిపోయిందని, దాని ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆరోపించారు. ఇంతకుముందు తగిన సాక్ష్యాధారాలు లేక ఈ అంశంపై తాను మాట్లాడలేక పోయేవాడినని తెలిపారు.



శనివారం డ్రైఫ్లవర్స్‌తో రూపొందించిన శ్రీవారిచిత్రపటాన్ని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దంపతులకు అందజేస్తున్న టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

# దేశం సంక్షేమంతో అభివృద్ధి చెందాలి

## పేదల జీవితాలు మెరుగుపడాలని వేడుకున్నా

## తిరుమలలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ

**తిరుమల,ఆగస్టు 2ప్రభాతవార్తప్రతినిధి:** దేశం సుసంన్నంగా ఉండాలని, దేశ ప్రజల సంక్షేమం కోసం పేదల జీవితాలు మెరుగుపడాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా జాతీయరహదారుల శాఖమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. శనివారం ఉదయం కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ కుటుంబంతో కలసి తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కిన గడ్కరీ ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి శేషవస్త్రం బహుకరించారు. స్వామివారి దర్శనంతో మనసు సంతోషం కలిగిందన్నారు. కేంద్రమంత్రి వెంట టిటిడి బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

# సింగపూర్ నుంచి మలేసియా చేరుకున్న మంత్రి నారాయణ

## కౌలాలంపూర్‌లో సీఆర్డీయే కమిషనర్ కన్నబాబుతో కలిసి పర్యటన

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి నిర్మాణానికి సంబంధించి మలేషియా లో ఉన్న ఉత్తమ పద్ధతులను మంత్రి.అధ్యయనం చేస్తారు,.ఆయా అంశాలపై అక్కడి ఆర్కిటెక్స్, సాంకేతిక నిపుణులతో ప్రభుత్వ బాధ్యులతో చర్చిస్తారు.ఉదయం కౌలాలంపూర్ అధికారులతో కలిసి వరద నివారణ చర్యలు,అర్బన్ డెవలప్మెంట్ ,ఐకానిక్ స్కై స్క్రాపర్,పెట్రోనాస్ ట్విన్ టవర్స్,పిరమిడ్ మాల్ ,కన్వెన్షన్ సెంటర్లు,సు మంత్రి.అధ్యయనం చేయనున్నారు. మధ్యాహ్నం మలేషియా పరిపాలన రాజధాని పుత్రజయ నిర్మాణంపై మంత్రి నారాయణ అధ్యయనం చేయనున్నారు. ఇప్పటికే ఆయన ఇందుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఆయన అక్కడి అధికారుల నుంచి తెలుసుకున్నారు. పుత్రజయలో ప్రభుత్వ పాలన భవనాల నిర్మాణాలు,మౌలికవసతులు,టెక్నాలజీ పార్కులను మంత్రి నారాయణ. పరిశీలిస్తారు. వీటితో పాటు నగరనిర్మాణం,అక్కడి కట్టడాలు, డ్రైనేజీ వ్యవస్థ,గ్రీనరీ ఇతరంశాలపై తెలుసుకుంటారు.

# దేవాంశ్ కోసం సెలవు పెట్టా..

>> చేసిన ట్వీట్ అందరిని ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్ లో అత్యంత బిజీ నేతల్లో ఒకరైన ఐటీ, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్, శనివారం తన కొడుకు దేవాన్ష్ స్కూల్‌లో జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌కి హాజరయ్యారు. సాధారణంగా రాష్ట్రంలోని పెట్టుబడుల ఆకర్షణతోపాటు రాష్ట్రంలో కీలక మంత్రిగా, అంతకంటే ఎక్కువగా ముఖ్యమంత్రి కుమారుడిగా నిరంతరం అనేక సమావేశాలు, అధికార పర్యటనలతో నిత్యం తీరిక లేకుండా గడుపుతున్నారు లోకేష్. అయితే ఈసారి మాత్రం తన కొడుకు పాఠశాలలో జరిగే కార్యక్రమానికి ప్రత్యేకంగా ఒక రోజు సెలవు తీసుకున్నా అంటూ చేసిన ట్వీట్ అందరిని ఆకట్టుకుంది.

# విచ్ఛిన్నం చేయలేరు

>> రూ.1000 కోట్లతో రోడ్లు వేయగలిగామని చెప్పుకొచ్చారు.అటవీ అనుమతులతోనే రోడ్లకు ప్రణాళికలు వేసి ముందుకు తీసుకెళ్తున్నామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వాన్ని చూశామని.. కూల్చివేతలతో ఆ ప్రభుత్వం మొదలైందని కనీసం రోడ్లు కూడా వేయలేదని, రహదారులపై గుంతలు పూడ్చలేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పుడు రహదారులు, హైవేలు నిర్మిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# '3'కు చేరువలో భారత్

>> ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే వాళ్లు పాకిస్థాన్‌లోనూ, ఇండియాలోనూ ఏడుస్తున్నారని విమర్శించారు. మన సైనిక బలగాలను కాంగ్రెస్ నిత్యం అవమానిస్తోందని, ఆపరేషన్ సింధూర్‌ను తమాషా అని పిలుస్తోందని మోదీ అన్నారు. కాంగ్రెస్ వ్యాఖ్యలను సిగ్గులేని చర్యగా ఆయన అభివర్ణించారు. ఉగ్రవాదులను ఇప్పుడు ఎందుకు చంపారని సమాజ్‌వాదీ పార్టీ అడుగుతోందని, వాళ్లను పిలిచి.. చంపాలా వద్దా అని అడగాలా, లేదంటే వాళ్లు పారిపోయే వరకు వేచి చూడాలని అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతదేశ రుద్ర స్వరూపాన్ని ప్రపంచం తిలకించిందని, ఇప్పుడు నవ భారతం శత్రువులకు కాలభైరవుడిగా మారినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. బ్రహ్మోస్ మిస్సైళ్ల వల్ల పాకిస్తాన్‌కు నిద్ర పట్టడం లేదు.

ఈ క్రమంలో పాక్ మళ్లీ దాడులు చేయాలని చూస్తే, ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ మిస్సైళ్లతో ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేస్తామని మోదీ హెచ్చరించారు. లక్నోలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ త్వరలో ప్రారంభం కానుంది. రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధిగా మారుతోందని, యూపీ డిఫెన్స్ కారిడార్‌లో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడి పెట్టడం ఇప్పటికే ప్రారంభించాయని ప్రధాని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 03-08-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
నవమి ఉ.9.41
విశాఖ ఉ.6.34
వర్జ్యం ఉ.11.00-12.47
దు.సా.4.52-5.43
శుభసమయం:ఉ.10.00-11.00,సా.6.30-7.30
రాహుకాలం – సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికపరిస్థితి సానుకూలంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా ఉండండి. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి.

**వృషభం :** అనుకున్న అవకాశాలు శ్రమించడం వలన కలిసివస్తాయి. ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి.

**మిథునం:** చాకచక్యంగా వ్యవహరించి పనులు సకాలంలో పూర్తిచేస్తారు. శుభకార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం :** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో ఆచితూచి వ్యవహరించండి. ఆర్థికపరిస్థితి మెరుగుపడతాయి.

**కన్య :** సన్నిహితులకు మీవంతు సహాయం అందిస్తారు. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి.

**తుల :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** వివాహ, ఉద్యోగ యత్నాలు ముమ్మరం చేస్తారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**మకరం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుసుకుంటారు.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలు నెమ్మదిగా పూర్తికాగలవు. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది.

**మీనం :** ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. స్థిరాస్తి వివాదాలు, కోర్టుకేసులు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

03-08Pg3exHMNWJQE.qxd OK:03-08Pg3exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1



# వరి నాట్లు వేసిన హోం మంత్రి అనిత



గజపతినగరం (విజయనగరం జిల్లా), ఆగస్టు 2 ప్రభాతవార్త : ఆమె రాష్ట్రానికి మంత్రి. జిల్లాకు ఇన్చార్జి మంత్రి కూడా. అయినప్పటికీ తన హోదాను పక్కన పెట్టి రైతుల సమస్యలను తెలుసుకునేందుకు స్వయంగా పొలంలోకి దిగారు. బురదలో అడుగులు వేస్తూ, స్వయంగా తన చేతితో వరి నాట్లు నాటారు. వ్యవసాయ కూలీలతో ఉబాల్లో పాలు పంచుకున్నారు. వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆమే రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత. గజపతినగరం మండలం బంగారమ్మ పేట వద్ద ఈ అరుదైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మోకాళ్ల వరకు కూరుకుపోయే దమ్ము మడిలో మంత్రి అనిత అతికష్టం మీద కూలీల చేయి పట్టుకొని అడుగుతీసి అడుగు వేస్తూ, వారి కష్టాలను తెలుసుకుంటూ స్వయంగా వరినాట్లను వేయడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఒక ఎకరం పొలంలో నాట్లు వేయడానికి ఎంత సమయం పడుతుంది, ఎంత మంది పని చేస్తారు, రోజుకు ఎంత కూలీ సంపాదిస్తారు తదితర విషయాలను మంత్రి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారురాజు, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు,పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే రైతాంగానికి మంచి రోజులు వచ్చాయని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ తొలి విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించారు. అనంతరం సభలో ఆమె మాట్లాడుతూ, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెడుతూ, సూపర్ సిక్స్‌లో భాగంగా ఈరోజు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్‌ను విడుదల చేస్తున్నట్లు చెప్పారు. విత్తనం నాటిన దగ్గరనుంచి పంట కోసి ఇంటికి చేర్చేవరకు రైతుకు అన్ని విధాలా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్నామన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయకత్వంలో రైతన్నకు అన్నివిధాలా భరోసా అందుతోందని చెప్పారు. రైతులకు ఆధునిక పరికరాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడమే కాకుండా, డ్రోన్ల ద్వారా సాగుకు సహకారాన్ని ఇస్తున్నామని తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

## మచిలీపట్నం ఎంపి కార్యాలయం ఎదుట ధర్నా

విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి: జనసేన మచిలీపట్టణం ఎంపీ బాలశౌరి కార్యాలయం వద్ద శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎంపీ బాలశౌరి దగ్గర పీఏగా పనిచేస్తున్నగోపాల్ సింగ్ కలిసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తాననని మోసం చేశారంటూ .. బాధితులు ఆందోళన చేపట్టారు. ఉద్యోగాలిప్పిస్తామంటూ .. తమ వద్ద కోటిన్నర రూపాయలు వరకూ వసూలు చేశారని ఆరోపించారు. 60 మంది వద్ద రెండు లక్షల రూపాయల చొప్పున వసూలు చేశారని బాధితులు తెలిపారు. ఎంపీ పీఏ గోపాల్‌సింగ్ గతంలో ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అపాయింట్‌మెంట్ లెటర్ల గడువు ముగిశాయంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. విజయవాడలోని నోవాటెల్‌కు వస్తే మళ్లీ కొత్తగా అపాయింట్‌మెంట్ లెటర్లు ఇస్తానని నమ్మించారని వాపోయారు. దీంతో నిన్న నోవాటెల్ హోటల్‌కు బాధితులు వెళ్లగా, అక్కడకు గోపాల్ సింగ్ రాలేదని చెప్పడంతో బాధితులంతా ఆందోళన చేపట్టారు. తామంతా మోసపోయామని, తమకు న్యాయం చేయాలంటూ ఎంపీ బాలశౌరి కార్యాలయం ఎదుట నిరసన చేశారు. ఎంపీ కార్యాలయం వద్ద ఆందోళన చేయకూడదని పోలీసులు వారిని హెచ్చరించారు. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసు కుంటామని పోలీసులు వెల్లడించారు.

# తిరుమల సమాచారం

## పద్మావతిఅమ్మవారి సేవలో కేంద్రమంత్రి గడ్కరీ



తిరుచానూరు,ఆగస్ట్ 2 ప్రభాతవార్త: కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ శనివారం ఉదయం తిరుచానూరు పద్మావతి అమ్మవారిని కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఆలయం వద్ద రాష్ట్రమంత్రి రాంప్రసాద్‌రెడ్డి, టిటిడి ఇఒ శ్యామలరావు, జెఇఒ వీరబ్రహ్మం, అమ్మవారిఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ కేంద్రమంత్రికి స్వాగతం పలికారు . అనంతరం ఆలయంలోపల అమ్మవారి ధ్వజస్తంభానికి నమస్కరించారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులుఅందుకున్నారు. ఆలయ అర్చకుడు బాబుస్వామి, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, బిజెపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు గుండాల గోపీనాథరెడ్డి ,గాలిపుష్పలత కేంద్రమంత్రి వెంట ఉన్నారు.

## వెంగమాంబ బృందావనానికి పుష్పాంజలి



తిరుమల,ఆగస్ట్ 2, ప్రభాతవార్తప్రతినిధి: మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 208వ వర్ధంతి పురస్కరించుకుని తిరుమలలోని వెంగమాంబ బృందా వనానికి పుష్పాంజలి ఘటించారు. శనివారం వెంగమాంబ వంశస్థులు పాల్గొని ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వెంగమాంబ ప్రాజెక్టు అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

## గోవిందుని బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న తిరుమల !

తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి: నిత్య కల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లే తిరుమల కొండపై ఏడాదిలో తొమ్మిదిరోజులు పాటు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలంటే భక్తులకు ఎనలేని ప్రీతి. దేశవిదేశాల నుండి అశేష సంఖ్యలో భక్తులు తరలివస్తారు. తొమ్మిది రోజులు 17వాహనాలపై మలయప్ప స్వామి భక్తులకు కనువిందుచేస్తారు. సెప్టెంబర్ 23 నుండి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆలయం పరిసరాలు , మాఢవీధుల్లో గ్యాలరీలు ఏర్పాటు, తాగునీరు కల్పించేందుకు నీటికొళాయిలు మరమ్మతులు, మాఢవీధుల్లో స్వామివారి దశావతారాల ప్రతిమలతో స్వాగత ఆర్చిలు, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దే పనులు మొదలయ్యాయి. తొమ్మిదిరోజులు జరిగే దేవదేవుని బ్రహ్మోత్సవాలకు కొండంతా సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. ఇలవైకుంఠం నుంచి కలియుగ వైకుంఠానికి సాక్షాత్తు శ్రీమహావిష్ణువు శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించడం, దీంతో వైకుంఠంగానే తీర్చిదిద్దుతారు. వాహనసేవలు ఊరేగే మాఢవీధుల్లో భక్తుల సౌకర్యార్థం గ్యాలరీల పనులు చేపడుతున్నారు. దక్షిణమాఢవీధిలో వాహనసేవల సమయంలో ఇనుపకంచె దాటిరాకుండా ఉండేందుకు బలమైన గోడను నిర్మిస్తున్నారు. భక్తుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకున్నారు. అధునాతన సిసికెమెరాలు, లైటింగ్స్ అన్నీ మార్పుచేస్తున్నారు.

## శ్రీవారి దర్శనంతో ఆనందం: ప్రముఖులు



తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందం కలుగుతుందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తెలిపారు.తిరుమలలో భక్తులకు దర్శన ఏర్పాట్లు బావున్నాయని, భక్తులు సంతోషంగా స్వామివారిని దర్శనం చేసుకోగలుగుతున్నారన్నారు.

శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మృదంగం విద్వాంసుడు యల్లా వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తానా వేముల సతీశ్, నటుడు ఆది ,తమన్‌లు కుటుంబంతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుపతి ఎస్వీజూలో ఆత్మకూరు ఆడపులి మృతి



తిరుపతి,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి: ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలో పిఏపురం సెక్షన్ బైర్లూట్‌రేంజ్‌లో గతనెలలో పట్టుబడి తిరుపతి ఎస్వీజూకు తరలించిన టి-132 ఆడపులి చికిత్స తీసుకుంటూ శనివారం ఉదయం మృతి చెందింది. ఆత్మకూరులో తీవ్రంగా గాయపడిన ఆడపులిని జూలై 7వతేదీ అటవీశాఖ అధికారులు తిరుపతి జూకు తరలించారు. ఎస్వీపశువైద్యకళాశాల సర్జరీ విభాగం ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో ఓరల్ కేవిటీ ఫిస్టులా తిరిగి తెరచుకోవడంతో మళ్ళీ సర్జరీ చేశారు. గతనెల 16వతేదీనుండి గాయానికి మృదువైన పీట్లు లోపలి మెత్తనిపొరలు అదనపు సంరక్షణగా కుట్లునయం కావడానికి మెత్తని మాంసం ,గ్లూకోస్,ఎలక్ట్రోలైట్, యాంటీబయాటిక్స్ ఇవ్వడం జరిగింది. టి-132 ఆడపులి రెండు రోజులుగా ఆహారం తీసుకోకుండా నీటిపైనే ఆధారపడింది. శనివారం ఉదయం మృతి చెందింది. ఎస్వీపశువైద్యకళాశాల పాథాలజీ విభాగం ప్రొఫెసర్ ఆధ్వర్యంలో పోస్టుమార్టమ్‌లో సెప్టీసీమియా షాక్‌తో మృతి చెందిందని తెలిపారు.. జంతుప్రదర్శనశాలలో ఖననం చేశారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిసిఎంగా ఇతి పాండే



గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2,ప్రభాతవార్త తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే బాధ్యతలను చేపట్టారు. ఇతి పాండే 1995ఐఆర్‌టిఎస్ బ్యాచ్ అధికారిణి. ఆమె అలహాబాద్ విశ్వవిద్యాలయం నుండి మనస్తత్వ శాస్త్రంలో బంగారు పతక విజేత. దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు ఆమె సెంట్రల్ రైల్వే భూసావల్ డివిజన్‌లో డివిజనల్ రైల్వే మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయంలో చీఫ్ కమర్షియల్ మేనేజర్ (ప్యాసింజర్ సర్వీసెస్)గా, సెంట్రల్, వెస్ట్రన్ రైల్వేలలో సరుకు రవాణా చీఫ్ కమర్షియల్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్,సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్,డిసిఎం,ఏసిఎంతో సహా వివిధ పదవులలో సేవలను అందించారు. పాండేకు వాణిజ్య విభాగంలో నైపుణ్యంతో పాటు భద్రత, విజిలెన్స్ విభాగాలలో చేశారు. ఇతిపాండే భూసావల్ డిఆర్ఎంగా పనిచేస్తున్న సమయంలో మారుమూల ప్రాంతాలలోని రైల్వే కార్మికులు, వారి కుటుంబాలకు అందుబాటులో ఉండే ఆరోగ్య సంరక్షణ అందించడానికి రుద్ర అనే హాస్పిటల్ ఆన్ వీల్స్ చొరవను ప్రవేశపెట్టారు. ఈ మొబైల్ క్లినిక్ ఆరోగ్య సంరక్షణను మారుస్తూ వారికి అత్యంత అవసరమైన వారికి నేరుగా సకాలంలో వైద్య సేవలను అందిస్తోంది. జనరల్ మేనేజర్స్ అవార్డు(రెండుసార్లు), రైల్వే మంత్రిత్వ శాఖ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ అండ్ మెరిటోరియస్ సర్వీసెస్ 2007, ఉమెన్ అచీవర్స్ అవార్డు 2016లను కైవసం చేసుకున్నారు. ఈఏడాది జూన్ 17న, రైల్వే మంత్రి రాజ్ బాషా రజత్ పతక్‌తో సత్కరించారు. ముంబైలో మొట్టమొదటి అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. క్లెయిమ్స్ ఆఫీసర్‌గా ఆమె ఎల్ఫిన్‌స్టోన్ రోడ్ తొక్కిసలాట బాధితులందరికి క్లెయిమ్‌లు చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఈ ఎపిసోడ్ రైల్వే పరిహారం రైల్వే చట్టం పరిధిలో లేకపోయినా న్యాయవాది ప్రమేయం లేకుండా పరిష్కారం చేయడంలో ముఖ్యమైన పాత్రను పోషించారు. చీఫ్ కమర్షియల్ మేనేజర్(ఫ్రైట్)గా బాధ్యతలను నిర్వర్తిస్తున్న సమయంలో పశ్చిమ రైల్వేపై సరుకు రవాణా కార్యకలాపాల సమగ్ర అవలోకనంపై 'రైడింగ్ ది ఫ్రైట్ ట్రైన్'అనే పుస్తకాన్ని రాశారు. బ్యూరోక్రాట్స్ వార్షిక జాబితా 2024లో 24మంది బ్యూరోక్రాట్ చేంజ్-మేకర్లలో ఆమె ఒకరుగా గుర్తింపు పొందారు. ఈ గౌరవం ఆమె దూరదృష్టి గల నాయకత్వాన్ని, ప్రయాణికుల సేవలు, సరుకు రవాణా సామర్థ్యాన్ని పెంచడంలో అవిశ్రాంత కృషిని ప్రతిబింబిస్తుంది.

## పోలీస్ నియామక ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించిన రమ్య మాధురి



దత్తిరాజేరు (విజయనగరం జిల్లా) ఆగస్టు 2 ప్రభాతవార్త: పోలీస్ నియామక ఫలితాల్లో విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం గడసాం గ్రామానికి చెందిన గొర్లి రమ్య మాధురి రాష్ట్రస్థాయిలో సెకండ్ టాపర్‌గా నిలిచి 159 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి మహిళా విభాగంలో ఫస్ట్ ర్యాంక్ సాధించింది. జనరల్ విభాగంలో సెకండ్ ర్యాంకు సాధించింది. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలని, పోలీస్ యూనిఫాం వేసుకోవాలని పట్టుదలతో చదివానని ఆమె తెలిపారు. తన ఆశయం నెరవేరడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. తండ్రి రమణ 2008 సంవత్సరంలో చనిపోవడంతో అప్పటినుండి తల్లి, అన్నయ్య గౌరీ శంకర్ తనను చదివించారని, తన తల్లి అదే గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తుందని రమ్య చెప్పారు. గడసాం హైస్కూల్లో 10వ తరగతి చదివి 9.3 పాయింట్లు మార్కులు సాధించి స్కూల్లో రెండవ స్థానం పొందానన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ విజయనగరంలో పూర్తి చేశానని, కాకినాడలో కోచింగ్ తీసుకుని కానిస్టేబుల్ పరీక్ష రాశానని ఆమె పేర్కొన్నారు. కాగా ఆమె కృషి, పట్టుదల పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. రమ్య అద్వితీయ ప్రతిభ పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందిస్తూ అత్యుత్తమ ఫలితం సాధించడం ద్వారా రమ్య జిల్లాకే గర్వకారణం అయ్యారని ప్రశంసించారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

పెంచలకోన (రాపూరు, నెల్లూరు), ఆగస్టు 2, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేద పండితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.



రైతులకు ఆర్థిక సహాయం చెక్కులను అందిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

## శ్రీకాళహస్తిలో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ లాంఛనం

### ఇది రైతు ప్రభుత్వం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే ఆర్థిక సహాయం 'అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' కార్యక్రమాలను తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్,వ్యవసాయశాఖ శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సంబరాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, డెప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ఫోటోలకు పాలాభిషేకం జరిపారు.ఈ ప్రాంతంలో రైతులు పండించిన పండ్లతో పూజలు చేసారు.ఈ సందర్భంగా చెక్కులను పంపిణి చేసారు.ఇక్కడ రైతులు ఏర్పాటు చేసిన రక రకాల వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అధ్యక్షత వహించారు.

## తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య: వైఎస్ జగన్

విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి: తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య అని వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకొని ... వైఎస్.జగన్ నివాళులర్పించారు. జాతీయ జెండా రూపకర్త, తెలుగు జాతి ముద్దు బిడ్డ పింగళి వెంకయ్య గారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఆయన భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ మనస్ఫూర్తిగా నివాళులర్పిస్తున్నాను అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## మదనపల్లె-చెన్నైల మధ్య రైళ్లు నడపాలి

గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2,ప్రభాతవార్త రాయలసీమలోని ప్రఖ్యాత వాణిజ్య వ్యాపార కేంద్రంగా ప్రసిద్ధిగాంచిన మదనపల్లె నుంచి తమళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై మధ్య రైలు సర్వీసులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన మదనపల్లె టమోటా మార్కెట్ నుంచి టమోటా దేశవ్యాప్తంగా ప్రసిద్ధి. అలాగే మామిడి తదితర వ్యవసాయ ఉత్పత్తులు ఇక్కడి నుండి చెన్నైలోని ప్రఖ్యాతిగాంచిన కోయంబెడు మార్కెట్, చెన్నైలోని పాండి బజార్,టి.నగర్ మార్కెట్‌కు అనేక వ్యవసాయ ఉత్పత్తులను తమ తమ అవసరాల నిమిత్తం ఈ ప్రాంత ప్రజలు ప్రస్తుతం రోడ్డు మార్గంలో మదనపల్లి-చెన్నై మధ్య నిత్యం రాకపోకలు సాగించేందుకు రోడ్డు మార్గం మినహా మరో మార్గంలేదు. విచిత్రం ఏమిటంటే రైలు మార్గం ఉన్న రైళ్లు లేకపోవడం, రైలు సదుపాయం లేకపోవడంతో ప్రజలు గత్యంతరం లేక రోడ్డు మార్గంపై ఆధారపడి తమ తమ కార్యకలాపాలను రాకపోకలను కొనసాగిస్తున్నారు. పాకాల,చిత్తూరు,కాట్పాడి మీదుగా మనదపల్లి-చెన్నైల మధ్య రైలు సర్వీసులను నడిపితే ఇటు ప్రజలకు రైలు సదుపాయం కల్పించడంతో పాటు రైల్వేకు రెవెన్యూ ఆదాయం సైతం పెరుగుతుంది. స్వతహాగా సానుకూలస్వభావి అయిన ప్రస్తుత గుంతకల్లు డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఈ విషయమై దృష్టి సారించాలన్నారు.

## క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలో డిజిటల్ మార్పులు : డిజిపి హరీష్‌కుమార్

విజయవాడ, ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:, భారత ప్రభుత్వం హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఇంటరాపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసిజెఎస్) 2.0 ను ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రారంభించింది.ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా శనివారం లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ.88.03 కోట్లు విలువైన ఈ ప్రాజెక్ట్ ద్వారా, క్రిమినల్ జస్టిస్ వ్యవస్థలోని ముఖ్యమైన శాఖలైన పోలీస్, జైలు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్స్, కోర్టులు అనే 5 విభాగాల్లో ఆధునిక హార్డ్ వేర్ మరియు మౌలిక సదుపాయాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా డీజీపీ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ లక్ష్యం కాగితం లేని, సాంకేతికత ఆధారిత డేటా మార్పిడి ద్వారా న్యాయవ్యవస్థను సమర్థవంతంగా, పారదర్శకంగా, వేగవంతంగా చేయడం. ఇది క్రిమినల్ జస్టిస్ డెలివరీ విధానాన్ని సమూలంగా మార్చే విప్లవాత్మక చర్యగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ దేశవ్యాప్తంగా ఒక రోల్ మోడల్ గా నిలిచింది, అత్యాధునిక హార్డ్ వేర్ ను అత్యంత పోటీతత్వ ధరలకు కొనుగోలు చేయడం ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదా చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా కొనుగోలు చేసిన పరికరాలు ఉంటాయి.4,575 ఆల్‌ఇన్‌వన్ పీసీలు ప్రతి పోలీస్ స్టేషన్ కు 4 డెస్క్ టాప్‌లు, ప్రతి కోర్టు కాంప్లెక్స్ కు 2 డెస్క్ టాప్ లు, స్టేట్ ఫోరెన్సిక్ ల్యాబ్ కు 5 డెస్క్ టాప్ లు , రీజినల్ ఫోరెన్సిక్ ల్యాబ్ లు కు 3 డెస్క్ టాప్ లు, అలాగే జైళ్ల శాఖ,ప్రాసిక్యూషన్ కార్యాలయాల కోసం అదనపు పరికరాలు, ఇవన్నీ వేగవంతమైన డేటా ప్రాసెసింగ్ ను అందిస్తాయి1,259 వెబ్ క్యామ్ లు ,అన్ని శాఖల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ మరియు సాక్ష్యాల రికార్డింగ్ కోసం 520 హైఎండ్ ల్యాప్ టాప్ లు ప్రతి పబ్లిక్ ప్రాసిక్యూటర్/అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఒకటి (మొత్తం 465) , ఫీల్డ్ ఆఫీసర్లు మరియు పరిపాలనా పనుల కోసం అదనపు యూనిట్లు.1,483 మల్టీ ఫంక్షనల్ ప్రింటర్లు ఉంటాయి.అన్ని ఎండ్ పాయింట్ లు మరియు సున్నితమైన డేటా కోసం ఏఐ ఆధారిత తక్షణ ప్రమాద గుర్తింపు, సెంట్రలైజ్డ్ మానిటరింగ్, క్లౌడ్ పాలసీ మేనేజ్మెంట్ వంటి ఫీచర్లతో ఒక బలమైన ఎండ్ టు ఎండ్ భద్రతా పరిష్కారం, ఐసిజెఎస్ 2.0 ప్రారంభంతో, భారతదేశంలో డిజిటల్ పోలీసింగ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందు వరుసలో నిలుస్తోంది. అత్యుత్తమ పరికరాలను పొందడమే కాకుండా, పోలీస్, జైళ్లు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్స్, కోర్టుల శాఖలలో వినూత్న పరిష్కారాలను సమర్థవంతంగా అమలు చేసి, పారదర్శకత, భద్రత, వేగవంతమైన న్యాయనివేదిక కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ఈ ప్రయోగం అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని బలపరిచేలా, ప్రజలకు వేగంగా విశ్వసనీయంగా న్యాయం అందించే దిశగా నడిపిస్తోంది.




ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఐసిజెఎస్ 2.0 ప్రారంభిస్తున్న డీజీపీ

## అన్నవరం దేవస్థానంలో సమస్యలపై ప్రక్షాళన చేపట్టాలి

### లేని పక్షంలో ఆలయం వద్ద ఆందోళన :బ్రాహ్మణ సంక్షేమ వేదిక అధ్యక్షుడు రామం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఆగస్టు 2( ప్రభాతవార్త ): కాకినాడ జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో జరుగుతున్న అవకతవకలు,వేద పాఠశాల విద్యార్థుల మౌలిక సదుపాయాలు, సమస్యలపై ప్రభుత్వం స్పందించి ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆంధ్ర రాష్ట్ర జోనల్ అధ్యక్షులు మిర్తిపాటి రామం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్నవరం దేవస్థానానికి ఒక విశిష్టత ఉందన్నారు. అటువంటి దేవస్థానంలో జరుగుతున్న అవినీతి, సమస్యలపై వస్తున్న పత్రికల వార్తా కథనాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అధికార యంత్రాంగం పై చర్యలు చేపట్టాలన్నారు.ఇక్కడ వేద పాఠశాలలోని విద్యార్థులు అస్వస్థకు గురై, హాస్పటల్లో వైద్యం పొందుతున్నారనే వార్త విని చాలా బాధపడటం జరిగిందన్నారు.తల్లిదండ్రులు లేని పేద పిల్లలు వేద విద్యను నేర్చుకుని కుటుంబానికి ఆసరాగా నిలవాలనే సదుద్దేశంతో వేద పాఠశాలలో చేరడం జరుగుతుందన్నారు. అటువంటి వేదవిద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. వేద పాఠశాల విద్యార్థులకు సరైన పోషకాహారం అందించడం లేదనేది పత్రికలు వాస్తవాలు వెల్లడిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భోజనంను కాంట్రాక్టర్ కి అప్పగించడంతోనే ఆ విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారం అందటం లేదన్నారు.అన్నవరం వేద పాఠశాలకు విశేషత ఉందని పేర్కొన్నారు.ఈ పాఠశాలలో వేద విద్య నేర్చుకున్న విద్యార్థి నేడు కంచి కామకోటి పీఠాధిపతి అయ్యారని ఆయన వెల్లడించారు. అటువంటి వేద పాఠశాల రాజకీయ వ్యవస్థతో భ్రష్టు పడుతుందన్నారు. నెలరోజులు గడవకముందే వేద పాఠశాల విద్యార్థులు రెండుసార్లు అస్వస్థకు గురి కావడం చాలా బాధాకరమన్నారు. కమిషనర్ విచ్చేసి విద్యార్థులను పరామర్శించడం కాకుండా అక్కడ బాధ్యులపై చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.ఒకటి , రెండు కాదు చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని..నెయ్యి డబ్బాలు తరలిపోతున్నాయి, శానిటేషన్ కార్మికుల పీఎఫ్ సొమ్ములు దారి మళ్ళాయి. వీటన్నిటి పైన తూతూ మంత్రపు చర్యలు కాకుండా అన్నవరం దేవస్థానం కి పట్టిన గ్రహణం ఎవరనేది పూర్తిస్థాయి విచారణ చేపట్టి ప్రక్షాళన చేయాలని ఆయన కోరారు.తక్షణం ప్రభుత్వం స్పందించి ఆలయంలో జరిగిన అవకతవకలు, సమస్యలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆలయం వద్ద ఆందోళన చేపడతామని రామం హెచ్చరించారు.



## భక్తుల భద్రత, వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

### - సివిఎస్‌ఒ మురళీకృష్ణ

తిరుమల,ఆగస్ట్ 2ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ వైకుంఠం తిరుమలలో సెప్టెంబర్ 23నుండి జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రతతోబాటు వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని టిటిడి సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి తిరుమలలోని ప్రతి ప్రాంతంపై మరింత నిశితంగా టెక్నాలజీతో నిఘా ఉంచిభద్రతను పటిష్టంచేయాలన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో తొలిరోజు ముఖ్యమంత్రి పట్టువస్త్రాలు సమర్పణ ఉం టుందని, ఆరోజు భద్రత పరంగా తీసు కోవాల్సిన చర్యలు గురించి చర్చించారు. బ్ర హ్మోత్సవాల్లో ముఖ్యంగా పెద్దశేషవాహనం, గరుడవాహనం, రథోత్సవం, చక్రస్నానం రోజుల్లో మరింత అప్రమత్తత అవసరమన్నారు. బ్రహ్మోత్సవాల ముందస్తు భద్రతా ఏర్పాట్లు, అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం అన్నమయ్యభవనంలో సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ విజిలెన్స్ అధికారులతో సమావేశమయ్యారు.

# పెరుగుతున్న నిరుద్యోగం

నాగమణీంద్ర పల్లాపు

భారతదేశం జనాభాలో ప్రపంచంలో నంబర్ వన్ స్థానానికి చేరింది. జనాభాలోనే కాదు.. నిరుద్యోగంలో కూడా నంబర్ వన్ స్థానంలోనే ఉన్నట్టు కొన్ని సర్వేలను బట్టి చూస్తే తెలుస్తోంది. ప్రపంచంలోనే ఎక్కువ మంది జనాభా ఉన్న దేశంగా ఉన్న ఇండియాలో యువత కూడా ఎక్కువగానే ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సందర్భాల్లో చెబుతూ వస్తోంది.. ప్రపంచంలోనే ఎక్కువ యువత ఉన్న దేశం భారతదేశమని.. ఇక్కడ ఏదైనా చేయడానికి సరిపడా యువత ఉన్నారని చెబుతోంది. ఇది వాస్తవమే. అయితే పనిచేయడానికి యువత సిద్ధంగా ఉన్నప్పటికీ వారికి పని కల్పించే వారు లేరు. దేశంలో ఉన్న యువతకు ఉపాధి లేక ఖాళీగా తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిరుద్యోగుల్లో కూడా రెండు రకాల నిరుద్యోగులు ఉన్నారు. వారిలో చదువుకుని ఎటువంటి ఉపాధి లేకుండా ఉన్న నిరుద్యోగులు ఒకరకమైతే.. చదువు లేకుండా చేయడానికి పనిలేకుండా ఉండే నిరుద్యోగులు మరోరకం. ఇలా రెండు రకాల నిరుద్యోగులతో భారతదేశం కొనసాగుతోంది. భారతదేశంలో నిరుద్యోగుల ఖచ్చితమైన సంఖ్యను గుర్తించడం కష్టమే అయినప్పటికీ, భారతదేశ గ్రాడ్యుయేట్ జనాభాలో గణనీయమైన భాగం నిరుద్యోగులుగా ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి. 25 ఏళ్లలోపు వారికి ఇది 42.3 శాతం నుంచి 54.8 శాతం వరకు ఉంటుందని అంచనా. ముఖ్యంగా ఇంజినీరింగ్, వ్యాపారం(కామర్స్) వంటి రంగాలలో గ్రాడ్యుయేట్లు పెద్ద సంఖ్యలో డిగ్రీలు పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరకడం కష్టమవుతోందని ది వైర్ నివేదిక ప్రకారం తెలుస్తోంది. భారతదేశంలో దాదాపు 28మిలియన్ల మంది విద్యావంతులైన నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం వెతుకుతున్నారు. దాదాపు 100 మిలియన్ల మంది వ్యక్తులు నిరుద్యోగులుగా కొనసాగుతున్నారు. ప్రధానంగా మహిళలు పనికోసం వెతకడం మానేశారని నివేదికలు చెబుతున్నాయి. భారత్‌లో నిరుద్యోగం తాండవిస్తోందని అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్‌వో), మానవాభివృద్ధి సంస్థ(ఐహెచ్‌డీ) సంయుక్త అధ్యయనంలో వెల్లడైంది. 'భారత నిరుద్యోగ నివేదిక-2024'లో పలు కీలక విషయాలను వెల్లడించింది.

ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఈ నివేదిక ముఖ్యంగా చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఈసురోమంటున్నారని తెలిపింది. 2022 నాటికి దేశంలోని మొత్తం నిరుద్యోగుల్లో 83శాతం మంది యువతేనని ఆ అధ్యయనం పేర్కొంది. అంతేకాక మొత్తం నిరుద్యోగుల్లో చదువుకున్న యువత 2000నాటికి 54.2 శాతం ఉండగా 2022 నాటికి అదికాస్త 65.7శాతానికి పెరిగింది. ఈ పరిస్థితి భారత్



వంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి తీవ్ర ఇబ్బందేనని నివేదిక స్పష్టంచేసింది. ప్రస్తుతం నిరుద్యోగులైన యువ విద్యావంతుల్లో మహిళలు 76.7 శాతంగా ఉంటే పురుషులు 62.2 శాతం మంది ఉన్నారు. కరోనా కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు భారీగా తగ్గి నిరుద్యోగుల సంఖ్య పెరిగింది. 2000లో ఉద్యోగాలు పొందిన యువతలో సగం మంది స్వయం ఉపాధిని పొందినవారే. వీరిలో 13 శాతం మంది రెగ్యులర్, 37శాతం మంది తాత్కాలిక ఉద్యోగాలు దక్కించుకున్నారు. వచ్చే పదేళ్ల కాలంలో భారత్‌లో 70 నుంచి 80 లక్షల యువశక్తి అందుబాటులోకి రానుంది. దేశంలో గణనీయమైన శాతంలో గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా కొనసాగుతున్నారు. ఇండియా టుడే ప్రకారం, ఇండియా స్కిల్స్ రిపోర్ట్-2025 ప్రకారం భారతీయ గ్రాడ్యుయేట్లలో కేవలం 54.8 శాతం మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని సూచిస్తుంది. మెర్సర్,మెట్ల్ గ్రాడ్యుయేట్ స్కిల్ ఇండెక్స్- 2025 ఈ సంఖ్య ఇంకా తక్కువగా, 42.6 శాతం ఉంటుందని అంచనా వేసింది. చాలా మంది గ్రాడ్యుయేట్లు నిరంతర నిరుద్యోగం కారణంగా చురుకుగా ఉద్యోగాల కోసం వెతకడం మానేస్తున్నారు. దీని వలన వాస్తవ నిరుద్యోగ సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఆటోమేషన్, ఏఐ మూలంగా ప్రభావితమైన అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్ నైపుణ్యాల అంతరాన్ని సృష్టిస్తోందని.. దీని వలన గ్రాడ్యుయేట్లకు తగిన ఉపాధి దొరకడం కష్టమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంజినీరింగ్, కామర్స్ వంటి రంగాలలో గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. సుమారు 83 శాతం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, 46 శాతం బిజినెస్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా మిగిలిపోయారు. ఇంజినీరింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్ చేసిన వారే కాకుండా చాలా మంది గ్రాడ్యుయేట్లు కూడా నిరుద్యోగులుగా ఉన్నారు. వారి విద్యా అర్హతలు, నైపుణ్య సెట్‌లకు సరిపోని ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. వివిధ అంశాలు గ్రాడ్యుయేట్ నిరుద్యోగానికి దోహదం చేస్తాయి. నైపుణ్యాలు, ఉద్యోగ అవసరాల మధ్య అసమతుల్యత, ఆర్థిక మందగమనం, ఉద్యోగ మార్కెట్ అభివృద్ధి చెందుతున్న స్వభావం వంటివి నిరుద్యోగానికి కారణాలుగా ఉన్నాయి. భారతదేశంలో చదువుకున్న నిరుద్యోగులు ఎక్కువగానే ఉన్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబిఏ, ఎంసిఏ వంటి ఉన్నత కోర్సులు చేసిన వారు కూడా నిరుద్యోగులుగా మారుతున్నారు. వారితోపాటు పిహెచ్‌డిలు చేసిన వారు కూడా నిరుద్యోగులుగా మారుతున్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు తమ చదువును ముగించుకొని నిరుద్యోగులుగా రోడ్లపైకి వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఏడాదిలో సుమారు 50 వేల మంది ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేస్తున్నారు. అలాగే ఏపీలో ఇంతకంటే ఎక్కువగా సుమారు 60వేల మంది ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసుకుంటున్నారు. చదువుకున్న వారు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తుంటారు. అవి కేంద్ర ప్రభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఏవైనా బాగుంటుందని చూస్తారు. అయితే చదువుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారుతుంది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్లను జారీ చేస్తాయి. వాటి ద్వారా వచ్చే ఉద్యోగాలు తక్కువగానే ఉంటాయి. ఇక ప్రైవేటు ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగాల కంటే ఎక్కువగానే ఉంటాయి. వాటిలో కూడా చదువుకున్న వారందరికీ వచ్చే అవకాశం లేదు. చదువుకున్న వారిలోకూడా నైపుణ్యాలు(స్కిల్స్) ఉన్న వారికి ఉద్యోగవకాశాలు ఎక్కువగా ఉంటుండగా.. సాధారణ డిగ్రీ కోర్సులు చేసిన వారికి తక్కువగా ఉంటున్నాయి. చదువుకున్న వారిసంఖ్య లక్షల్లో ఉండటం.. పోస్టుల సంఖ్య వందల్లో ఉండటంతో పోటీ విపరీతంగా ఉంటుంది. చివరికి ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు, ప్రైవేటు ఉద్యోగాలకి సైతం చిన్నస్థాయి ఉద్యోగాలకి సైతం ఉన్నత చదువులు చదివిన వారు పోటీపడుతున్న వైనం కనబడుతోంది. గతంలో తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్‌లోనూ కానిస్టేబుల్ పోస్టులకి పిహెచ్‌డీ చేసిన వారు సైతం దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన సమయంలో నిరుద్యోగుల కోసం వయోపరిమితిని ప్రభుత్వం పెంచడంతో రిజర్వేషన్ పొందే అభ్యర్థులు 50సంవత్సరాలు పైబడిన వారు సైతం ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో ముంబయి పోర్టులో గ్రూప్-4 ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ జారీ చేస్తే అందులో గ్రూప్-4 ఉద్యోగానికిసైతం పిహెచ్‌డీ, పీజీలు, ఇంజినీరింగ్ చేసిన వారు దరఖాస్తు చేసుకున్నారు. దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. దేశంలో నిరుద్యోగం ఏ మేరకు ఉందో. పీహెచ్‌డీ,డిగ్రీ కలిగి ఉండటం కేవలం ఒకప్రత్యేకత మాత్రమే కాదు. ఇది ఒక బలీయమైన ప్రయోజనం. ఒక సంస్థ నివేదించిన ప్రకారం పీహెచ్‌డీ హోల్డర్ల నిరుద్యోగిత రేటు 1శాతం కంటే తక్కువగా ఉండటంతో, జాతీయ సగటు 7శాతంతో పోలిస్తే, అధిక నైపుణ్యం కలిగిన వ్యక్తుల డిమాండ్ స్పష్టంగా ఉందని తెలుస్తోంది.ఇండియాలో ఎంబిబిఎస్ చదివితేఉద్యోగం వస్తుందనే అభిప్రాయం బలంగా ఉంటుంది. అయితే దేశంలో ఎంబిబిఎస్ పూర్తిచేసిన వారిలో సైతం 16 శాతం నిరుద్యోగులుగా ఉంటున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ●

భారతదేశంలో నిరుద్యోగుల్లో అత్యధికంగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారు ఉండటం బాధాకరంగా ఉంది.దేశంలో 83 శాతం మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా ఉంటున్నారు. ఇంజినీరింగ్‌లో కూడా కంప్యూటర్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు ఎక్కువగా నిరుద్యోగులుగా ఉంటున్నారు. ఇంజినీరింగ్ నిరుద్యోగుల్లో 7.5 శాతంమంది కంప్యూటర్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన వారు నిరుద్యోగులుగా ఉంటున్నారు. దీనివల్ల ఈ రంగం నిరుద్యోగ డిగ్రీ హోల్డర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉంది. ఇంజనీరింగ్ వారి తరువాత 46శాతం బిజినెస్ గ్రాడ్యుయేట్లు నిరుద్యోగులుగా ఉన్నారు. ప్రతిష్టాత్మకమైన అర్హతలు ఉన్నప్పటికీ యువ నిపుణులు ఉపాధిని పొందేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఇక ఆర్ట్ హిస్టరీ చదివిన వారిలో 3శాతం మంది నిరుద్యోగులుగా ఉంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. సిఏ పూర్తిచేసిన వారు సైతం నిరుద్యోగులుగా ఉన్నారని ప్రజలు తరచుగా చెబుతుంటారు. దేశంలో సుమారు 20వేల మంది కొత్తగా అర్హత సాధించిన సిఏలు ఒకే ప్రయత్నంలోనే మార్కెట్‌లోకి ప్రవేశించారు వారు నిరుద్యోగులుగానే కొనసాగుతున్నారు. చివరికి ఐఐటీలు,ఎన్‌ఐటీల్లో చదువును పూర్తి చేసుకున్న వారు సైతం నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. గత సంవత్సరం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో 24,230 మంది ఐఐటి, ఎన్‌ఐటి విద్యార్థులల్లో దాదాపు 8వేల మంది విద్యార్థులకి ఉద్యోగాలు లభించలేదు. ఆంత్రోపాలజీ గ్రాడ్యుయేట్ల 9.4 శాతంమంది నిరుద్యోగులుగా ఉన్నారు. భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన వారిలో 7.8 శాతం మంది నిరుద్యోగులుగా మారుతు న్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు మరి కొన్ని రాష్ట్రాల్లోనూ ఇంజనీరింగ్ పూర్తి చేసిన గ్రామీణప్రాంతనిరుద్యోగులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారు.

# అ'ధర్మస్థల' మా?

కర్ణాటక

ఎ.వి.వి ప్రసాద్

దాచేస్తే దాగని సత్యాలు మన చుట్టూ అనేకానేకం కనిపిస్తుంటాయి. అయితే అవి బహిర్గతం కాకుండా అనేక రకాల 'శక్తులు' కూడా పనిచేస్తుంటాయి. ఆ శక్తులు ఇవీ అని చెప్పలేం. కొన్ని సార్లు రాజకీయ శక్తులు, మరి కొన్ని సార్లు వ్యాపార శక్తులు, ఇంకొన్ని సార్లు ఇతర సామాజిక శక్తులు వాటిలో ఉంటాయి. కొన్ని సందర్భాల్లో అన్నీ కలిసి పనిచేస్తుంటాయి కూడా. కర్ణాటకలోని ధర్మస్థలలో ఇటీవల వెలుగులోకి వచ్చిన అసహజ మరణాల గురించి ఆరా తీస్తుంటే అక్కడ ఈ అన్నిశక్తులు కలగలిసి పనిచేశాయేమో! అనే అనిపిస్తుంది. ఒకరు,ఇద్దరు కాదు.. కొన్ని వందల మంది పురుషులు, మహిళలు ధర్మస్థల క్షేత్రంలో అసహజ మరణాలకు గురయ్యారనీ, వారిలో కొందరు స్థానికులుకాగా, కొందరు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారనీ తెలుస్తోంది. ధర్మస్థల ఒక పెద్ద పుణ్యక్షేత్రం గనుక నిత్యం ఎందరో భక్తులు, పర్యాటకులు వచ్చి వెళ్తుండడం సాధారణమే. అయితే వారిలో కొందరు అక్కడే అదృశ్యమవుతున్నట్లుగా తెలుస్తోంది. అలా అదృశ్యమైన వారిలో కొందరి మృతదేహాలను క్షేత్రం పరిసర ప్రాంతాల్లోనే ఖననం చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. తమవారి ఆచూకీ తెలియడం లేదనే ఫిర్యాదులు వచ్చినపుడు క్షేత్రంపై, అక్కడి పరిస్థితులపై బయటివారికి అనుమానాలు కలుగుతున్నాయి. లేదంటే గుట్టుచప్పుడు కాకుండా ఆ మృత దేహాలు 'భూస్థాపిత'మైపోతున్నాయి. దీని వెనుక గల మిస్టరీ ఏమిటన్నదే అంతుచిక్కకుండా ఉంది. చాలా కాలం నుంచి లెక్కలేనన్ని మృతదేహాలను అలా పూడ్చిపెట్టిన ఓ పారిశుధ్య కార్మికుడు దక్షిణ కన్నడ జిల్లా ఎస్పీ అరుణ్‌కు జూలై రెండోవారంలో రాసిన ఓ లేఖ తొలుత దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.' 1998 నుంచి 2014 మధ్య వందకు పైగా మృత దేహాలను ఖననం చేశాను. నా చేత ఆ పనులు చేయించిన కొందరు వ్యక్తులు మా కుటుంబానికి చెందిన యువతి పైనే అఘాయిత్యానికి పాల్పడడంతో బెదిరిపోయి మేము ఆ ప్రాంతం వదలి పారిపోయాం. కానీ పాప భీతితో వణికిపోతూ ఈ లేఖ రాస్తున్నా. తగిన రక్షణ కల్పిస్తే అన్ని నిజాలు బయటపెడతా ' అంటూ అతడు ఆ లేఖలో రాశాడు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. ప్రభుత్వానికి సమాచారం తెలియగానే జూలై 19న నలుగురు సీనియర్ ఐపిఎస్‌లతో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఆ కార్మికుడు ఇచ్చిన కొన్ని ఆధారాలతో 13 పాయింట్లను సిట్ గుర్తించి అక్కడ తవ్వడం మొదలు పెట్టింది. గత బుధ వారం (30,జూలై) ఒక పాయింట్ వద్ద తవ్వుతుం డగా ఓ అస్థి పంజరం అవశేషాలు



సిట్

పాక్షికంగా బయట పడినట్లు సమాచారం. కొంత దూరంలో కొన్ని ఎముకలు కూడా దొరికాయి. కొన్ని ఆధారాలను బట్టి ఆ అస్థి పంజరం పురుషునిదిగా భావించారు. మరో చోట ఓ పుర్రె కనిపించిందనీ,అది ఓ మహిళది కావచ్చనీ అంటున్నారు. అవశేషాలు ఎవరివనేది ఒక సందేహమైతే,అవి అసహజ మరణాలకు చెందినవేనా? అన్నది మరో సందేహం. పారిశుధ్య కార్మికుని లేఖవల్ల కొన్ని వందల అసహజ మరణాలు సంభవించాయనే విషయం స్పష్టమవుతోంది. అలా ఖననం చేసింది, చేస్తున్నది అతనొక్కడే కాదు. అతనికి ముందు, తర్వాత కూడా చాలా జరిగాయని సిట్ దర్యాప్తు ద్వారా తెలుస్తోంది. దక్షిణ కన్నడ జిల్లాలోని ధర్మస్థల మంజునాథ స్వామి కొలువైన గొప్ప పుణ్యక్షేత్రం. ఆలయం మినహా ఇతర ఎలాంటి ప్రాధాన్యాలు ఆ ప్రాంతానికి లేవు. రాజ్యసభ సభ్యుడైన డా. వీరేంద్ర హెగ్డే ఐదు దశాబ్దాలుగా ఆలయం ధర్మాధికారిగా ఉంటు న్నారు. భక్తుల సంఖ్య రానురాను పెరుగుతున్న సమయంలో తాజాగా వచ్చిన ఆరోపణలు భక్తుల్లో తీవ్ర భయాందోళనలకు కారణమవుతు న్నాయి. గత పదేళ్లలో ధర్మస్థల చుట్టుపక్కల 450 మంది పైగా అదృశ్యమైనట్లు పోలీసు లెక్కల ప్రకారం తెలుస్తోంది. దానికి రెండు మూడు రెట్లు ఎక్కువే వాస్తవ సంఖ్యలుండొచ్చని స్థానికులు అంటున్నారు. నేత్రావతి నది ఇసుక పాయల్లో కలిసిపోయిన శరీరాలుఎన్నో, ఎన్నెన్నో! మంజునాథ ఆలయానికి సంబంధం ఉన్నవ్యక్తులే ఈ అదృశ్య మరణాల వెనుక కూడా ఉన్నారనీ, అందుకే తాను అక్కడి నుంచి పారిపోయాననీ పారిశుధ్య కార్మికుడు చెబుతు న్నాడు. అదే నిజమైతే ఇది చాలా పెద్దమిస్టరీయే అవుతుంది. గ్రామం నుంచి ఢిల్లీ దాకా ఎందరి పునాదులో కదులుతాయి. కానీ పాతికేళ్లుగా మిస్టరీని తొక్కిపెడుతున్నవారు ఇప్పుడు బయ టకు రానిస్తారా అన్నది మరో సందేహం. ఆ మృతదేహాలేగాక ఎన్నో నిజాలు కూడా అక్కడ భూస్థాపితమవుతున్నాయి. వాటిని బయటకు లాగాలంటే సిట్ దర్యాప్తు సరిపోతుందా! అన్నది మరోసందేహం. అసహజ మరణాలకు సంబం ధించిన ఆరోపణలు రావడంతో 2015లోనే రాష్ట్ర ప్రభుత్వం ఉగ్రప్ప కమిటీని ఏర్పాటు చేసింది. తర్వాత మూడేళ్లకు ఆ కమిటీ నివే దికను సమర్పించింది. యేడాదికి 300 మంది పురుషులు, మహిళలు, కొందరు బాలలు కూడా అక్కడ అసహజ మరణాలకు గురైనట్లుగా ఆ కమిటీ గుర్తించింది. కొందరు ఆత్మహత్యలు చేసుకున్నట్లు పోలీసులు చెబుతున్నారు కానీ అందుకోసం ఎవరైనా ధర్మస్థల దాకా వస్తారా? అన్నదీ సందేహమే. అక్కడ అదృశ్యమైన వారిలో కొందరు డాక్టర్లు, జర్నలిస్టులు కూడా ఉన్నారట. సామాజిక మాధ్యమాల్లో హోరెత్తిపో తున్న ఈ ఉదంతంపై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి రావచ్చు. లేకుంటే ఉగ్రప్ప కమిటీ నివేదిక మూలపడినట్లు గానే సిట్ దర్యాప్తు కూడా ఏమీ తేల్చలేకపోవచ్చు. ఈ అసహజ మరణాల మిస్టరీ తేలకపోతే పుణ్య క్షేత్రమైన ధర్మస్థల చరిత్రలో అధర్మస్థలగా మిగిలిపోయే ప్రమాదం ఉన్నదని భక్తులు వాపోతున్నారు. మిస్టరీ వెనుక గల అదృశ్య హస్తాన్ని త్వరగా కనుగొనవలసిన అవసరం ఎంతైనా ఉంది. ●

# 'నోబెల్ శాంతి' కి ట్రంప్ తహతహ!

అమెరికా

గన్ని మోహన్

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు నోబెల్ శాంతి పురస్కారంపై మక్కువ రోజు రోజుకూ పెరుగుతూ వస్తోంది. ఏకంగా వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు శాంతిపురస్కారం ప్రధానం చేయాలని ప్రకటించారు. ప్రపంచ దేశాల్లో ఆరు శాంతి ఒప్పందాలకు ట్రంప్ దౌత్యం నెరపారని, అణు యుద్ధాలను సైతం విరమింప చేసారంటూలీవిట్ పేర్కొనడం గమనార్హం. గడచిన ఆరునెలల్లో నెలకొక వివాదం చొప్పున వివాదాలను పరిష్కరించారని, ఆరు శాంతి ఒప్పందాలు జరగడంలో ట్రంప్ ఎనలేని కృషి చేసారని లీవిట్ చెప్పుకొచ్చారు.అసలు ఇప్పటికే ట్రంప్ తాను స్వయంగా ఉక్రెయిన్, రష్యా, ఇరాన్-ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణలు తానే నివారించానని నోబెల్ శాంతి పురస్కారం అంటూ ఇస్తే తనకే ఇవ్వాలంటూ గతంలోనే ప్రకటించారు. అందుకు తగినట్లుగానే ఆయనకు శాంతిపురస్కారం ప్రధానం చేయాలంటూ వివిధ దేశాధినేతలు కూడా ఎండార్స్‌మెంట్లు ఇస్తామని ప్రకటించారు. అధ్యక్షుడుగాపాలన పగ్గాలు చేపట్టిన ఏడాదిలోనే ట్రంప్ పాకిస్థాన్, ఇండియా, థాయిలాండ్ కాంబోడియా, ఇజ్రాయెల్ ఇరాన్, రువాండా, కాంగో, సెర్బియా కొసావో, ఈజిప్టు ఇథియోపియా దేశాలమధ్య రగిలిన రావణకాష్టాలన్నింటినీ విరమింపచేసి ఆదేశాల మధ్య సఖ్యతకు ఎంతో కృషిచేసారంటూ వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ చెప్పుకొచ్చారు.ఇక ఇండియా పాకిస్థాన్‌లమధ్య ఆపరేషన్ సింధూర్‌ను విరమింపచేసింది తానేనని ట్రంప్ ఏకంగా 30సార్లు అయినా చెప్పి ఉంటారని భారత్‌లోని విపక్షాలు చెపుతున్న సంగతి తెలిసిందే.సింధూర్ ముగిసిన వెంటనే పాక్‌కు ఐఎంఎఫ్‌రుణం మంజూరులోను, యుద్ధ తాత్కాలిక విరమణలోను సాయం చేసారనుకుందో ఏమోకానీ పాక్‌తనంత తానుగా డొనాల్డ్‌ట్రంప్‌ను నోబెల్ శాంతిపురస్కారానికి ఎంపికచేయాలని తమ దేశం తరపున ఎండార్స్‌మెంట్ ఇస్తామని ప్రకటించేసింది.ఇప్పటివరకూ ట్రంప్‌నకు నోబెల్‌శాంతి బహుమతి ఇవ్వాలంటూ ఇజ్రాయెల్, పాకిస్థాన్ ప్రధాన మంత్రులతోపాటు ఆఫ్రికన్ గ్రూప్ దేశాల నేతలు గాబన్, గెయినా బిస్సావు, లైబీరియా, మారుటేనియా, సెనెగల్ వంటి దేశాలు ట్రంప్‌నకు శాంతిపురస్కారానికి తాము ఎండార్స్‌మెంట్ ఇస్తున్నట్లు ప్రకటించాయి. రువాండా కాంగో శాంతి ఒప్పందంలో ట్రంప్ విశేష కృషిచేసారంటూ ఆదేశాలు ప్రస్తుతించాయి. కాంబోడియా డిప్యూటి పిఎం సున్ ఛాంథోల్ ఇప్పటికే ట్రంప్‌నకు శాంతిపురస్కారం ప్రధానం చేయాలంటూ బహిరంగంగానే వ్యాఖ్యానించారు. తమ దేశానికి సుంకాలు తగ్గించడంలోను, పొరుగుదేశంతో



డొనాల్డ్‌ట్రంప్

ఉన్న వివాదాలు పరిష్కరించడంలోట్రంప్ కీలక పాత్రపోషించారని డిప్యూటి పిఎం చెప్పుకొచ్చారు. అలాగే అమెరికా కాంగ్రెస్ మాన్ బడ్డీ కార్టర్ ట్రంప్‌ను నామినేట్ చేస్తామని ప్రకటించారు. మరో కాంగ్రెస్ మ్యాన్ డారెల్ ఇస్సా కూడా తన నామినేషన్‌ను ట్రంప్‌కోసం పంపించారు. మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనేందుకు ట్రంప్ కీలక పాత్రపోషించారంటూ ఆయన తన నామినేషన్‌లో వివరణ ఇచ్చారు. వివిధ దేశాలు, ప్రముఖులు, సెనేట్, రిపబ్లికన్లు ఎండార్స్‌మెంట్ ఇవ్వడం అటుంచితే అసలు ట్రంప్‌కే నోబెల్ శాంతిపురస్కారంపై ఎనలేని మక్కువ ఏర్పడింది. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. 2009లో అప్పటి డెమొక్రాట్ అధ్యక్షుడు బరాక్ ఒబామాకు శాంతిపురస్కారం లభించింది. అలాగే 2002 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జిమ్మీకార్టర్‌కు నోబెల్ శాంతిపురస్కారాలు లభించాయి. ఒబామాకు అయితే గెలిచి పాలన పగ్గాలు చేపట్టిన తొమ్మిదినెలలకే ఆయనకు శాంతిపురస్కారం లభించింది. నోబెల్ పురస్కారాలకు గాను మరుసటి సంవత్సరం జనవరి 31 నాటికే దరఖాస్తులు పంపించాలి. ట్రంప్ తరపున వెళ్లాయోలేదో తెలియదు కాని ఈసారి తమ అధ్యక్షుడికే ఈ శాంతిపురస్కారం లభిస్తుందంటూ శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లివిట్ ధీమాగా ఉన్నారు. ఓ పక్క వాణిజ్యఒప్పందాలకు రావాలంటూ ప్రపంచ దేశాలపై ఒత్తిడిని పెంచుతూ సామ,దాన దండోపాయాలను ఉపయోగించి తనదారికి తెచ్చుకుంటూ ఒప్పందాలు చేసుకుంటున్న ట్రంప్‌శాంతిపురస్కారానికి ఎలా అర్హులని డెమొక్రాట్లుప్రశ్నిస్తున్నారు. ఇరాన్‌పై ఏకపక్షంగా చేసిన దాడి శాంతిపురస్కారానికి దోహదం చేస్తుందా అని నిలదీస్తున్నారు. ఉక్రెయిన్,రష్యాల మధ్య గడచిన నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధకాండను ఇప్పటికీ విరమింపచేయలేకపోయారని, పుతిన్‌తో శాంతిచర్చల్లో ఘోరంగా విఫలమైన ట్రంప్ శాంతిపురస్కారానికి ఎలా అర్హులు అవుతారన్న విమర్శలు వెల్లువలా వచ్చిపడుతున్నాయి. నిజానికి జీ7 దేశాలు కానీ, జీ20 దేశాల్లో ఏ ఒక్క అభివృద్ధిచెందిన దేశం కూడా నోబెల్ పురస్కారానికి ట్రంప్ పేరును ప్రతిపాదించలేదు, సరికదా సూచించను కూడా లేదు. ఉగ్రవాదంతో అట్టుడుకుతున్న దేశాల్లో ఏర్పడిన సరిహద్దు తగాదాలు పరిష్కరించడంలో ట్రంప్ అమెరికా ప్రయోజనాలను కాదని ఎప్పుడూ ముందుకుపోలేదన్న వాదన ఉంది. నోబెల్ ఎంపికలను పరిశీలిస్తే శాంతి పురస్కారానికి నార్వే పార్లమెంటు ఏర్పాటుచేసిన ఐదుగురు సభ్యుల కమిటీ నిర్ణయిస్తుంది. ప్రభుత్వ అధినేతలు, ప్రొఫెసర్లు, మాజీ పురస్కార గ్రహీతలు, శాంతిపరిశోధక సంచాలకులు వంటి వారి నామినేషన్లను మాత్రమే ఈఐదుగురు సభ్యుల కమిటీ అనుమతిస్తుంది. వాస్తవానికి నోబెల్ పురస్కారాలకు నామినేషన్లు ఈ ఏడాది జనవరి 31తోనే ముగిసాయి. మొత్తం 338 మంది ప్రముఖులు, 94 వివిధ సంఘాలు ఇందుకోసం దరఖాస్తులు చేసాయి. విజేతను అక్టోబరు నాటికి ప్రకటిస్తుంది.నార్వేలోని ఓస్లోలో డిసెంబరు 10వ తేదీ ఈ పురస్కారాల ప్రధానం ఉంటుంది.విజేతలకు బంగారుపతకం, డిప్లొమా, తొమ్మిది లక్షల అమెరికా డాలర్లు లభిస్తాయి.ఇప్పుడు ట్రంప్‌ను శాంతిపురస్కారం వరిస్తుందోలే ఆయన్ను పట్టిపీడిస్తున్నచిరకాల కోరికనెరవేరుతుందోలేదో చూడాల్సిందే. ●

# వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది భర్తీలో జాప్యమెందుకు?

మన్నారం నాగరాజు

బ్రిటిష్ పాలకుల ఆలోచనలు, విధానాలు, స్వాతంత్ర్య పూర్వ భారత్లో ఆరోగ్య సంరక్షణ నమూనాలపైప్రత్యక్ష ప్రభావం చూపాయి. స్వాతంత్ర్యానికి పూర్వం, బ్రిటిష్ వారి ఏలుబడిలో భారతదేశ పురోగతిపై పెద్దఎత్తున చర్చజరిగేది. అభివృద్ధి సూచనలు దేశాన్ని దీనస్థితిలో చూపడంలో, దానిపై పలురకాల చర్చలు సాగేవి. మౌలిక విద్య, ఆరోగ్యం, సంక్షేమం మొదలైన వాటికి సంబంధించి ప్రజలు అభివృద్ధి చెందకపోవటానికి,భారతదేశపు వెనుకబాటు తనానికి వలస పాలకులు, వారు సాగించిన దోపిడీయే ప్రధాన కారణమని జాతీయ ఉద్యమ కోణంనుంచి అభిప్రాయం వ్యక్తమయ్యేది. వైద్య సేవల లభ్యతపై గ్రామీణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరాలు నెలకొని ఉన్నాయి. గ్రామీణ ప్రజలు స్థానికంగా వైద్యులుగా చలామణి అవుతున్న వారితో వైద్యం చేయించామంటున్నారు. మూఢనమ్మకాలతో, సహేతుకం కాని వ్యాధి నివారణ పద్ధతులను పాటిస్తున్నారు. గ్రామీణ పట్టణప్రాంత ప్రజల మధ్య అంతరానికి ఇది ఒక కారణం. భారతీయ ప్రజలు తక్కువ శక్తిమంతులుగా ఉండటానికి భారతీయ సమాజంలో వ్యవస్థలనే నిందించాల్సి ఉంటుందని వలస పాలకుల వాదం. భారత జాతీయ కాంగ్రెస్‌లోని ఆధునికులు, వామపక్షీయులు, తీవ్రవాదులు జాతీయ ఆరోగ్య విధానాలపై సలహా ఇచ్చారు. వలసపాలనతో రాజకీయంగా, సామాజికంగా, మేధాపరంగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవటానికి భారతీయ మేధావి వర్గం జరిపే బహిరంగ చర్చల్లో ఆరోగ్యం, సామాజిక ఆచారాల అంశం కూడా భాగమైంది. ఆరోగ్య స్థితిగతులపై 1948లో సర్‌జాన్ భోరే కమిటీ నివేదిక వెలువరించింది.అప్పటినుంచి ఆరోగ్య రంగంలో, అందునా ప్రత్యేకించి గ్రామీణ భారతంలోని దీన పరిస్థితిని గురించి, జాతీయ వాదులే గాక బ్రిటిష్వారు కూడా బాహాటంగానే చర్చించడం మొదలైంది. బ్రిటిష్ భారత్లో ప్రతి వేయిమంది జనాభాకు మరణాల రేటు 22. అదే శిశువుల మరణాల రేటు ప్రతివేయి జనాభాకు 162గా కమిటీ నిర్ధారించింది. కమిటీ అంచనా సహేతుకంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమైంది. స్వతంత్ర భారతావనిలో ఆరోగ్య రంగంలో పురోగతి సాధనకు కమిటీ సిఫారసులు గొప్ప ముందడుగుగా పరిగణించారు. దేశం నలుమూలలా ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పాలి. ప్రతి పౌరుడికీ ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తేవాలి. ఆరోగ్య సంరక్షణ ఖర్చు సామాన్యుడి తలకుమించిన భారంగా ఉండకూడదు. ప్రజానీకానికి ఉచితంగా ఆరోగ్య సంరక్షణను, రక్షిత తాగు నీటిని, పారిశుధ్యాన్ని, పౌష్టిహాకారాన్ని, మౌలిక విద్యను అందించాల్సిన కర్తవ్యం ప్రభుత్వంపై ఉంది. ఖర్చు భరించలేని కారణంగా ఎవరూ తగిన వైద్య సంరక్షణకు దూరం కాకూడదు.ఆరోగ్య సంరక్షణను కల్పించే వారి పాత్ర గురించి కమిటీ ప్రస్తావిస్తూ, వైద్యుడనేవాడు సామాజిక ఫిజీషియన్ అనీ, రోగాలబారి నుండి ప్రజలను కాపాడటమే గాకఆరోగ్య కేంద్రాలకు మార్గనిర్దేశం చేయడం అతడి బాధ్యత అని తెలిపింది. భారత్లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు, కేంద్రీకృత సంస్థాగత నిర్మాణానికీ భోరే కమిటీ సిఫారసులు ప్రాతిపదిక అయ్యాయి. బీఆర్‌ఎస్ పార్టీ పది సంవత్సరాల పాలనలో వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేయడంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల హామీల్లో గొప్పగా ప్రకటించిన ఆరోగ్య తెలంగాణ, కార్పొరేట్ వైద్యం అంతా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులోకి తెచ్చేలా కేసీఆర్ కిట్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రారంభించినప్పటికీ, భద్రత కలిగిన మౌలిక సదుపాయాలు, అవసరమైన సిబ్బంది భర్తీ, సమయానుకూల బడ్జెట్ కేటాయింపులు లేకపోవడం వల్ల అవి నిరర్థకంగా మిగిలిపోయాయి. జిల్లా ఆసుపత్రులు వైద్యులేక, ఫార్మసిస్టులేక, సిబ్బందిలేక కష్టాల్లో కూరుకుపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఆరోగ్యకార్యకర్తలు తగిన పరిమాణంలో లేక, ఉండే వారికీ జీతాలు సకాలంలోరాక, ఒత్తిడి, ఆక్రోశానికి గురయ్యారు. వైద్యరంగంలో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను బీఆర్‌ఎస్ భర్తీ చేయకపోవడం ద్వారా ప్రజారోగ్యంపాడైంది. అత్యవసర చికిత్స అవసరమైన సమయానికి అందక



ప్రాణనష్టం చెందిన ఘటనలు పలుమార్లు వార్తలయ్యాయి. పల్లెల్లో ప్రసూతి సేవలు, ప్రాథమిక చికిత్సఅందే పద్ధతులు దారుణంగా నశించాయి. ఫార్మసిస్ట్‌లు, నర్సులు, మెడికల్ టెక్నీషియన్లు, డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం తగ్గింది. ఇదే సమయంలో ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పథకం ఎక్కువగా ప్రైవేట్ ఆసుపత్రులకు మళ్లడం, వాటికి బకాయిలు పెరగడం వల్ల సేవల్లో అంతరాయం కలిగింది. ఇక ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముందుగా సిబ్బంది నియామకాలపై స్పష్టతనిచ్చి, త్వరితగతిన ఉద్యోగాలు భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ప్రజారోగ్యం పరిరక్షణే ప్రభుత్వ ధర్మంగా భావించి, ఆరోగ్య శాఖలో వృత్తిపరంగా నిష్ణాతులైన డాక్టర్లను, నర్సులను, ఫార్మసిస్టులను, ఇతర సిబ్బందిని నియమించడం అత్యవసరం. గ్రామీణ ప్రాంతాలకు మొదట ప్రాధాన్యతనిస్తూ మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. వైద్యరంగానికి బడ్జెట్లో కేటాయింపులు గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం క్రమంగా తగ్గించింది. వైద్యానికి ఆదాయం కాదు, సేవ ధ్యేయంగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రాష్ట్ర బడ్జెట్‌లో 8శాతం వరకు కేటాయింపులు చేస్తేనే మార్పు కనిపిస్తుంది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులు నూతనంగా నిర్మించడం లేదా పునరుద్ధరించడం ద్వారా సేవా స్థాయిని మెరుగుపరచాలి.ఒక గొప్ప ఆరోగ్య వ్యవస్థకు మూలం వ్యవస్థాపిత నియామకాలూ, స్థిరమైన బడ్జెటు కేటాయింపులూ, ప్రజలపట్ల ఉన్నత నైతిక బాధ్యతగల పాలన. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి అవకాశం ఉంది. గత పాలకుల తప్పుల్ని పునరావృతం చేయకుండా, ప్రజల ఆరోగ్యాన్ని ప్రధాన కర్తవ్యంగా భావించి ముందడుగు వేస్తే, తెలంగాణలో ఆరోగ్య రంగానికి కొత్త శకం ప్రారంభమవుతుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్య సేవల విస్తరణకు క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్య సేవల అందుబాటుకు వైద్య ఆరోగ్య శాఖ కీలకపాత్ర పోషిస్తోంది. అయితే, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఈ విభాగాన్ని నిర్లక్ష్యం చేయడంతో అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు తరాల పొరపాట్లను సరిదిద్దే బాధ్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న నర్సులు, ఫార్మసిస్టులు, ఫామ్ డి డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్‌ఎంల పోస్టుల భర్తీప్రక్రియలో వచ్చే సమస్యలు, ఆలస్యాలు ప్రజారోగ్యాన్ని ప్రభావితం చేయడం గమనార్హం. ఈ రోజు ఆరోగ్య వ్యవస్థను ముందుకు నడిపించడంలో డాక్టర్లతో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాత్రను విస్మరించలేం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తున్నారు. వీరి అందుబాటులోనే గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు,వృద్ధులు ఆధారపడతారు. దీంతోపాటు, ఫార్మసిస్టులు మందుల సరఫరా నిర్వహణలో కీలకం కాగా,ల్యాబ్ టెక్నీషియన్లు పలు రకాల పరీక్షల ద్వారా డాక్టర్లకు కీలకసమాచారం అందిస్తారు. సుమారు 6,269పోస్టుల భర్తీ ప్రక్రియ,పరీక్షలు పూర్తై నెలలు గడిచినా ఫలితాల వెల్లడి లేదు. 2023లో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మెడికల్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా 6,269 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేసింది. ఇందులో ప్రధానంగా ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్, ఫార్మసిస్టు, ఏఎన్ఎం పోస్టులే కాకుండా ఇతర అనుబంధ ఉద్యోగాలూ ఉన్నాయి. పరీక్షలు నవంబరు, డిసెంబరు 2023లో జరిగినా ఫలితాలు ఇప్పటివరకు విడుదల కాకపోవడం అభ్యర్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ల్యాబ్ టెక్నీషియన్ వేలమంది నిరుద్యోగ యువత పరీక్షలు రాశి, ఒక మంచి ఉద్యోగావకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం త్వరగా ప్రక్రియను పూర్తి చేస్తుందని ఆశించిన అభ్యర్థులు, నెలలుగడుస్తున్నా ఫలితాలపై స్పష్టత లేకపోవడంతో అయోమయంలో ఉన్నారు. ఒకవైపు ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనుకుంటే, మరోవైపుఅందుకు అవసరమైన మానవ వనరులను త్వరగా అందుబాటులోకి తేవాలి. అభ్యర్థులు న్యాయపరమైన అంశాలు పోరుపడుతుంటే, ప్రభుత్వ యంత్రాంగం నిర్ణయాలు ఆలస్యంగా తీసుకోవడం మరింత సమస్యలను పెంచుతుంది. కనీసం ఇప్పుడైనా ఫలితాల ప్రక్రియపై స్పష్టమైన కాలపట్టికను విడుదల చేసి, నియామకాలను వేగంగా పూర్తి చేయాలి. ●

3-8Pg5.qxd:3-8Pg5.qxd 1/1/02 5:48 AM Page 1



# ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు



పనిమనిషిపై అత్యాచారం కేసు

### తనకు తక్కువ శిక్ష వేయాలంటూ కోర్టులో ఏడ్చేసిన రేవణ్ణ

### 14 నెలలుగా జైల్లో ఉన్న మాజీ ఎంపి

**బెంగళూరు,ఆగస్టు 2:** లైంగిక దాడి కేసులో మాజీ ఎంపీ, హెచ్‌డీ దేవేగౌడ మనుమడు ప్రజ్వల్ రేవణ్ణకు కోర్టు జైలు శిక్షఖరారు చేసింది. ఆయనకు జీవితై ఖైదు విధిస్తూ తీర్పును వెలువరించింది. ఓ తనపై అత్యాచారం చేసి బెదిరింపులకు పాల్పడినట్లు మహిళ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రజ్వల్ రేవణ్ణను ప్రత్యేక కోర్టు దోషిగా తేల్చింది. శనివారం ప్రజ్వల్ రేవణ్ణకు జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్ రేవణ్ణపై నాలుగు అత్యాచార కేసులు ఉన్నాయి. ఈ కేసులో ప్రజ్వల్ ఇప్పటికే 14 నెలలుగా జైలు జీవితం గడిపారు. మైసూర్‌లోని కెఆర్‌ఎస్ నగరకు చెందిన పని మనిషిపై అత్యాచారం కేసులో ప్రజ్వల్‌ను దోషిగా తేలుస్తూ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ తీర్పును వెలువరించారు. ప్రభుత్వం తరఫున న్యాయవాది జగదీష్ వాదనలు వినిపించారు. ప్రజ్వల్ చర్య నీచమైనది, జీవనోపాధి కోసం పని వచ్చిన బాధితురాలిపై దారుణ చర్యకు పాల్పడ్డారని, వీడియోలు చిత్రీకరించడం బాధితురాలిని మానసికంగా కూడా హింసించడమేనని,ఓ దశలో బాధితురాలు ఆత్మహత్యకు ప్రయత్నించిందని కోర్టుకు తెలిపారు. ప్రజ్వల్‌పై మరో మూడు కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వాదనలు వినిపించారు. ప్రజ్వల్ రాజకీయాల్లోకి కేవలం డబ్బు కోసమే రాలేదని, ప్రజ్వల్ ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు వీడియోలు దురదృష్టంతో లీక్ చేశారని, అతని రాజకీయ భవిష్యత్తును నాశనం చేసేందుకు ఈ చర్యకు పాల్పడ్డారంటూ వాదనలు వినిపించారు. ప్రజ్వల్ ఏడాది జైలులో ఉన్నాడని, ఈ కేసుతో అతనికి తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు.

అత్యాచారం కేసులో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు.. హాసన్ నియోజకవర్గానికి చెందిన జనతాదళ్ పార్టీ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో శిక్షను సంబంధించిన తుది తీర్పును కోర్టు నేడు వెల్లడించనుంది. ఈ నేపథ్యంలో ప్రజ్వల్ రేవణ్ణ తక్కువ శిక్ష వేయాలంటూ న్యాయమూర్తిని వేడుకుంటూ ఆయన ముందు బోరుమంటూ ఏడ్చేసినట్లు తెలిసింది. హాసన్ జిల్లాలోని హోళె నరసిపురలోని గన్నికాడ ఫామ్‌హౌస్‌లో పనిచేస్తున్న 48ఏండ్ల పనిమనిషిపై రేవణ్ణ కొవిడ్ సమయంలో 2021లో రెండుసార్లు లైంగిక దాడి చేశారు. అంతేకాక ఆ దారుణాన్ని మొబైల్ ఫోన్ లో రికార్డు చేశాడు. ఈ మేరకు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. రేవణ్ణ 2024 లోక్‌సభ ఎన్నికల్లో హాసన్ నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆయన తరఫున ప్రధాని నరేంద్రమోదీ కూడా ప్రచారం నిర్వహించారు. అదే సమయంలో మహిళలపై ప్రజ్వల్ సాగించిన లైంగిక దాడులకు సంబంధించిన వీడియోలు బయటకు రావడం, విస్తృతంగా ప్రచారం కావడం కర్ణాటకతో పాటు దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీంతో రేవణ్ణపై లైంగిక దాడి, లైంగిక వేధింపులు తదితర నాలుగు వేర్వేరు కేసులను సిట్ నమోదు చేసింది. అప్పటికే ఆయన జర్మనీకి పారిపోయారు. అనంతరం తిరిగి వచ్చిన ఆయనను గత ఏడాది మే 31న అరెస్ట్ చేయడంతో గత 14 నెలలుగా ఆయన జైలులోనే ఉన్నారు. విచారణలో ఫోరెన్సిక్ నివేదికలు కూడా ఆ వీడియోలో ఉన్నది ప్రజ్వల్ అని నిర్ధారించాయి. హాసన్ ఎంపీ సీటును నిలబెట్టుకోవడంలో విఫలమైన రేవణ్ణను తర్వాత పార్టీ నుంచి సస్పెండ్‌చేశారు. పనిమనిషిపై అత్యాచార ఘటనేకాదు, ఆయనపై అశ్లీల వీడియోల కేసులు నమోదు అయ్యాయి. హాసన్‌లోని అతని ఫామ్ హౌస్‌నుంచి 2,900 వీడియోలు ఉన్న పెన్‌డ్రైవ్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఆయనపై మూడు కేసులు నమోదయ్యాయి.

## విచారించేందుకు జైలుకు వస్తే.. దుస్తులిప్పేసి యూన్ సుక్ నిరసన



**సియోల్, ఆగస్టు 2:** అనూహ్యంగా ఎమర్జెన్సీ ప్రకటించి దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ జైలు పాలయ్యారు. ఆయనపై పలు కేసులు నమోదవగా అధికారులు దర్యాప్తు చేపట్టారు. అయితే, ఈ కేసులకు సంబంధించి విచారణకు హాజరయ్యేందుకు ఆయన నిరాకరిస్తూనే ఉన్నారు. తాజాగా ఆయనను ప్రశ్నించేందుకు అధికారులు మరోసారి జైలుకు రాగా వారి ముందు దుస్తులు విప్పేసి అర్ధనగ్నంగా నేలపై పడుకున్నారు. ఎమర్జెన్సీ వివాదంతో ఈ యేడాది ఏప్రిల్‌లో యూన్ సుక్ యోల్ అభిశంసనకు గురై పదవి నుంచి దిగిపోయిన సంగతి తెలిసిందే. అనంతరం ఆయనపై పలు అవినీతి కేసులు నమోదయ్యాయి. దీంతో గత నెల ఆయనను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన సియోల్‌లోని ఓ జైలులో ఉన్నారు. అవినీతి కేసుల్లో ఆయనను విచారించాలని కొత్త అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ ఆదేశించారు. ఈ క్రమంలోనే ప్రత్యేక అధికారుల బృందం కోర్టు నుంచి డిటెన్షన్ వారెంట్ తీసుకొని జైలుకు చేరుకుంది. విచారణకు స్వచ్ఛందంగా రాకపోతే బలవంతంగానైనా ఆయనను డిటెన్షన్ సెంటర్‌కు తీసుకెళ్లేందుకు న్యాయస్థానం నుంచి అధికారులు అనుమతి తీసుకున్నారు. అయినప్పటికీ విచారణకు హాజరయ్యేందుకు ఆయన నిరాకరించారు. అధికారులు రాగానే మాజీ అధ్యక్షుడు జైలు యూనిఫామ్ తొలిగించి అర్ధనగ్నంగా నేలపై పడుకొని నిరసన తెలిపారు. దీంతో చేసేదేంలేక,అధికారులు అక్కడినుంచి వెనుదిరిగారు.

## ఆమె ఓ మెషీన్‌గన్.. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీపై ట్రంప్ ప్రశంసలు

**వాషింగ్టన్, ఆగస్టు 2:** వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలు కురిపించారు. న్యూస్‌మాక్స్‌లో రాబ్ ఫిన్నెర్టీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ అమెరికాకు అధ్యక్షుడిగా సేవలు అందించిన అందరూ అధ్యక్షుల్లో తనకు మాత్రమే అద్భుతమైన, ఉత్తమ ప్రెస్ సెక్రటరీ ఉందని అన్నారు. కరోలిన్ లీవిట్ మెషీన్‌గన్‌లా పని చేస్తూ తన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తోందన్నారు. అందం, హుందాతనంతో ప్రజల్లో ఓ స్టార్‌గా మారిపోయిందని పేర్కొన్నారు. కరోలిన్ మాట్లాడేటప్పుడు ఆమె పెదాల కదలిక చాలా అందంగా ఉంటుందని పొడిగారు. అదే ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామాపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. 2016 ఎన్నికల్లో తాను విజయం సాధించిన తర్వాత తన పాలనను నియంత్రించేందుకు ఒబామా సన్నిహిత వర్గాలు అసత్య ప్రచారం చేశాయని మండిపడ్డారు. ఎన్నికల్లో రష్యా జోక్యం చేసుకుందంటూ తప్పుడు వాదన తెచ్చారని ఆరోపించారు. దీనికి ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు.



మరోవైపు కరోలిన్ లీవిట్ కూడా అమెరికా అధ్యక్షుడిపై ప్రశంసలు గుప్పించారు. ట్రంప్ ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన నేత అని కొనియాడారు. ఆయన భారత్-పాక్ మధ్య జరిగిన ఘర్షణసహా ప్రపంచవ్యాప్తంగా థాయ్‌లాండ్-కంబోడియా, ఇజ్రాయెల్-ఇరాన్, ఈజిప్ట్-ఇథియోపియా, రువాండా-కాంగో డిమోక్రాటిక్ రిపబ్లిక్ వంటి అనేక యుద్ధాలను ముగించారన్నారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్ హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇందుకుగాను ఆయనకు నోబెల్‌శాంతి పురస్కారాన్ని అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో కరోలిన్ లీవిట్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## అమర్‌నాథ్ యాత్రకు బ్రేక్



**జమ్ము, ఆగస్టు 2:**రుతుపవనాల ప్రభావంతో దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. జమ్ము కశ్మీర్‌లోనూ కుండపోత వర్షాలతో పలు నదులు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీనితో ఎంతో కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహిస్తున్న అమర్‌నాథ్‌యాత్రకు తాత్కాలిక బ్రేక్‌లు పడక తప్పడంలేదు. ఈ వర్షాలకు అమర్‌నాథ్ యాత్రకు మళ్లీ తాత్కాలిక బ్రేక్ పడింది. కశ్మీర్ అంతటా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అమర్‌నాథ్ యాత్రను ఆగస్టు 3 వరకూ నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కశ్మీర్ డివిజనల్ కమిషనర్ విజయ్ కుమార్ బిధురి ప్రకటించారు. పహల్గాం, బల్తాల్‌ఉంగా భక్తులను అనుమతించట్లేదని వెల్లడించారు. భారీవర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారికి నిర్వహణ అవసరంకావడంతో ఆ మార్గాన్ని మూసివేసినట్లు అధికారులు తెలిపారు.

## బాత్‌రూమ్‌లో జారిపడ్డ జార్ఖండ్ మంత్రి



**రాంచి,ఆగస్టు 2:** జార్ఖండ్ మంత్రి ఒకరు ప్రమాదవశాత్తూ బాత్రూమ్‌లో జారిపడ్డారు. దీంతో బ్రెయిన్ ఇంజురీ(మెదాడుకు గాయం) తో ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం మంత్రి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి రాందాస్ సోరెన్ శనివారం ఉదయం తన ఇంట్లోని బాత్రూమ్‌లో జారిపడ్డారు. దీంతో తలకు బలమైన గాయమైంది. కుటుంబ సభ్యులు మంత్రిని హుటాహుటిన జంషెడ్‌పూర్‌లోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. మంత్రి మెదడులో రక్తం గట్టకట్టినట్లు వైద్యులు గుర్తించారు. ఈ మేరకు ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆయన్ని ఢిల్లీ ఆస్పత్రికి తరలించినట్లు జార్ఖండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ తెలిపారు. మరోవైపు రాందాస్ సోరెన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి అర్జున్ ముండా తెలిపారు.

## ఎన్నికల్లో బూత్‌లెవల్ అధికారులకు పారితోషికం రెట్టింపు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల పారితోషికాలు, గౌరవభృతిని సవరించింది. 2015 తర్వాత ఈసీ ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల పారితోషికాలను సవరించడం ఇదే తొలిసారి. తాజా సవరణ ప్రకారం బూత్ లెవల్ అధికారుల పారితోషికాన్ని ఈసీ ఏకంగా రెండింతలు చేసింది. 2015 నుంచి ఇప్పటివరకు బూత్ లెవల్ అధికారులకు పారితోషికంగా రూ.6 వేలు ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.12 వేలు చేసింది. అదేవిధంగా ఓటర్ల జాబితాను సరిచూసినందుకు బీఎల్‌వోలకు గతంలో రూ.1000 ఇన్సెంటివ్‌గా ఇచ్చేవారు. ఇప్పుడు ఆ ఇన్సెంటివ్‌ను రూ.2వేలకు పెంచారు. ఇక బీఎల్‌వో సూపర్‌వైజర్లకు గతంలో రూ.12 వేలు పారితోషికంగా ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.18 వేలు చేశారు.

ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు గతంలో ఎలాంటి గౌరవభృతి ఇచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు ఈఆర్‌వోలకు రూ.25 వేలు, ఏఈఆర్‌వోలకు రూ.30 వేలు గౌరవభృతి ఇవ్వనున్నారు.అదేవిధంగా బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో జరిగిన ఓటర్ల జాబితా అత్యవసర సవరణ కోసం పనిచేసిన బూత్‌లెవల్ అధికారులకు కూడా ఎన్నికల సంఘం రూ.6 వేలు ప్రత్యేక ఇన్సెంటివ్‌గా ప్రకటించింది.

# 19వ పిఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోడీ



### 9.7 కోట్ల మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ

**వారణాసి,ఆగస్టు 2:** దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు ప్రధాని నరేంద్ర మోడీ శుభవార్త అందించారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా 20వ విడత ఆర్థిక సాయాన్ని శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉన్న ప్రధాని, వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో బటన్ నొక్కి నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఈ విడతలో భాగంగా సుమారు 9.7 కోట్ల మంది అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.20,500 కోట్లు జమ అయ్యాయి. రైతులకు పంట పెట్టుబడి ఖర్చుల భారాన్ని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏటా రూ.6,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు సమాన వాయిదాల్లో, అంటే ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ.2,000 చొప్పున నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. తాజా విడుదలతో అన్నదాతలకు వ్యవసాయ పనుల కోసం కీలకమైన పెట్టుబడి సాయం అంది నట్లయింది. ఈ పథకం కింద 19వ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేసింది. ఆ సమయంలో బీహార్‌లోని భాగల్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో దాదాపు 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లకు పైగా సాయాన్ని అందించింది. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 19 విడతల్లో సుమారు 11 కోట్ల మంది రైతులకు రూ.3.46 లక్షల కోట్లకు పైగా ఆర్థిక చేయూత లభించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

వారణాసి పర్యటనలో భాగంగా మోదీ దాదాపు రూ.2,200 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతోపాటు శంకుస్థాపన చేశారు. వీటిలో రోడ్లు, ఆసుపత్రులు, స్కూళ్లు సహకరకరకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు వారణాసి ప్రజల జీవితాలను మరింత మెరుగుపరుచనున్నాయి. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కూడా పెంచబోతున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రైతుల జీవితాలు, గ్రామీణ భారతాన్ని మరింత బలోపేతం చేస్తాయన్నారు. మోడీ మాట్లాడుతూ, మీరు దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు. మీ సంక్షేమం కోసం మేం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామన్నారు. రైతులకు నగదు విడుదల చేసిన సందర్భంగా మరో పథకం గురించి కూడా మోడీప్రస్తావించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన. ఈ పథకం ద్వారా పంటకు నష్టం జరిగితే బీమా సంస్థ పరిహారం ఇస్తుందని గుర్తు చేశారు. ఈ స్కీం ద్వారా ఇప్పటివరకు రైతులకు రూ.1.75 లక్షల కోట్లకు పైగా విలువైన క్లెయిమ్‌లు ఇచ్చినట్లు ప్రస్తావించారు. పంట బీమా తీసుకోని వారు వెంటనే తీసుకోవాలన్నారు.

## అణు జలాంతర్గాముల మోహరింపునకు ట్రంప్ ఆదేశం



**వాషింగ్టన్, ఆగస్టు 2:** రష్యాకు చేరువలోని సముద్రజలాల్లో రెండు అణు జలాంతర్గాములను మోహరించాలని తమ నౌకాదళాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆదేశించారు. రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రీ మెద్వదేవ్ చేస్తున్న హెచ్చరికలకు ప్రతిస్పందనగా ఈ చర్యను చేపట్టినట్లు ఆయన సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో ప్రకటించారు. 'ఒకవేళ ఆ రెచ్చగొట్టే వ్యాఖ్యల వెనుక ఏదైనా ఉద్దేశాలు ఉంటే వాటికి సన్నద్ధమయ్యేందుకు ఇలా చేశా. మాటలు ముఖ్యం. వాటివల్ల కొన్నిసార్లు అవాంఛిత పరిణామాలు తలెత్తవచ్చు. ప్రస్తుత అంశంలో ఇలాంటి జరగవని ఆశిస్తున్నా' అని తెలిపారు. ఉక్రెయిన్ అంశంలో కాల్పుల విరమణకు 10 రోజుల్లో ముందుకు రావాలని ట్రంప్ రష్యాకు హెచ్చరిక చేసిన నేపథ్యంలో మెద్వదేవ్ స్పందించారు. రష్యా వద్ద సోవియట్ హయాంనాటి అణు దాడి సామర్థ్యం ఉందన్నారు. కొత్తగా అభివృద్ధి చేసిన ఒరెష్నిక్ హైపర్‌సోనిక్ క్షిపణుల ఉత్పత్తిని ప్రారంభించామని రష్యా అధ్యక్షుడు పుతిన్ శుక్రవారం తెలిపారు. వాటిని తమ సైన్యంలో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### హాస్టల్ పైనుంచి దూకి ఐఐటి బాంబే విద్యార్థి ఆత్మహత్య



**ముంబై, ఆగస్టు 2:** మహారాష్ట్రలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటి బాంబేకు చెందిన విద్యార్థి హాస్టల్ టెర్రస్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆ సమయంలో మరో విద్యార్థి అక్కడ ఫోన్‌లో మాట్లాడుతున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఢిల్లీకి చెందిన రోహిత్ సిన్హా (26) ఐఐటి బాంబేలో చదువుతున్నాడు. మెటలర్జికల్ ఇంజినీరింగ్,మెటీరియల్స్ సైన్స్ కోర్సు నాలుగో సంవత్సరంలో ఉన్నాడు. కాగా, శనివారం తెల్లవారుజామున 2.30గంటల సమయంలో హాస్టల్ భవనం టెర్రస్ పైనుంచి రోహిత్‌సిన్హా కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడిన ఆ విద్యార్థిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. అయితే అతడు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రోహిత్ ఆత్మహత్యపై కేసు నమోదు చేశారు.అతడు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు అన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు.

### జమ్ములో మరో ఎన్‌కౌంటర్, కీలక ఉగ్రవాది హతం

**జమ్ము, ఆగస్టు 2:** జమ్మూ కశ్మీర్‌లో మన భద్రతా బలగాలు మరోసారి తమ శక్తిని చూపించాయి. కుల్గాం జిల్లాలోని అఖల్ ప్రాంతంలో జరిగిన ఒక ఎన్‌కౌంటర్‌లో మన సైన్యం ఒక కీలక ఉగ్రవాదిని హతమార్చింది. దక్షిణ కశ్మీర్‌లోని అటవీ ప్రాంతంలో కొంతమంది ఉగ్రవాదులు దాక్కున్నారనే సమాచారం అందింది. ఈ సమాచారం ఆధారంగా భారత సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కలిసి ఒక సంయుక్త ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా వారు అఖల్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చర్యలు చేపట్టారు. ఈ గాలింపు సమయంలో ఉగ్రవాదులు హఠాత్తుగా భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. మన సైనికులు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. వారు వెంటనే ప్రతిస్పందించి, ఒక ఉగ్రవాదిని హతమార్చారు. మరో ఇద్దరి నుంచి ముగ్గురు ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో దాక్కుని ఉన్నారని అనుమానం ఉంది. ఈ క్రమంలో భద్రతా దళాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి.

### మలయాళ నటుడు కళాభవన్ నవాస్ మృతి



**కొచ్చి,ఆగస్టు 2:** ప్రముఖ మలయాళ నటుడు, మిమిక్రీ కళాకారుడు కళాభవన్ నవాస్ (51) కొచ్చిలో నిన్న గుండెపోటుతో మరణించారు. 'ప్రకంబణం' అనే సినిమా షూటింగ్ నిమిత్తం చోటానికరలోని ఒక హోటల్‌లో బస చేసిన ఆయన, షూటింగ్ పూర్తయిన తర్వాత తన గదిలో అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గుండెపోటు కారణంగానే ఆయన మరణించి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మరణానికి కచ్చితమైన కారణం తెలుసుకోవడానికి నేడు కలమస్సేరి ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించనున్నారు. నిన్న సాయంత్రం 5.30 గంటలకు షూటింగ్ ముగించుకుని హోటల్‌కి వచ్చిన నవాస్, రెండు రోజుల విరామం ఉన్నందున ఇంటికి వెళ్లాలని అనుకున్నారు. అయితే, చెక్‌అవుట్ సమయానికి ఆయన గది నుంచి బయటకు రాకపోవడంతో, సిబ్బంది తలుపు తెరిచి చూడగా ఆయన స్పృహ కోల్పోయి ఉన్నారు. నవాస్ 1974లో కేరళలోని వడక్కంచెరిలో జన్మించారు. ఆయన తండ్రి అబూబక్కర్ కూడా నటుడే.

### కేరళ క్రైస్తవ నన్స్‌కు షరతులతో బెయిల్



**నయా రాయ్‌పూర్, ఆగస్టు 2:** మానవ అక్రమ రవాణాకు, బలవంతపు మత మార్పిడిలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో గత వారం ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టయిన ఇద్దరు కేరళ సన్యాసినిలకు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి చెందిన ప్రత్యేకకోర్టు షరతులతో కూడిన బెయిల్‌మం జూరు చేసింది. అందుకు ఇద్దరు సన్యాసినిలు వారి పాస్‌పోర్టులను సరెండర్ చేయాలని, ఒక్కొక్కరు రూ.50వేల చొప్పున పూచీకత్తు పెట్టాలని, ఒక్కొక్కరికి ఇద్దరు వ్యక్తుల చొప్పున ష్యూరిటీ ఇవ్వాలని కోర్టు షరతులు విధించింది. కాగా కేరళకు చెందిన ఆ ఇద్దరు సన్యాసినిలు ముగ్గురు గిరిజన బాలికలను మతమార్పిడి చేయించేందుకు ప్రయత్నించారని బజరంగ్‌దల్, హిందూ వాహిని సంఘాల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదుచేశారు. దాంతో గత నెల 25న పోలీసులు ఆ ఇద్దరు సన్యాసినులను అరెస్ట్ చేశారు. బెయిల్ కోసం సన్యాసినిలు ముందు దుర్గ్‌లోని సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. అయితే వారి బెయిల్‌పిటిషన్‌లను సెషన్స్‌కోర్టు తోసిపుచ్చింది.



## బోగస్ ఆధార్‌తో బంగ్లా నటి శాంతాపాల్ అరెస్టు

**కోల్‌కత్తా,ఆగస్టు 2:** నకిలీ పాస్‌పోర్టుతో భారత్‌లోకి వచ్చిన బంగ్లాదేశ్ నటి శాంతా పాల్(28)ని కోల్‌కత్తా డిటెక్టివ్‌పోలీసులు అరెస్టుచేసారు. అక్రమ విధానాల్లో భారతీయ ఓటరుకార్డు, ఆధార్‌కార్డులు పొందినట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. ఆమె విచారణలో చేసిన వ్యాఖ్యలు పొంతన లేకుండా ఉన్నాయని, అందుకే మళ్లీ సమగ్ర దర్యాప్తు చేస్తామని కోల్‌కత్తా పోలీసులు వివరించారు. ఈకేసులో ఆమె స్నేహితుడు సుమన్ చంద్రశీల్‌ను కూడా అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. విచారణలో ఆతడి ఎరును నటి వెల్లడించింది. అయితే దేశ సమాచారాన్ని మరే ఇతర దేశానికయినా పంపిస్తున్నదా అన్న కోణంలో కూడా దర్యాప్తుచేసారు. చూడటానికి మంచి విలాసవంతమైన జీవన శైలిలో ఉంటూ నాథూలాపాస్ వంటి కీలక ప్రాంతాల్లోకి కూడా వెళ్లింది. భారత్ చైనా సరిహద్దు, దిఘా, గ్యాంగ్‌టక్ వంటి ప్రాంతాల్లో ఆమె రీల్స్‌చేసింది. బంగ్లాదేశ్‌లోని బరిసాల్‌కు చెందిన ఆమె జాదవ్‌పూర్‌లో 2023నుంచి ఒక అద్దె అపార్టుమెంట్‌లో నివసిస్తోంది.ఆమెకు రెండు ఆధార్‌కార్డులున్నాయని చెపుతున్నారు. మొదటి ఆధార్ 2020లో ఉంటే అందులో జమ్ముకాశ్మీర్‌లోని బుర్ద్వాన్‌నుంచి తీసినట్లు చిరునామా ఉంది. మరో కార్డులో కోల్‌కత్తా అడ్రస్ ఉందని అధికారులు గుర్తించారు. ఆమె స్నేహితుడు చంద్రశీల్‌కోసం గాలింపు ప్రారంభించారు. నటి బ్యాంకు ఖాతాలను కూడా వివరాలు రాబట్టారు. బ్యాంకురుణం పొందేందుకు ఆమె బోగస్ పత్రాలుకూడా సమర్పించిందని చెపుతున్నారు. శాంతాపాల్ అనేక మోడలింగ్ పోటీల్లో కూడా పాల్గొంది. టాలివుడ్‌లో ఆమె ఒక చిత్రంలో పనిచేస్తోంది. మరో మూవీకోసం టాలివుడ్ నటుడితో సంప్రదింపులు జరుపుతున్నట్లు కూడా పోలీసులు గుర్తించారు.

## ఓటర్ల జాబితా ముసాయిదాలో నా పేరు లేదు: తేజస్వియాదవ్

### పాతనంబరుతో చెక్ చేసుకుని ఉంటారన్న ఎన్నికల సంఘం!

**పాట్నా, ఆగస్టు 2:** బీహార్‌శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా ముసాయిదాను ఎన్నికల సంఘం ప్రచురించిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. తాజాగా ఆర్జేడీ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ స్పందిస్తూ ఈ ముసాయిదా జాబితాలో తన పేరే లేదని ఆరోపించారు. పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నా ఇపిఐసి నంబరుతో ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చెక్ చేశా. ఈ ముసాయిదా జాబితాలో నా పేరు కనిపించలేదు. ఇక నేను ఎన్నికల్లో ఎలా పోటీ చేయాలి? స్వయంగా బూత్‌లెవల్ అధికారి నా వద్దకు వచ్చి ఫామ్ తీసుకెళ్లారు. అయినా నా పేరు జాబితాలో లేదు అని తేజస్వి వెల్లడించారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనంతరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి దాదాపు 20 వేల మంది నుంచి 30 వేల వరకు ఓటర్లను తొలగించారని ఆర్జేడీ నేత ఆరోపించారు. మొత్తంగా రాష్ట్రంలో దాదాపు 65 లక్షల ఓటర్లను తొలగించారని పేర్కొన్నారు. అయితే తేజస్వియాదవ్ చేసిన ఆరోపణలను కేంద్ర ఎన్నికల సంఘం ఖండించింది. ముసాయిదా జాబితాలో ఆయన పేరు ఉందని పేర్కొంది. అందుకు సంబంధించిన కాపీని కూడా విడుదల చేసింది. ఆర్జేడి నేత బహుశా తన పాత ఇపిఐసి నంబరుతో చెక్ చేసుకుని ఉంటారని, అందుకే ఆయన పేరు జాబితాలో కనిపించకపోయి ఉండవచ్చని ఇసి తెలిపింది.



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఇసి ఈ ముసాయిదా జాబితాను రూపొందించింది. జాబితా నుంచి 65 లక్షల మందిని తొలగించడంతో ఓటర్ల సంఖ్య 7.93 కోట్ల నుంచి 7.28 కోట్లకు తగ్గింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1 వరకు ఇసి గడువు కల్పించింది. బీహార్‌లో ఈ యేడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

## పిఒకెలో 15పాక్ ఉగ్రశిబిరాలు: దాయాదిదేశం కొత్త వ్యూహం

### నిఘాకంటికి చిక్కకుండా సరిహద్దుల్లో నిర్మాణం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలను మరోసారి పెంచేందుకు పాక్ భారీ వ్యూహాలు రచించిందని నిఘా వర్గాలకు సమాచారం అందింది. గత ఫిబ్రవరి నెలలో జరిగిన పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ చేబట్టిన ఆపరేషన్ సింధూర్ వల్ల పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం కావడం, పదుల సంఖ్యలో ఉగ్రవాదులు హతమవడం తెలిసిందే. ఆపరేషన్ సింధూర్‌లో పిఒకెలోని బవహల్‌పూర్‌లో గల జైషే మహమ్మద్ ప్రధాన కార్యాలయం, మురిద్కేలోని లష్కర్ ఏ తోయిబా శిక్షణా కేంద్రం సహా పలు ఉగ్రవాదసంస్థల కార్యాలయాలు, ఆయుధ కేంద్రాలు ధ్వంసమయ్యాయి. దీంతో తాత్కాలికంగా కాశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు బ్రేక్ ఇచ్చిన పాక్ తాజాగా మళ్లీ వీటిని పునరుద్దరించేందుకు నిర్ణయించింది. ఇందుకోసం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో 15ఉగ్రవాద శిబిరాలను నెలకొల్పింది. ఈ శిబిరాలు పిఒకెలో పాక్ మిలటరీ కేంద్రాలకు అతి సమీపంలో వున్నాయని నిఘా వర్గాలకు సమాచారం అందింది. చూసేందుకు ఉగ్రవాద శిబిరాలు కూడా మిలటరీ కేంద్రాలుగా భావించే విధంగా వున్నట్లు కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) కూడా నిర్ధారించింది. తాజాగా ఏర్పాటైన ఉగ్రవాద శిబిరాలు ఇదివరకు వున్న చోట కాకుండా పిఒకెలోని సైనిక స్థావరాలకు అతి సమీపంలో వున్నాయని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ శిబిరాలు భారత నిఘా వర్గాల రాడార్లకు చిక్కకుండా నూతన టెక్నాలజిని వాడి నిర్మించినట్లు తేలింది. ఇక ప్రతి శిబిరంలో 20 నుంచి 25 ఉగ్రవాదులు వుండే విధంగా జాగ్రత్త పడుతున్నారు. ఈ శిబిరాలలో లష్కర్ ఏ తోయిబా, జేషే మహమ్మద్, హిజ్‌బుల్ ముజహిద్దీన్ వంటి ఉగ్రవాద సంస్థలు కలిసికట్టుగా పనిచేస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం అందింది.



## విమానంలో చెంపదెబ్బ తిన్న ప్రయాణికుడు అదృశ్యం!

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు, మరో ప్రయాణికుడిపై భౌతిక దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో విమానంలో చెంపదెబ్బ తిన్న ప్రయాణికుడు అదృశ్యమైనట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని అతడి కుటుంబ సభ్యులు తెలిపినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. చెంపదెబ్బ తిన్న వ్యక్తి అస్సాంలోని కాచార్ జిల్లాకు చెందిన హుస్సేన్ అహ్మద్ మజుందార్‌గా అతడి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఘటన అనంతరం అతడు ఇంటికి రాలేదని, ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని తెలిపారు. హుస్సేన్ ముంబయిలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. పలుమార్లు ఇదే మార్గంలో ఇంటికి వచ్చేవాడు. ఎప్పటిలాగానే అతడి కోసం ఎయిర్‌పోర్టుకు వెళ్లాం. అయితే అతడు కనిపించలేదు. ఆ తర్వాత వైరల్ అయిన వీడియో ద్వారా గొడవ తెలిసింది. తర్వాత హుస్సేన్ ఆచూకీ కోసం ఎంత ప్రయత్నించినప్పటికీ తెలియలేదు అని హుస్సేన్ తండ్రి అబ్దుల్ మన్నన్ మజుందార్ పేర్కొన్నారు. విమానాశ్రయంలోని కేంద్రపారిశ్రామిక భద్రతాదళం అధికారులకు సమాచారం ఇచ్చామని, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

03-8Pg6exHMNWJQE.qxd OK:03-8Pg6exHMNWJQE.qxd 1/1/02 7:38 AM Page 1



# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం అజెండా: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు (నెల్లూరు), ఆగస్టు 2, ప్రభాతవార్త :** రైతులకు సహాయం భారం కాదు.. బాధ్యతగా గుర్తించిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే అని , తెలుగుదేశం పార్టీ జెండాలోనే నాగలి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పాటుపడడం తెలుగుదేశం పార్టీ సిద్దాంతమన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కోవూరు నియోజకవర్గంలో 16938 రైతులకు వారి వారి ఖాతాల్లో 11,06,94000 రూపాయలు జమ కావడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా నేడు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా తొలి విడతగా రైతుల ఖాతాల్లో 7 వేలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. అర్హతగా ఉండి అన్నదాత సుఖీభవ అందని రైతులు ఏదైనా సాంకేతిక సమస్యల కారణంగా తమ ఖాతాలో డబ్బులు జమ కాకుంటే స్థానిక నాయకులు, వ్యవసాయాధికారులతో సమన్వయం చేసుకుని రైతులకు సహాయ పడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, యంత్ర పరికరాలను అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రైతులకు 12,500 ఇస్తామని ప్రకటించి కేవలం 7500 మాత్రమే ఇచ్చిందన్నారు. గతంలో ధాన్యం అమ్మిన డబ్బులు కోసం రైతులు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని కూటమి ప్రభుత్వం వచ్చాక 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 18 ఏళ్ల తర్వాత జూలై నెలలోనే ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టు జులై నెలలోనే రెండు సార్లు నిండిపోయిందన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసి 2026 చివరికల్లా వెలిగొండ, 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. గత ప్రభుత్వంలో డ్రిప్ ఇరిగేషన్ రంగం నాల్గవ స్థానంలోకి పడిపోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ దేశంలో మొదటి స్థానంలో ముఖ్యమంత్రి నిలబెట్టారన్నారు. కౌలు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా 3826 కోట్లు పంట రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నెలలోనే మరో సూపర్ సిక్స్ హామీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుడుతున్నారన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు ఇచ్చి ఆ హామీని నెరవేరుస్తున్నారన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై రోజురోజుకూ విశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు భారీ చెక్కును అందజేశారు. అనంతరం రైతులకు శాలువా, పూలమాలలతో సత్కరించి సన్మానం చేశారు.

# దుర్గమ్మవారి సేవలో కేంద్రమంత్రి గడ్కరి



కేంద్రమంత్రి నితిన్ గడ్కరికి దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 2, ప్రభాతవార్త** దుర్గమ్మ వారిని శనివారం కేంద్రమంత్రి నితిన్‌గడ్కరి దర్శించుకున్నారు. ఆయనతో పాటు ఎంపిలు సిఎం రమేష్, టి కృష్ణ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అనగాని సత్య కుమార్ యాదవ్, బిసి జనార్ధనరెడ్డి, ఎమ్మెల్యే డా పార్ధసారధి, ఏపి బిజెపి నేత పి మాధవ్, టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్, ఇతర బిజెపి నేతలు కూడా దుర్గమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఇఓ వికె శీనా నాయక్ దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే ఉచిత ప్రసాదం పంపిణీకి రు.1,01,116లను గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన బి విశ్వనాథ శాస్త్రి, మహాలక్ష్మి దంపతులు విరాళంగా శనివారం అందించారు. వరంగల్‌కు చెందిన ఎం జయలక్ష్మి కుటుంబీకులు రు.1,01,116ల విరాళాన్ని ఆలయాధికారులకు అందించారు. దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి 13న సిఎం చంద్రబాబు శంకుస్థాపన

### హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోబసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ముహూర్తం ఖరారు చేసినట్టు ఆ సంస్థ అధినేత,ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ తెలిపారు.ఈ ఆస్పత్రి నిర్మాణానికి ఈ నెల 13న సీఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయనున్నారన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం.అనంతవరంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటించారు. బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల భూమిని ఆయన స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బాలకృష్ణ మాట్లాడుతూ భగవంత్ కేసరి సినిమాకి ఉత్తమ తెలుగు చిత్రం విభాగంలో జాతీయ అవార్డు రావడం గర్వకారణమని చెప్పారు. మహిళా సాధికారతపై బలమైన సందేశం ఇచ్చే చిత్రంగా భగవంత్ కేసరి నిలిచిందని పేర్కొన్నారు.

# నేటి నుంచి ఎన్ఎస్ యులో భాషోత్సవ జాతీయ సదస్సు

### - వర్సిటీలో 14వరకు డేస్ స్కాలర్స్ కు స్పాట్ అడ్మిషన్లు - ఈ యేడాది వర్సిటీలో ఐకేఎస్ నూతన కోర్సు ప్రారంభం - మీడియాతో విసి జీఎస్ఆర్ కృష్ణమూర్తి




**తిరుపతి విద్య ఆగస్టు 2 ప్రభాత వార్త** జాతీయ సంస్కృత వర్సిటీ,ఉత్కల పీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ప్రస్థానత్రయంలో భాషోత్సవం పేరుతో జాతీయ సదస్సు నిర్వహించనున్నట్లు వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి తెలిపారు.శనివారం వర్సిటీలో ఆయన " మీడియాతో మాట్లాడుతూ సంస్కృత విద్యాపీఠం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ జాతీయ విశ్వవిద్యాలయంగా అవతరించిందన్నారు. వర్సిటీలో ఎన్ఈపి2020 విధానాన్ని అమలు చేస్తూ పలు నూతన కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. డిగ్రీ ఆనర్స్ తో పాటు రీసెర్చ్ ఓరియెంటెడ్ ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులు నడుపుతున్నామన్నారు.అలాగే వర్సిటీలో యూజీ,పీజీ కోర్సులలో పదుల సంఖ్యలో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల 14వ తేదీ వరకు కేవలం డేస్కాలర్స్ కి స్పాట్ అడ్మిషన్లు కల్పించనున్నట్లు తెలిపారు.స్థానిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాటే ఎన్ ఎస్ యూలో ఈ ఏడాది నుంచి యూజీ, పీజీలో ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ (ఐకేఎస్) కోర్సును నూతనంగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.వర్సిటీలో నిర్మించిన శ్రీ స్వామినారాయణ సంప్రదాయ అక్షరపురుషోత్తమ మందిరాన్ని సైతం ఆదివారం జాతీయ సదస్సుకు హాజరయ్యే ప్రముఖులు ఆవిష్కరిస్తారని తెలిపారు.అలాగే సదస్సుకు వీసీలు, ఒరిస్సా గవర్నర్,ఉత్తరాఖండ్ సీఎం హాజరవుతారని చెప్పారు.అలాగే స్వామి నారాయణ సంప్రదాయ సంస్థలతో విశ్వవిద్యాలయం పరస్పర అవగాహనా ఒప్పందం చేసుకుని అమెరికా,ఇగ్లండ్, అబుదబి,నేపాల్లో ఉన్నటువంటి సంస్థలతో కలిసి విశేష పరిశోధనలు జరపనున్నట్లు తెలిపారు.

# అలిపిరి 'ఆర్చి'పై అసత్యాలు!

### - పాతరంగులున్న ఆర్చితో హాల్‌చల్



**తిరుమల,ఆగస్ట్ 2ప్రభాత వార్తప్రతి నిధి:** ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కొన్ని వందల సంవత్సరాల క్రిందట నిర్మించిన అలిపిరి ప్రధాన ప్రవేశమార్గం ఆర్చిపై భాగంలో గంధర్వులు పుష్పమాలలు చేతబట్టిన రూపంలో ఉన్నవాటిని "అన్యమతబొమ్మలు" గా ఇప్పుడు అసత్యాలు ప్రచారం జరిగింది. అసలు ఎవరూ ఊహించని రీతిలో అక్కడ ఎలాంటి మార్ఫింగ్ చేయడానికిగానీ, ఇతరులు ఎవరూ కనీసం గుర్తులు చెరిపివేయడానికి గానీ అవకాశం లేదు. 24గంటలూ నిఘా నేత్రాల పర్యవేక్షణతోబాటు విజిలెన్స్ సిబ్బంది పహారా ఉంటుంది. ఆర్చిపై భాగంలో ఈ గంధర్వుల బొమ్మలు రూపం మార్చడానికి ఇనుప నిచ్చెనలుగానీ, ఎత్తయిన బల్లలు గానీ వాడాల్సి ఉంటుంది. అలాంటిది ఏ మాత్రం నమ్మశక్యంలేని ఈ దుష్ప్రచారం సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంతో టిటిడి అధికారులు స్పందించారు. పైగా అలిపిరి ప్రవేశమార్గం ఆర్చి లేతనీలం బూడిదరంగు కలసిన రంగులతో ఉంటుంది. కానీ సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడో రెండు దశాబ్దాల క్రిందట ఉన్న లైట్‌ఆరంజ్‌రంగున్న ఆర్చిని పెట్టి అన్యమత బొమ్మలంటూ దుష్ప్రచారం చేశారు. ఇదీ కొన్నినిమిషాల్లోనే పెద్ద దుమారం రేగింది. ఇప్పుడు అలిపిరి ప్రవేశమార్గం ఆర్చి ఉన్న రంగుకు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసిన రంగుకు తేడా ఉండటంతో ఎవరో పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారనేది టిటిడి విజిలెన్స్ అధికారులు తేల్చేశారు. అలిపిరి ప్రవేశమార్గంలో ఆర్చిపై అన్యమత బొమ్మలున్నట్లు అసత్యప్రచారం చేయడం బాధాకరమని టిటిడి ఖండించింది. ఆర్చిపై భాగంలో గంధర్వులు చేతిలో పూలమాలలు ధరించిన బొమ్మలు ఉన్నాయి. సప్తగిరి తనిఖీకేంద్రానికి ముందే అలిపిరి గరుడ కూడలి దాటిన తరువాత వచ్చే ప్రధాన ప్రవేశమార్గం ఆర్చి కొన్ని వందల సంవత్సరాల క్రిందట నిర్మించింది. సనాతన హైందవ ధర్మాన్ని ప్రతిబింబించే శిల్పాల రూపంలో ఎస్వీశిల్పకళాశాల నిపుణుల సూచనలతో తీర్చిదిద్దారు. అన్యమత శిల్పాలూ చిత్రీకరించి అవాస్తవాలు ప్రచారం చేయడం విచారకరమని టిటిడి తెలిపింది. భక్తుల మనోభావాలను గాయపరిచే విధంగా అసత్యకథనాలను ప్రసారం చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది.

# రైల్లో గంజాయి చాక్లెట్లు పట్టివేత

### - ఒరిస్సా నుంచి బెంగళూరు వెళ్తున్న వ్యక్తి వద్ద నుంచి స్వాధీనం

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో** ఒడిస్సా నుండీ బెంగుళూరుకు అక్రమంగా తీసికెళ్తున్న గంజాయి చాక్లెట్లు పట్టుకుని ఒకరి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల మేరకు..జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో రైళ్లలో త్రీటౌన్ పోలీసులు, ఈగల్ సెల్, జీఆర్పీ, రైల్వే పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఉదయం గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతపురం జిల్లాలో ప్రత్యేక గంజాయి చెకింగ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్, అనంతపురం 3 టౌన్ పోలీస్, రైల్వే పోలీస్ బృందాలు సంయుక్తంగా పాల్గొన్నాయి. ఈ తనిఖీలు అనంతపురం నుండి ధర్మవరం వెళ్ళే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు (ఆరంభ సమయం ఉదయం 6:20 గంటలకి)లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే ప్రయాణికుడి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి వద్దగల గంజాయి పదార్థం కలిగిన చాక్లెట్లు రైల్వే పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు. గంజాయి వంటివి మానసిక ఆరోగ్యానికి హానికరమైనవిగా ఉండటంతో, వాటి వినియోగాన్ని, రవాణాను నిరోధించేందుకు ఈగిల్ సెల్ నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కూడా ఇలాంటి నేరాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# దేశంలోనే విశిష్ట నమూనాగా ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ

### స్నాతకోత్సవంలో ప్రభుత్వ గౌరవ సలహాదారు డా. సతీష్‌రెడ్డి



**సత్యవేడు, ఆగస్టు 2 ప్రభాతవార్త:** రిశ్రామిక కేంద్రం నడుమ ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ వంటి జాతీయ విద్యా సంస్థ ఏర్పాటు కావడం, దేశంలోనే ఓ విశిష్ట నమూనాగా డీఆర్‌డీవో మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు(ఏరోస్పేస్, డిఫెన్స్) డాక్టర్ జి.సతీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ 2025(9వ బ్యాచ్) స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మొత్తం 318 మంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.వి.కార్తీకేయన్ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గవర్నింగ్ బోర్డు సభ్యుడు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ట్రిపుల్ ఐటీ-తిరుపతి డైరెక్టర్ డాక్టర్ కె.ఎన్.సత్యనారాయణ, ఇతర సెనేట్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. సతీష్‌రెడ్డి స్నాతకోత్సవ ప్రసంగంలో ట్రిపుల్ ఐటీ-శ్రీసిటీ కోయంబత్తూరు టెక్స్‌టైల్స్ క్లస్టర్ లాంటి పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. ఇక్కడ విద్యాసంస్థ, పరిశ్రమ కలసి అభివృద్ధి చెందుతాయి. ఈ వ్యూహాత్మక ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాలని, వికసిత్ భారత్‌ను నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని, ఆవిష్కరణ, పరిశోధన, పరిశ్రమ స్థాపన దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ స్నాతకోత్సవంలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో 309 మందికి బీటెక్ పట్టాలను, 9 మందికి పీహెచ్‌డీలను ప్రదానం చేశారు. వీరిలో 18మంది రీసెర్చ్ స్కాలర్స్‌కు పట్టాలు ప్రదానం చేయగా, మరో ముగ్గురు ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులు బంగారు పతకాలను అందుకున్నారు. స్నాతకోత్సవ కార్యక్రమంలో పట్టభద్రులు తమ అధ్యాపకులను, స్నేహితులు, జూనియర్లను ఆత్మీయంగా కలసి గత స్మృతులను స్మరించుకున్నారు.

# వివిధ సమస్యలపై 7 నుంచి దశల వారి ఆందోళన

### డిగ్రీ కళాశాలల అధ్యాపకుల జెఎసి

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ సమస్యలపై దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల జేఏసీ పిలుపునిచ్చింది. ఈనెల 7న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, 11వ తేదీ నుంచి భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని, 18న విజయవాడలోని ధర్నాకు హాజరుకావాలని లెక్చరర్లను కోరింది.'ఎన్నిసార్లు అడిగినా డిగ్రీ అధ్యాపకుల బదిలీలు చేపట్టడంలేదు. గతంలో ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ నిలిపివేసినప్పుడు జీవో 42 తీసుకొచ్చిన ప్రభుత్వ లెక్చరర్ పోస్టుల్లో ఎయిడెడ్ లెక్చరర్లను నియమించింది. అనంతరం ఎయిడెడ్ కాలేజీలకు గ్రాంట్ పునరుద్ధరించినా వారిని అక్కడే కొనసాగిస్తోంది. దీనిపై ఎన్నిసార్లు ప్రభుత్వానికి మొరపెట్టుకున్నా స్పందించలేదు అని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 26 రాష్ట్రాల్లో డిగ్రీ అధ్యాపకులను అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లుగా మార్చారని, ఏపీలో ఇప్పటికీ అధ్యాపకులుగానే కొనసాగిస్తున్నారని తెలిపారు.

# వృద్ధుల నేత్ర సంరక్షణ కేంద్రం ప్రారంభం



**విజయవాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి చౌదరి క్యాంపస్ వద్ద నున్న ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాలలో కె సూర్య నారాయణమ్మ, డా కె ఎల్‌వి ప్రసాద్ పేరిట వృద్ధుల నేత్ర సంరక్షణా కేంద్రం శనివారం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కాసరనేని దమయంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఎల్‌విపిఈఐ వ్యవస్థాపక చైర్మన్ డా జీఎన్ రావు, వృద్ధుల నేత్ర సంరక్షణా కేంద్రం నెట్వర్క్ ఇన్చార్జ్ డా అవినాష్ పతంగి ఇతర ప్రముకులు హాజరయ్యారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల విజయవాడ క్యాంపస్ హెడ్ డా అనసువా కపూర్ మాట్లాడుతూ ఈ వృద్ధుల కేంద్రం విశాఖపట్నలోని సంధ్యా మెరైన్స్ సామాజిక సేవా బాధ్యత ప్రేరణగా అందిస్తున్న మద్దతుతో సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబం సంధ్యా మెరైన్స్ లిమిటెడ్ యాజమాని ఆనంద కుమార కొండ్రగుంట, వారి తండ్రి డా కెవి ప్రసాద్ లు పాల్గొన్నారు.

### విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే ట్రూ యా ప్ పేరుతో మరో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపారు

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**విజయవాడ.ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:**విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదంటూనే ట్రూ అప్ పేరుతో మరో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు దారుణమన్నారు. తక్షణం దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ట్రూ అప్ ఇంధన సర్దుబాటు ఛార్జీల విధానం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు వద్దని ఈ నెల 5న ప్రజావేదిక ఆధ్వర్యాన జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసిందని తెలిపాఉ. 2019- 20 నుంచి 2023- 24 సంవత్సరాలకు సంబంధించి విద్యుత్ రిటైల్ వ్యాపార లోటు రూ.12,771 కోట్లు ట్రూ అప్ భారం వేయడానికి విద్యుత్ పంపిణీ సంస్థలు నియంత్రణ మండలికి ప్రతిపాదనలు పంపి బహిరంగ ప్రకటన చేశాయని తెలిపారు. రాష్ట్రప్రభుత్వానికి తెలియకుండా ఇది జరగదని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఛార్జీల పెంపుదలను నిలిపేయాలని కోరారు. గత 36 నెలల నుంచి 2014- 19 కాలానికి సంబంధించి రూ.3 వేల కోట్లు ట్రూఅప్ వసూలు చేశారని వివరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 2022- 23, 2023-24 సంవత్సర కాలానికి రూ.15,485 కోట్లు సర్దుబాటు ఛార్జీల భారం మోపారని పేర్కొన్నారు. అదీగాక 2024- 25 సంవత్సరానికి ప్రతినెలా యూనిట్‌కు 40 పైసలు చొప్పున ఒక్క సంవత్సరం లోనే రూ.2,787 కోట్లు వసూలు చేశారని వివరించారు. స్మార్ట్‌మీటర్ల వల్ల అదనపు భారాలు సిద్ధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం వేసిన విధంగా విద్యుత్ భారాలు వేయబోమని, తగ్గిస్తామని కూటమి పార్టీలు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాయని పేర్కొన్నారు. కూటమి సర్కార్ మాట తప్పి భారాలు మోపిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ఇటీవల రూ.449 కోట్లు ట్రూడౌన్ ద్వారా ఛార్జీలు తగ్గిస్తామని ప్రచారం చేశారు. మూడు డిస్కంల పరిధిలో సగటున మిగులు ఉందని కూడా చూపెట్టారు.

# ఉమ్మడి పాలమూరులో 8 మంది పంచాయతీ సెక్రెటరీల సస్పెన్షన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఎనిమిది మంది పంచాయతీ సెక్రెటరీలు సస్పెన్షన్‌కు గురయ్యారు. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి జిల్లా పరిధిలో పనిచేస్తున్న పంచాయతీ సెక్రటరీలు విధులకు హాజరయ్యే సమయానికి ఇష్టానుసారంగా వ్యవహరించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పంచాయతీ సెక్రటరీలను సస్పెన్షన్ చేసినట్లు జిల్లా అధికారి రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పలుమార్లు ఫేక్ అటెండెన్స్ చేయొద్దని ఫిజికల్‌గా ఉండి ఫొటో అప్లోడ్ చేయాలని ఎన్నోసార్లు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో ఉన్నటువంటి యాప్ పాత పద్ధతి ప్రకారంగానే ఫోటో క్యాప్చరింగ్ చేసి అప్లోడ్ చేస్తున్నారని అలా చేయొద్దని కొత్తగా వచ్చిన యాప్‌లో ఫేక్ అటెండెన్స్ చేసినట్లయితే తెలిసిపోతుందని పలుమార్లు హెచ్చరించిన జిపి సెక్రెటరీ మానకపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో శనివారం ఏదుల మండలం రేకులపల్లి తండా, గోపాల్పేట్ మండలం ఏదుట్ల గ్రామం, పానగల్ మండలంలోని షాగాపూర్ తాండ, పెబ్బేరు మండలంలోని కొత్త సూగురు గ్రామపంచాయతీ. మదనాపూర్ మండలంలోని గోవన్ పేట్, అమరచింత మండలంలోని నందిమల్ల జిపి సెక్రటరీతో కలిపి ఆరుగురిపై సస్పెన్షన్ వేటు పడినట్లు డిపిఓ తెలిపారు. అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తెలిపారు.

# శ్రీకాళహస్తి రోడ్డును జాతీయ రహదారిగా గుర్తించండి:

### కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి



కేంద్ర మంత్రికి కలంకారి కళాఖండాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

**శ్రీకాళహస్తి,ఆగస్టు 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక చింతనతో పాటు కళల్లో కూడా రాణిస్తుందని ఇందుకు నిదర్శనం 'కలంకారి కళ' అని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ కేంద్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కారికి వివరించారు. శనివారం కేంద్ర మంత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కలసి వినతి పత్రం అందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రోజు రోజుకు ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు.ఈ ఆలయానికి నిత్యం తమిళనాడు నుంచి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందన్నారు.అంతేకాక చెన్నై విశాఖ కారిడార్ వెళుతుందని అయితే తడ-శ్రీకాళహస్తి మధ్య సింగిల్ రోడ్డు ఉండటంతో ప్రయాణం ఇబ్బందిగా మారిందని మంత్రికి వివరించారు. ఈ మార్గాన్ని ఆరు లేన్ల నిర్మాణంతో పాటు జాతీయ రహదారిగా మార్చాలని అభ్యర్థించారు. కాగా నాయుడుపేట-రేణిగుంట ఆరు లేన్లు చేయటంతో తిరుపతి-శ్రీకాళహస్తి రాకపోకలకు అంతరాయంగా ఉందని కాబట్టి తిరుపతి-రేణిగుంట-శ్రీకాళహస్తి మధ్య ప్రత్యేక రోడ్డును మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని అభ్యర్థిస్తూ వినతి పత్రాన్ని అందించారు. శ్రీకాళహస్తిలో హస్తకళలకు నిలయమని ఇక్కడి కలంకారి కళకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని ఎంఎల్ఏ మంత్రికి వివరించారు. కాబట్టి ఇక్కడి కలంకారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుటకు మంత్రిని కోరారు.ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. కలంకారి కళ ప్రచారానికి పార్లమెంటు సమావేశాల్లో మహిళా ఎంపిలు కలంకారి చీరలు, మగ ఎంపిలు కలంకారి కండువాలను ధరించి హాజరైతే ప్రచారం ఉంటుందని మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా కలంకారి కళాఖండాన్ని మంత్రికి సమర్పించారు.

# మంచి పుస్తకంతో మార్పు సహజం

### - విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి



**విజయవాడ, ఆగస్టు2, ప్రభాత వార్తప్రతినిధి:** మంచి పుస్తకంతో మార్పు సహజంగా వస్తుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం విజయవాడ కొత్తపేట కెబిఎన్ కళాశాల లైబ్రరీ రీడింగ్ హాలులో యేమినేని వెంకటరమణ రచించిన రమణీయం పుస్తకావిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంచి పుస్తకాలు జీవితాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయన్నారు. చిరిగిన చొక్కా అయినా వేసుకో మంచి పుస్తకం కొని చదువు అని విజ్ఞులన్నారన్నారు.పుస్తకం చేతిలో ఉంటే ఎంతో ఉపశమనం అన్నారు.అయితే ఇటీవల వస్తున్నకొన్ని పుస్తకాలు చదవడం వల్ల భావోద్రేకాలు కలుగుతాయని, అలాంటి పుస్తకాల జోలికి యువత వెళ్ళకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. ఎస్ కె పి వి వి విద్యాసంస్థల ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి. నారాయణరావు పుస్తకాన్ని సమీక్షిస్తూ అర్థపర్థం లేని రచనలు విస్తృతంగా వస్తున్న నేటి తరుణంలో రమణ రాసినరమణీయం పుస్తకంలో అర్థం పరమార్థం వున్నాయన్నారు. ఇందులోని రచనలన్నీ సమకాలీన సమస్యలపై ఎక్కుపెట్టిన బాణాలేనన్నారు. అందుకే ఈ రచయితను సామాజిక రచయితగా నేను ప్రకటిస్తున్నానన్నారు. కెబిఎన్ కళాశాల కార్యదర్శి తూనుగుంట్ల శ్రీనివాసు జ్యోతి ప్రజ్వలన చేసిన ఈ సభకు సుప్రసిద్ధ రచయిత డా. యం. ప్రభాకర్ అధ్యక్షత వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, వ్యాపారవేత్తలు చెవులు ఆంజనేయులు, చింతలపూడి సత్యనారాయణ, గౌతమ్ విద్యాసంస్థల అధినేత ఎన్.సూర్యారావు పాల్గొన్నారు. శ్రీదేవీ కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతులు కరుమారి దాసు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, ఆకుల శ్రీనివాస్, వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సింగరేణి బొగ్గుగనుల్లో గోడ కూలి కార్మికుడి మృతి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** సింగరేణి బొగ్గుగనుల్లో తీవ్ర విషాదం జరిగింది. సైడ్ గోడ కూలి ఓ కార్మికుడు మృతి చెందాడు. శుక్రవారం రాత్రి జరిగిన ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోల్‌మైనింగ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాచపల్లి శ్రవణ్ కుమార్ (32) మందమర్రి సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిలో సెకండ్ షిఫ్ట్‌లో సైడ్ గోడ కూలిపోయి బొగ్గుపెల్లలు పడడంతో కుప్పకూలిపోయాడు. తోటి కార్మికులు అప్రమత్తమై రామకృష్ణాపురంలోని ఆస్పత్రికి తరలించగా... అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు.అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, శ్రవణ్ మృతి చెందాడని పలు యూనియన్లు మండిపడ్డాయి.

# ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కుల పరిరక్షణ - నిందితులకు కఠిన శిక్షల విధింపు

### డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు




సమీక్షా సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు

**విజయవాడ,ఆగస్టు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీ బాధితుల హక్కుల పరిరక్షణ - నిందితులకు కఠిన శిక్షల విధింపులో ప్రాసిక్యూషన్ కీలక భూమిక పోషించాలని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు అన్నారు.ఆయన నేతృత్వంలో రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో, 2025 జనవరి నుండి జూన్ నెలల వరకూ ఎస్సీ, ఎస్టీ (అణచివేత అరికట్టే) ప్రత్యేక న్యాయస్థానాల్లో పెండింగ్ ఉన్న కేసులపై రాష్ట్రస్థాయిలో సమీక్షా సమావేశం శనివారం డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు.బాధితులకు ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ,"ప్రతి కేసులో బాధితునికి గౌరవనీయమైన న్యాయం కల్పించడం, నిందితుడికి చట్టపరంగా గట్టి శిక్ష విధించడం ద్వారా సమాజానికి స్పష్టమైన హెచ్చరిక ఇవ్వడం ప్రాసిక్యూషన్ విభాగం యొక్క ప్రాధాన్యమైన బాధ్యత" అని స్పష్టంగా తెలిపారు.


# గాజువాకలో అట్టహాసంగా ప్రారంభమైన అన్నదాత - సుఖీభవ




**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 2, ప్రభాతవార్త**

గాజువాక తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం అన్నదాత సుఖీభవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, డిప్యూటీ మేయర్ నల్లి గోవింద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, స్థానిక కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు. ఇన్చార్జి మంత్రి 8వ పేజీలో

# అన్నదాత సుఖీభవ చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, ఆగస్ట్ 2, ప్రభాతవార్త**

మాకవరపాలెం మండల రెవెన్యూ కార్యాలయంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల లబ్ధిదారులకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్పీకర్ మాట్లాడుతూ "కాలానుగుణంగా నూతన టెక్నాలజీని వినియోగించి వ్యవసాయం చేయడం ద్వారా రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చు" అని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతులపై చూపుతున్న కట్టుబాటును గుర్తుచేస్తూ, "ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో నేరుగా నిధులు జమయ్యేలా చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు. గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న రూ.13,000 కోట్లు రైతులకు చెల్లించని విషయాన్ని ప్రస్తావిస్తూ, అదే మొత్తాన్ని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విడుదల చేశామని స్పష్టం చేశారు. తాజాగా కొనుగోలు చేసిన ధాన్యం చెల్లింపులు కూడా వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ రోజు అన్నదాత సుఖీభవ రాష్ట్ర వ్యాప్తంగా 46.85 లక్షల మంది రైతులకు రూ.3,174 కోట్లు జమ కానున్నాయని వెల్లడించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.2,343 కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ.831 కోట్లు మంజూరు చేస్తుందని వివరించారు. అనకాపల్లి జిల్లాలో 2.31 లక్షల మంది రైతులకు రూ.161.70 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. కాగా నియోజకవర్గంలో లబ్ది పొందిన రైతుల వివరాలను ఆయన వెల్లడించారు. మాకవరపాలెం మండలంలో 10,596 మంది రైతులకు రూ.7 కోట్లు, నర్సీపట్నం మండలంలో 8,117 మందికి 8వ పేజీలో

# ఏపీలోనే రైతుకు అత్యధిక సాయం

## జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా


8లో

# అదనపు లోడు క్రమబద్ధీకరణకు గడువు పొడిగింపు

**ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి -గడువు డిసెంబరు 31 వరకు -ఫీజులో 50 శాతం రాయితీ**

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగష్టు 2, ప్రభాతవార్త**

అదనపు లోడు క్రమబద్ధీకరణకు గడువును డిసెంబర్ 31 వరకు పొడిగించినట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. గడువులోగా అదనపు లోడును క్రమబద్ధీకరించుకొనే వినియోగదారులకు ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి జూన్ 30వరకు క్రమబద్ధీ కరణకు అవకాశం కల్పించామని, వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు గడువును ఏపీఈఆర్సీ ఆదేశాల మేరకు ఈ ఏడాది చివరి వరకు పొడిగిస్తూ మరో మారు వెసులుబాటు కల్పిస్తున్నట్లు వివరించారు. తాము వినియోగిస్తున్న అదనపు విద్యుత్ లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకొని రాయితీని పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహ వినియోగదారులకు సీఎండి విజ్ఞప్తి చేసారు. అడిషనల్ లోడు క్రమబద్ధీకరణ ఉపయోగాలు, రాయితీ ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలు తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, పార్వతీపురం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏఎస్ఆర్ పాడేరు, తూర్పుగోదావరి, కాకినాడ, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు సర్కిళ్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులకు సూచించారు.



## వీఎంఆర్‌డీఏ డెక్‌లో ప్రారంభం కానున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కార్యాలయం : ఎంపీ శ్రీభరత్



# అమర్... బహిరంగ చర్చకు సిద్ధమా ?

**వీఎంఆర్డీయే చైర్మన్ ప్రణవ్ గోపాల్ సవాల్**




**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 2, ప్రభాతవార్త**

మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ సవాల్‌ని స్వీకరిస్తున్నానని, ఆగస్టు 9న ఉదయం10 గంటలకు రుషికొండ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమని, నువ్వు సిద్ధమా గుడివాడ అమర్నాథ్‌కు వీఎంఆర్డీయే చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ సవాల్ విసిరారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గుడివాడ అమర్నాథ్ సర్పంచ్‌కి ఎక్కువ వార్డు మెంబర్‌కు తక్కువ అని ఎద్దేవా చేశారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకి పరిశ్రమలకి తేడా తెలియని అమర్నాథ్‌ను జగన్ రెడ్డి పరిశ్రమల శాఖ మంత్రిగా నియమించాడం హాస్యాస్పదమని అన్నారు. ఉర్సా కంపెనీకి రూ.99 పైసలకే భూమినిచ్చినట్లు నిరూపిస్తే విశాఖ వీఎంఆర్డీయే చైర్మన్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. ఉత్తరాంధ్ర ద్రోహులుగా గుడివాడ అమర్నాథ్ జగన్ రెడ్డిని మించిపోతాడని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్టానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు విస్తృతంగా పర్యటనలు చేస్తూ ప్రయత్నం చేస్తుంటే, కోడిగుడ్డు మంత్రిగా పేరొందిన నాటి ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధారాలు లేని విమర్శలు చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఆగస్టు 9న రుషికొండ వేదికగా కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో జరిగిన అభివృద్ధిపై, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులపై చర్చకు సిద్ధమనీ, అలానే గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఉత్తరాంధ్రకి మీరు చేసిన అభివృద్ధి, తీసుకొచ్చిన పెట్టుబడులు, కల్పించిన ఉపాధి, అలానే గ్లోబల్ సమ్మిట్, ధావోఎస్‌కి వెళ్లిన మీరు తీసుకువచ్చిన పెట్టుబడులు గురించి చర్చ పెడదామని పేర్కొన్నారు. ఈ చర్చకు వైస్సార్సీపీ నేతలు సిద్దమా అని ప్రశ్నించారు. అమరావతికి సమాంతరంగా విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తుంటే, వైఎస్ఆర్సీపీ నేతలు మాత్రం ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే విశాఖకు అనేక సంస్థలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటం జరుగుతోందని, తద్వారా అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పన జరుగుతుందని పేర్కొన్నారు. పాస్ట్ ఫుడ్ సెంటర్‌కి పరిశ్రమకు తేడా తెలియని మంత్రిగా చేసిన అమర్ నాథ్ కూడా పెట్టుబడులు, పరిశ్రమల కోసం మాట్లాడుతుంటే, హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఇకనైనా వైకాపా నేతలు రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వారికి తగిన బుద్ధి చెప్పటం జరుగుతోందని హెచ్చరించారు.

# వేములపూడిలో నిరుద్యోగ యువతికి ఉపాధి

**ఎగ్ కార్ట్ పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**


8లో

# చైనా స్కామ్ కంపెనీలకు నిరుద్యోగ యువత

**రెండు కేసుల్లో ఇద్దరిని అరెస్ట్ చేసిన ఫైబర్ క్రైమ్ పోలీసులు**

# స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది

8లో

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

# విశాఖ కలుషిత ఆహార నగరంగా మారింది..

**నిల్వ ఉంచిన బ్రెడ్లు... కాలం చెల్లిన బన్స్ -ఐస్ క్రీమ్‌లలో స్లో పాయిజన్ ఎక్కించే రసాయనాలు -విశాఖలో పలు బేకరీలపై ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడుల తనిఖీలు -39 ఆహార నమూనాల సేకరణ... 27 కేసులు నమోదు.. -పరిశుభ్రత పాటించని 10 దుకాణాలకు నోటీసులు జారీ -ఫుడ్ సేఫ్టీ లేబుల్స్ అతిక్రమించిన 16 షాపుల మీద కేసు నమోదు**


8లో

## గాజువాకలో అట్టహాసంగా..

7వ తరువాయి ..

బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ పీఎం కిసాన్ కార్యక్రమాన్ని వారణాసి నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తుండగా, రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా దర్శి నుంచి వర్చువల్‌గా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహిస్తున్నారని తెలిపారు. పై రెండు కార్యక్రమాలను వర్చువల్ మోడ్‌లో గాజువాక తహశీల్దారు కార్యాలయం నుంచి ఇన్చార్జి మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అధికారులు, రైతులు వీక్షించారు.

## అన్నదాత సుఖీభవ చెక్కులు పంపిణీ

7వ తరువాయి ..

రూ.5 కోట్లు, మాకవరపాలెంలో 8,957 మందికి రూ.6 కోట్లు వెరశి మొత్తం నియోజకవర్గం 34,000 మంది రైతులకు ఏటా రూ.68 కోట్లు, ఒక్క విడతగా రూ.24 కోట్లు చెల్లించడం జరిగిందని అన్నారు. ఇది కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న రైతు సంక్షేమ చర్యలకు నిదర్శనమని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు తీరుపై వివరంగా మాట్లాడుతూ, "ఈ పథకం ద్వారా ఒక్కొక్క రైతుకు రూ.20,000 లబ్ధి కలుగుతుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14,000, కేంద్ర ప్రభుత్వం రూ.6,000 అందిస్తుంది. మూడు విడతలుగా ఈ నిధులు రైతుల ఖాతాల్లోకి జమ అవుతాయి," అని వివరించారు. తాండవ చైర్మన్ కరక సత్య నారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్య చంద్ర, సర్పంచ్ అల్లంపల్లి శిరీష, నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ, తహసీల్దారు, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు ఆర్.వై.పాత్రుడు, సర్పంచ్ అల్లు నాయుడు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేములపూడిలో నిరుద్యోగ యువతికి ఉపాధి

నర్సీపట్నం, ఆగస్ట్ 2, ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు నారికణపు భారతికి నర్సీపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.50,000 విలువైన ఎగ్ కార్ట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన సతీమణి, నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి లబ్ధిదారుడికి స్వయంగా కార్ట్‌ను అందచేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ప్రత్యేక పథకం ద్వారా నిరుద్యోగ యువతికి ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. పౌష్టికాహారంగా గుడ్డు వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు, ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. పూర్తి స్థాయిలో ఉచితంగా అందించబడిన ఈ కార్ట్‌కు లబ్ధిదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుకల రమణమ్మ, వేములపూడి ఎంపీటీసీ రాంప్రసాద్, మండల టీడీపీ నాయకులు శ్రీరంగస్వామి, నియోజకవర్గ జనసేన అధ్యక్షులు సూర్యచంద్ర, మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ, ఏపీఎం (వెలుగు) అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వీఎంఆర్‌డీఏ డెక్‌లో ప్రారంభం కానున్న ..

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 2, ప్రభాతవార్త

విశాఖలో సౌత్ కోస్ట్ రైల్వే జోనల్ కార్యాలయం స్థాపనకు కీలక అడుగు పడింది. త్వరలోగా ఈ కార్యాలయం వీఎంఆర్‌డీఏ డెక్ భవనంలో పని ప్రారంభించనున్నట్టు విశాఖ ఎంపీ శ్రీభరత్ మతుకుమిల్లి తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "వీఎంఆర్‌డీఏ డెక్ భవనంలోని 6వ మరియు 7వ అంతస్తుల్లోని సుమారు 41,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కార్యాలయం ఏర్పాటవుతుంది," అని తెలిపారు. ఈ కార్యాలయం ఏర్పాటుతో ప్రాంతీయంగా రైలు కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి గణనీయంగా మెరుగవుతాయని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయానికి సమీపంలోనే ఈ కొత్త కార్యాలయం ఉండడం వల్ల, పరిపాలనా సమన్వయం మెరుగవుతుందని తెలిపారు. ఈ నిర్ణయానికి దోహదపడిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ఎంపీ శ్రీభరత్ కృతజ్ఞతలు తెలిపారు. సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను సమర్థవంతంగా అమలు చేసి, విశాఖపట్నం సహా పక్క జిల్లాల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖ కలుషిత ఆహార నగరంగా ..

**తినే తిండి దగ్గర నుంచి, మహిళలు, గర్భిణీలు తినే -ఆహారాన్ని కల్తీ చేసి అమ్ముతున్నట్లు గుర్తించారు. వారం -రోజుల నిల్వ ఉంచిన ఫుడ్, కాలం చెల్లిన ఆహార పదార్థాలు -కుళ్ళిపోయిన మాంసపు పదార్థాలతో వంటకాలు ప్రిపేర్ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారుల జాయింట్ ఆపరేషన్లో భాగంగా విస్తుపోయే నిజాలు బయట పడుతున్నాయి. నగరంలోని అనేక హోటళ్లు, రెస్టారెంట్లో మహా దారుణాలు వెలుగు చూడగా తాజాగా శనివారం విశాఖలోని పలు బేకరీలపై ఆహార తనికి విభాగా అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిల్వ ఉంచిన బ్రెడ్లు, కాలం చెల్లిన బన్లు,ఐస్ క్రీమ్‌లలో స్లో పాయిజన్ ఎక్కించే రసాయనాలను గుర్తించారు..**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నంలో పలు స్వీట్స్ షాప్స్, బేకరీ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మెరుపు దాడులు చేశారు. శుక్రవారం రెస్టారెంట్లపై మెరుపు దాడులు చేసిన అధికారులు.. శనివారం ఏకకాలంలో ఏపీ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ వీర పాండ్యన్ ఆదేశాల మేరకు స్టేట్ ఫుడ్ సేఫ్టీ జాయింట్ డైరెక్టర్ రామచంద్రరావు నేతృత్వంలో 20 బృందాలు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు 40 బేకరీలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు 39 వివిధ ఆహార పదార్ద నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించారు. ఎనాలసిస్ నిమిత్తం స్టేట్ ఫుడ్ లేబోరేటరీకి పంపించారు. పరి శుభ్రత పాటించని పలు స్వీట్స్, బేకరీ దుకాణాలకు ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం నోటీసులు జారీ చేశారు. నిల్వ ఉంచిన పాడైపోయిన ఆహార పదార్థాలను గుర్తించి 27 కేసులను నమోదు చేశారు. 39 ఆహార పథార్థ శాంపిల్స్‌ను పరీక్షల అనంతరం, ఫుడ్ ఎనలిస్ట్ రిపోర్టు ఆధారముగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పరిశుభ్రత పాటించని 10 దుకాణాలకు ఇంప్రూవ్ మెంట్ నోటీసులను జారీ చేశారు..అలాగే ఫుడ్ సేఫ్టీ లేబుల్స్ పాటించని 17 దుకాణాలపై కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో అపరిశుభ్రమైన వంటశాలలు, స్టోర్‌రూమ్‌లు, అపరిశుభ్రమైన పాత్రలు, కేక్‌లలో సింథటిక్ రంగులను అధికంగా ఉపయోగించడం, గడువు ముగిసిన వస్తువులు మరియు గడువు, తయారీ తేదీలు లేకపోవడం వంటి వాటిని బృందాలు కనుగొన్నాయని ఆహార తనిఖీ విభాగ అధికారులు తెలిపారు. ఈ దాడులలో వివిధ జిల్లాల నుండి వచ్చిన ఫుడ్ సేఫ్టీ అధికారులు, సహాయ ఆహార నియంత్రణ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు.

## ఏపీలోనే రైతుకు ..

పద్మనాభం, ఆగస్టు 2, ప్రభాతవార్త

దేశంలో రైతులకు అత్యధిక సాయాన్ని అందించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో 46.85 లక్షల మంది రైతులకు మొదటి విడత పెట్టుబడి సాయం కింద రూ.3,174 కోట్లు ఖాతాల్లో జమ చేశామన్నారు. భీమిలి నియోజకవర్గంలోని ఇనాం గ్రామాల్లో రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్ములు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. విశాఖ జిల్లాలో 18 వేల మంది రైతులకు ఈ - కేవైసీ పూర్తయిన తర్వాత ఈనెల 15వ తేదీన పాస్ బుక్‌లను అందజేయనున్నట్టు చెప్పారు. రైతుల పంటల బీమా సొమ్ము జగన్మోహన్ రెడ్డి ఎగవేశారని విమర్శించారు. విశాఖ అభివృద్ధిపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గంలో రానున్న ఐటీ, టూరిజం పరిశ్రమల ద్వారా వేల మంది యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 15 వేల మంది రైతులకు రూ.10 కోట్ల మొదటి విడత పెట్టుబడి సాయాన్ని అందించామని తెలియజేశారు. భారతదేశంలో రైతు అప్పుల్లో పుట్టి.. పెరిగి.. చనిపోతాడనే నానుడి మార్చు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు అండగా నిలబడుతున్నాయన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు ప్రభుత్వం అందించేది సాయం కాదని, బాధ్యతని చెప్పారు. నియోజకవర్గంలోని ఏడు ఇనాం గ్రామాల్లో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించేలా చూస్తామన్నారు. మంత్రి, ఎమ్మెల్యేలు ఎడ్ల బళ్లపై గ్రామంలో తిరిగారు. రూ.1.10 కోట్లతో పాండ్రంగి నుంచి సంగివలస మధ్య ప్రతిపాదించిన రోడ్డుకు శంకుస్థాపన చేశారు. వ్యవసాయ డ్రోన్ ను మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, గంటా శ్రీనివాసరావు ఆ శాఖ అధికారులకు అందజేశారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పాండ్రంగి గ్రామంలో ఇంటింటికి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెళ్లి ప్రజల్ని కలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఓ కె.సంగీత్ మాధుర్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, నందీశ్వరరావు, కురుమిన లీలావతి, గాడు వెంకటప్పుడు, డి.ఎ.ఎన్. రాజు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి.నాయుడు, పి.వి. నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, లొడగల అప్పారావు, కాళ్ల సత్యనారాయణ, పాండ్రంగి అప్పలరాజు, గండ్రెడ్డి సోమినాయుడు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, గరే గుర్నాథ్, నాగోతి సత్యనారాయణ, మాన్యాల సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది

### - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం ఆగస్టు 2 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శనివారం తెలిపారు. స్థాయి సంఘం ఎన్నికల పోటీలకు 21 నామినేషన్‌లు దాఖలయ్యాయని, ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసహరణ గడువు ఉన్నందున కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్ తన నామినేషన్‌ను ఉపసంహరించు కున్నందున ఎన్నికల బరిలో 20 మంది సభ్యులు పోటీలో ఉన్నట్లు కమిషనర్ తెలిపారు. ఆగస్టు 6న స్థాయి సంఘం ఎన్నికలు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలను ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

## చైనా స్కామ్ కంపెనీలకు నిరుద్యోగ యువత

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




తక్కువ చదివినా విదేశాల్లో భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ మభ్యపెట్టి నిరుద్యోగ యువకులను కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్, లాఓస్ లలోని చైనా స్కామ్ కంపెనీలకు తరలిస్తున్న విశాఖ ఏజెంట్లు ఇది వరకే అరెస్టయ్యారు. తాజాగా, కంబోడియాలో స్కామ్ కంపెనీలో పనిచేస్తున్న ఇండియా విశాఖపట్నంకు చెందిన ఇద్దరు అక్కడే ఉంటూ, ఇక్కడి వారి సహాయంతో, కొంతమందిని అక్కడికి పంపించమనగా, పంపించిన ఇద్దరు వ్యక్తులని రెండు కేసులో సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాల్లోకి వెళితే విశాఖపట్నం జిల్లాకు చెందిన నవీన్ అనే వ్యక్తికి, ఆకుల రాజశేఖర్ అలియాస్ రాయ్, నాగేంద్ర అనే వాళ్ళతో పరిచయం ఉంది , వాళ్ళ కంబోడియాలో చైనా ఆధారిత స్కామ్ జాబ్ కంపెనీలో పనిచేస్తూ భారతీయులను మోసం చేయడం తన ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారు, ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా, చైనా కంపెనీలు అందించిన వివిధ స్క్రిప్టుల ఆధారంగా భారతీయులను నమ్మించి మోసగించేందుకు కంపెనీలో పనిచేస్తునారు. అంతేకాకుండా, భారతదేశంలో ఎవరికైన విదేశాలకి వెళ్ళాలని వుంటే వారికి మాయ మాటలు చెప్పి అక్కడికి రప్పించడం, వచ్చిన వారిని అక్కడ ఉన్న చైనా ఆధారిత స్కామ్ జాబ్ కంపెనీలకు రెండు లక్షలకు అమ్మడం యువకులకు ట్రైనింగ్ ఇచ్చి, అక్కడి స్కామ్ కంపెనీలలో ఎలా మోసం చేయాలో నేర్పించడం వాళ్ళు పనిగా మార్చుకున్నారు అందుకోసం ఇండియాలో తనకు పరిచియం ఉన్న వాళ్ళకు ఎవరికైన విదేశాలకి వెళ్ళాలని వుంటే కంబోడియాలో మంచి జాబ్స్ ఉన్నాయి. డేటా ఎంట్రీ ఉద్యోగం భారీ జీతం అని చెప్పి, రప్పించి అక్కడ చైనా ఆధారిత స్కామ్ జాబ్ కంపెనీలకు అప్పజెప్పడం జరుగుతుంది. ఇటీవల విశాఖపట్నం నుంచి ఒక ఇద్దరు యువకులు వెళ్ళి అక్కడ మోసపోయి తిరిగి చైనా ఆధారిత స్కామ్ కంపెనీకి డబ్బులు కట్టి విశాఖపట్నంకు తిరిగి రావడం జరిగింది వారిచ్చిన కంప్లైంట్ ఆధారంగా నవీన్ ద్వారా కంబోడియా వెళ్ళారని దర్యాప్తులో తేలడంతో అరెస్ట్ చేయడం జరిగింది, అలానే నాగేంద్ర మరియు రాయ్ అలియాస్ ఆకుల రాజశేఖర్ కోసం ఎల్ఓసి (లుక్ అవుట్ సర్క్యులర్) జారి చేయడం జరుగుతుందనీ పోలీసులు తెలిపారు. అదే విధంగా మరో కేసులో విశాఖపట్నం జిల్లాకు చెందిన మొహమ్మద్ అల్తాఫ్ అలీ అనే వ్యక్తి కూడా ఒకరి ద్వారా కంబోడియా వెళ్లి అక్కడ కొన్ని రోజులు చైనా ఆధారిత సైబర్ స్కామ్ కంపెనీలో పని చేసి ఇండియా వచ్చాడు, ఇప్పుడు కమిషన్ కోసం 12 మందిని భారీ జీతంతో డేటా ఎంట్రీ ఉద్యోగం అంటూ మభ్యపెట్టి నిరుద్యోగ యువకులను కంబోడియా పంపిచడం జరిగిందనీ, మల్కాపురం కి చెందిన పవన్ అనే వ్యక్తి ప్రస్తుతం కంబోడియా లో సైబర్ స్కాం కంపెనీ లో పనిచేస్తూ అక్కడ వారికీ మనుషులను సప్లై చేసే ఏజెంట్ కింద, అలీ ద్వారా ఇండియా నుంచి నిరుద్యోగ యువకులను కంబోడియా రప్పించారు. అల్తాఫ్ అలీ అరెస్ట్ చేశారు. అలానే పవన్ కోసం ఎల్ఓసి (లుక్ అవుట్ సర్క్యులర్) జారి చేయడం జరుగుతుందన్నారు. ఈ అరెస్ట్ సమయంలో పై వ్యక్తి మాదిరి గానే బొంగు మురళి అనే వ్యక్తి కూడా ఏజెంట్ కింద మరి నిరుద్యోగ యువకులను కంబోడియా పంపిస్తునట్టు పోలీసులు తెలుసుకున్నారు. అలానే అతని కోసం కూడా ఎల్ఓసి (లుకౌట్ సర్కులర్ ) జారి చేయడం జరుగుతుందన్నారు. అయితే, ఇటీవల కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్, లాఓస్ స్కామ్ కంపెనీ ఏజెంట్లను విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలుసుకొని, నేరుగా ఏజెంట్ల ద్వారా ఎవరిని తిసుకోడవం అవ్వడం లేదని అందుకు కంబోడియా, మయన్మార్, బ్యాంకాక్, లాఓస్ లలోని చైనా స్కామ్ కంపెనీలకు సహకరిస్తున ఇండియా వారిని ఊపయోగించుకొని, డబ్బు ఆశ చూపి వాళ్ళ ద్వరా యువకులను రప్పించి వాళ్ళతో సైబర్ స్కాం చేపిస్తునారు. %×%4 సీ వాళు ్ళ ఇచ్చిన సమాచారం మేరకు విశాఖపట్నం నుంచి చాల మంది విజిటింగ్ వీసా మీద వెళ్ళి తిరిగిరాని వాళ్ళు ఉన్నారు, వాళ్ళ యొక్క వివరాలు తెలుసుకొని ఇండియాకు రప్పించే ప్రణాళికను సిపి శంఖబ్రత బాగ్చి, చేస్తున్నారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి..

### స్వయంగా పొలంలో వరి నాట్లు పెట్టే యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ -కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ నాగేశ్వరరావు



ఎలమంచిలి, ఆగస్టు 2, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని రామారాయుడుపాలెంలో వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రోడ్లు భవనాల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ రైతు ఆరోగ్యంగా పంట పండిస్తే అందరి పంట పండినట్లేనని రైతన్న ఎంతో కష్టపడి పండించే పంట ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని రైతు పండించకపోతే జీవనాధారమే లేదు అని అన్నారు. ఎన్నికల ముందు పథకంలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాత సుఖీభవ పథకం కింద 20000 రూపాయలు అందిస్తామని తెలిపారని ఈ 20 వేల రూపాయలు మూడు విడతలుగా లబ్ధిదారులు ఖాతాలో జమ చేస్తారని రైతులు నీళ్ల కొరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వయంగా పొలంలోని వరి నాటే యంత్రాన్ని ప్రారంభించి వరి నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయ రంగంలో మరింత ముందుకు వెళుతుందని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని, రైతులు క్రిమిసంహారక మందులు వాడకుండా సేంద్రియ ఎరువులు పద్ధతిని అనుసరించి వ్యవసాయం చేయాలని , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పనిముట్లు రైతులు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, కూటమి నాయకులు లాలం సోమ నాయుడు, కరణం రవికుమార్, కొటారు శ్రీనివాసరావు, దంట్ల వెంకటస్వామి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు

## చోడవరం నియోజకవర్గానికి రూ.31.51 కోట్లు అన్నదాత, పీఎం కిసాన్ విడుదల

చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త:



చోడవరం నియోజకవర్గానికి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం 31 కోట్ల 51 లక్షల, 37వేల రూపాయలు విడుదలైంది. మొత్తం 50 వేల 733 మంది రైతులకు ఈ మొత్తాన్ని రైతులు బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఇందుకు సంబంధించి శనివారం రావికమతంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు రైతుల పెట్టుబడి సహాయ చెక్కును విడుదల చేశారు. ఈ మొత్తంలో రోలుగుంట మండలంలో 10, 732మంది రైతులకు ఖాతా లో 7,51,24,000 రూపాయలు, రావికమతం మండలంలో 13, 165మంది రైతులకి 9,21,55,000 రూపాయలు,బుచ్చయ్య పేట మండలంలో 14,122 రైతులకి 9,88,54000 రూపాయలు, చోడవరం మండలంలో 12, 714మంది రైతులకి 8,89,98,000 రూపాయలు రైతుల ఖాతా లో జమ చేయడం జరుగుతుందనీ ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం చోడవరం నియోజకవర్గ పరిధిలో 50,733 మంది రైతులకు సుమారు 31,51,37,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాల కూటమి నాయకులు, రైతులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగ ఆన్లైన్ పోటీల్లో చోడవరం విద్యార్థులు పథకాల పంట



చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త:

తమిళనాడు రాష్ట్రం బెంగళూరు శివ జ్యోతి యోగ కేంద్రా ఆధ్వర్యంలో జూలై 28 29 30 తేదీలలో నిర్వహించిన 8 ఏళ్ల లోపు విభాగంలో చోడవరం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పతాంజలి యోగ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద శిక్షణ పొందుతున్న బి. సిసిరా మొదటి స్థానం ఓ. వాణిశ్రీ రెండు స్థానం గీతాశ్రీ మూడో స్థానం డి ఈశ్వర్ చంద్ర నాలుగో స్థానం పొందారు. అలాగే 8 నుండి 12 ఏళ్ల విభాగంలో ఓ.వర్షిని మొదటి స్థానం జి దీక్షిత రెండవ స్థానం, వి ప్రియంషి మూడవ స్థానం పొందగా, 12 నుండి 15 ఏళ్ల విభాగంలో ఓ. శ్యాంప్రసాద్ యాదవ్ మొదటి స్థానం, జి. వర్షిని రెండో స్థానం పొందారు. 15 నుండి 20 ఏళ్ల విభాగంలో ఏం. శ్రీహిత మొదటి స్థానం పొందింది. 20 నుండి 25 ఏళ్ల విభాగంలో డి. జస్వంత్ కుమార్ మొదటి స్థానం కె. రేష్మీ రెండో స్థానం, 32 నుంచి 45 ఏళ్ల విభాగంలోకె సంతోష్ కుమార్ మొదటి స్థానం కె. లక్ష్మి రెండు స్థానం సాధించారని యోగ గురువు పుల్లేటి సతీష్ శనివారం తెలిపారు. వీరిని యోగ కేంద్ర సభ్యులు చోడవరం ప్రముఖులు అభినందించారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి: సీఐ ధనుంజయరావు

ఎలమంచిలి, ఆగస్టు 2, ప్రభాతవార్త



పట్టణంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఇన్వెస్టిట్యూడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధనుంజయ రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని భవిష్యత్తులోని దేశానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అంటే పాఠశాలలోని తరగతి గదులు శుభ్రముగా లేని పక్షంలో పరిసరాలు పరిశుభ్రంగా లేకున్నా తరగతి గదులు క్రమం తప్పకుండా జరగక లేకపోయినా ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువచ్చి వాటిని సరిదిద్దేలాగా చూడాలని సూచించారు. ప్రస్తుతం గంజాయి విపరీతంగా పెరిగిపోయిందని వీటిని అరికట్టడానికి అందరూ సమిష్టి కృషి చేయాలని మీకు ఏదైనా సమాచారం తెలిసినచో వెంటనే తల్లిదండ్రుల ద్వారా సమీప అధికారులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాయకత్వం అంటే ఒకరిని శాసించకుండా అందరిని కలుపుకుని పోయేదే నాయకత్వం అని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాల రీజనల్ ఇంచార్జ్ రమణ, కోఆర్డినేటర్ పట్నాయక్, డీన్ దత్తు, సి బ్యాచ్ ఇంచార్జ్ లోవేశ్వరరావు, అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఏవో ప్రకాష్, పి ఈ టి చిరంజీవి, పాల్గొన్నారు.

## జీవీఎంసీ 85 వార్డు బీసీ కాలనీలో శిథిలావస్థకు వచ్చిన స్కూలు భవనం తొలగించుటకు అనుమతులు ఇచ్చిన ఎంఈఓ ఎం.సునీత



అగనంపూడి ప్రభాత వార్త

గాజువాక మండల విద్యాశాఖ అధికారి ఎం సునీతని ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ వార్డు సీనియర్ టిడిపి నాయకులు కో ర్రాయి జగదీష్ ఎదురు గౌరి నాయుడు, కసిపెల్లి శ్రీనివాసరావు బీసీ కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో ఒక స్కూల్ భవనం బాగా శిథిలవ స్థితిలో ఉందని వర్షాలకు పెద్ద ఈదురుగాలులకు పడిపోయే పరిస్థితిలో ఉన్నందున పిల్లలు తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నారు కావున ఆ భవనం స్పందించి ఆ భవనమును తొలగించాలని అనుమతులు ఇచ్చారు. విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తపరిచారు.

## మత్స్యకార యువతికి కానిస్టేబుల్

నక్కపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలో బంగారమ్మపేట గ్రామంలో మత్స్యకార యువతికి గంటా గంగోత్రి కి ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ విడుదల చేసిన తుది ఫలితాలలో కానిస్టేబుల్‌గా ఎంపిక అయ్యింది. మత్స్యకార కుటుంబం నుంచి వచ్చిన గంగోత్రి చదువు పై ఎక్కువగా మక్కువ చూపుపించేది.నా విజయానికి స్ఫూర్తి మా అన్నయ్య వెంకటేష్ అన్నారు.గ్రామంలో ఉన్న పెద్దలు, నాయకులు కానిస్టేబుల్ గా ఎంపిక అవ్వడం వలన హర్షం వ్యక్తం చేశారు. మన గ్రామానికి, రాష్ట్రానికి తల్లిదండ్రు లకు మంచి పేరు తేవాలని వారు కోరారు.

## స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించండి



చోడవరం, ఆగస్టు 2, ప్రభాతవార్త

స్వయం ఉపాధి ద్వారా ప్రతి ఒక్కరు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు చెప్పారు. శనివారం సాయంత్రం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో వెలుగు డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నూతనంగా సబ్సిడీ ద్వారా పొందిన తినుబండారుల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని సత్ఫలితాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనురు మల్లునాయుడు, వెలుగు డిపార్ట్మెంట్ అధికారులు ఎంపీపీ గాడి కాసులమ్మ , ఎంపీటీసీ రూపా దేవి చిన్నా దంపతులు పాల్గొన్నారు.

## చింతూరు డివిజన్ అన్నదాత సుఖీభవ రూ:5.48కోట్లు

### ఐటీడిఏలో లైవ్ కార్యక్రమం




చింతూరు ఆగష్టు 2ప్రభాతవార్త

చింతూరు ఐటీడిఏ పరిధిలోని నాలుగు మండలాలకు పి యం కిసాన్ 2025 - 26 అన్నదాత సుఖిభవ క్రింద రూ:5.48 కోట్లు మంజూరు అయినట్టు చింతూరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ తెలిపారు. శనివారం మొదటి విడత నిధులు విడుదల కార్యక్రమం ఐటిడిఏ చింతూరు పిఓ అపూర్వ భరత్ అధ్యక్షతన ఐటిడిఏ సమావేశ మందిరంలో లైవ్ ద్వారా పియం, సియం మొదటి విడత నిధులు మంజూరు చేశారు. పి యం కిసాన్ రూ. 2000, ఏ పి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ క్రింద రూ: 5000 మొత్తం రూ.7000జమ అయ్యాయి. చింతూరు మండలా నికి 2757 మందికి రూ 1 కోటి 92 లక్షల 99 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో శనివారం జమ అయాయి. రైతులు తమ బ్యాంకు ఖాతాలను చెక్ చేసుకోవాలని, చింతూరు ఐటిడిఏ పరిధిలో ఉన్న నాలుగు మండలాలకు 7832 మంది రైతులకు రూ 5 కోట్ల 48 లక్షల 24 వేల రూపాయలు మంజూరు అయ్యాయి అని, ఇంకా మండలం లోని కొందరు రైతులకు ఎన్ పి సి ఐ లింక్ అవ్వలేదని,సదరు రైతులు తమ బ్యాంకు కి వెళ్లి ఆధార్ లింక్ చేయించుకోవాల్సి ఉందని. ఇకేవైసి కూడా కొందరికి అవ్వలేదని, దగ్గర్లో ఉన్న పోస్ట్ ఆఫీసు కి వెళ్లి ఇకేవైసి చేయించుకోవాలని, ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నట్టు అయితే తమ ఆర్ఎస్ కె సిబ్బందిని కలిసి సరిచేయించుకోవాలని కోరారు.అర్హుల జాబితా పరిశీలించి ఏమైనా అనిమనాలు ఉంటె సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనార్ధన్ రావు, యం పి డి ఓ శ్రీనివాస్ దొర, వ్యవసాయాధికారి రత్నప్రభ, శ్రీహరి, టీడిపి, జనసేన, బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DASARI DURGA REDDY S/O DASARI DURGAPRASAD previously called DASARI DURGARAO R/O 33-6-33, NERALU KONERU, ALLIPURAM, VIZAG now changed my name from DASARI DURGARAO to DASARI DURGA REDDY Henceforth I will be called as DASARI DURGA REDDY for all purposes.
(Ro.No.17040)

★ I, KUPPARTHI SATTIPANDU S/O KUPPARTHI DASU previously called KUKPPARTHI SATTIPANDU R/O 33-6-33, NERALU KONERU, ALLIPURAM, VIZAG now changed my name from KUKPPARTHI SATTIPANDU to KUPPARTHI SATTIPANDU Henceforth I will be called as KUPPARTHI SATTIPANDU for all purposes.
(Ro.No.17051)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## అట్టహాసంగా పీఎం కిసాన్ చెక్కుల పంపిణీ

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని దొంకాడ గ్రామంలో శనివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నాయుడు చేతులమీదుగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకాన్ని అట్టహాసంగా నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం దొంకాడ గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమం లో అన్నదాత సుఖీభవ పథకంలో ఎంతమంది రైతులకు వారి వారి ఖాతాల్లో సొమ్ముజమవుతుందనేది విషయాన్ని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మండలాల వారిగా తెలియజేశారు. సుమారు 26 కోట్ల 19 లక్షల రూపాయలు రైతులు ఖాతాలో జమవుతుందని కొప్పిశెట్టి వెంకటేష్ తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు నాయుడు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి జరుగుతున్నాయి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నారని అన్నారు .ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు ప్రారంభిస్తున్నారని, అనేక ఏటో లేదీ వరకు చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారని ,పెన్షన్లు గాని అలాగే గ్యాస్ సిలిండర్లు గాని తల్లికి వందనం పేరుతో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 20,000 రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద, బడుగు, బలహీనవర్గాల పక్షాన నిలబడి పనిచేస్తుందని, అది ఓర్వలేక అనేకమైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు నమ్మరని వారికి తెలుసని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయ, దెందుకూరు సీతారామరాజు, మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్, నాలుగు మండలాల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్దం, లింగం నాయుడు, చించెలుపు పద్దు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, బీసీ సంఘం జిల్లా నాయకులు గోసల తాతారావు, పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు, దార్ల కృష్ణ, కూటమి నాయకులు కురందాసు నూకరాజు, వైజోయిన వెంకటరమణ, మెరుగు నాగేశ్వరరావు ,ప్రగడ మాణిక్యం, బిజెపి నాయకులు పాకలపాటి రవివర్మ ,శ్రీరంగం రమేష్ ,మండల నాయకులు రైతులు ,వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బత్తుల తాతయ్య బాబు నాయుడు సత్కరించిన కూటమి నేతలు

( నక్కపల్లి ,ప్రభాతవార్త)



రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు నాయుడు ను పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి ఉమా ప్రసాద్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,వైజోయిన వెంకటరమణ, గోసల తాతారావు, మెరుగు నాగేశ్వరరావు తో పాటు పలువురు కూటమి నాయకులు పాకలపాటి రవి వర్మ ,కోసూరి శ్రీనివాసరావు తదితరులు ఘనంగా సత్కరించారు.

## బాల్యం నుంచే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు

అనకాపల్లి, ఆగస్ట్ 2, ప్రభాతవార్త



విద్యార్థులకు బాల్యం నుంచే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవడాలని ఎస్ఐ పి. రాములమ్మ అన్నారు. శనివారం గాంధీనగరం డి ఏవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్కూల్ ప్రిన్సిపల్ సి. మహాదేవ శాస్త్రి ఆధ్వర్యంలో పిల్లల్లో దాగిఉండేటి నాయకత్వ లక్షణాలు క్రమశిక్షణ ఉండేలాగా పిల్లలకి చెప్పి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలని , మాదకద్రవ్యాలు ఉపయోగించడం వలన జీవితం నాశనం అవుతుందని అన్నారు. ఆడపిల్లల తో అసభ్యకరంగా ప్రవర్తించడం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయడం నేరమని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. పోక్సో కేసుల గురించి చైల్డ్ మ్యారేజ్ ల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవాటు చేసుకుని కలలుకని వాటిని సాకారం చేసుకోవాలని అన్నారు. నేరాలు చేస్తే వాటికి తగ్గ శిక్షలు ఎలా ఉంటాయి జీవితం ఎలా పాడైపోతుంది అన్న విషయాలు కూడా వివరించారు. పిల్లలు కూడా చాలా బాగా వాటిని అర్థం చేసుకొని వాళ్ళు మంచిగా ఉంటామని చెప్పారు. వారి చేత చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఏవి చేయమని కూడా ప్రమాణాలు చేయించారు.

## విభేదాలకు పోకండి.. సామరస్య పూర్వకంగా వ్యవహరించండి


### మండల ప్రత్యేక అధికారి "విజయ"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఆస్తులు విషయంలో విభేదాలకు పోవద్దని సామరస్య పూర్వకంగా వరిష్కరించుకోవాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ సూచించారు. శనివారం తాసిల్దార్ ఆర్. నర సింహామూర్తి ఆధ్వర్యంలో మండల మానిటింగ్ కమిటీ సమావేశం ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తో పాటు హెచ్ సి వెంకట్రావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తో కలిసి నిర్వహించారు. మండలంలోని కాగిత గ్రామానికి చెందిన ఒక ఇరువురు అక్క చెల్లెలు వారి తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తులు విషయంలో చేసుకున్న ఫిర్యాదుల మేరకు విచారణ నిర్వహించిన అనంతరం ప్రత్యేక అధికారి విజయ శనివారం ఇరు వర్గాలతో చర్చించారు. పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి ఎవరికి ఏ విధంగా సంక్రమించింది అనేది నివేదికల ఆధారంగా చూసిన అనంతరం న్యాయం చేస్తామని, అంతవరకు ఏ ఒక్కరు విభేదాలకు పోవద్దని, అది మంచిది కాదని సూచించారు. అధికారులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు నానాజీ తో కలిసి ఆయా కుటుంబాలతో మాట్లాడారు. పరిష్కరించే విషయంలో పూర్తిస్థాయిలో పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఉప తాసిల్దార్ నారాయణరావు, సర్వేర్ సత్తిబాబు, విఆర్ఓ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ఫాప్టో ధర్నా




పాడేరు, ఆగస్ట్2,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యా య సంఘాల సమాఖ్య (ఫాప్టో)రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు తేది అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా పాడేరు ఐటిడిఏ ఎదురుగా ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమ స్యలు పరిష్కరించాలని జిల్లా ఫాప్టోచైర్మన్ రావుల. జగన్ మోహన రావు అధ్యక్షతన ఉపాధ్యాయులకు బోదనేతర కార్యక్రమాలు నుండి విముక్తి కలిగించాలి, ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడి లు లేదు అన్న నెపంతో రెండు నెలలు గా జీతాలు చెల్లించ లేదు,2023 వ సంవత్సరము జులై నెలలో ఇవ్వాల్సిన పీఆర్సి ని ఇప్పటి వరకు ఇవ్వలేదు అలానే ఇప్పటి వరకు 3 డి ఏ లు పెండింగ్ ఉన్నాయి అలాగే 2025 మే నెలలో బదిలీ జరిగి నేటి వరకు కూడా రిలీవ్ కానీఉపాధ్యాయులకు వారు కోరుకున్న పాఠశాలకు జాయిన్ అగునట్లు చేయాలి ఉమ్మడి సర్వీస్ తీసుకు వచ్చి కామన్ సీనియారిటీ ప్రాతిపాదికన ప్రమోషన్ కల్పించాలి అని కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని అలానే 70 సంవత్సరాల నిండిన పెన్సనర్ కు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ఇవ్వాలని సుమారు 18 డిమాండ్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ధర్నా నిర్వహించారు. తరువాత జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాప్టో అల్లూరి జిల్లా సెక్రటరీ జనరల్ ముఖి. రామకృష్ణ, కోశాధికారి వి.మహేష్, కో కార్యదర్శి కే.ధనుర్జాయ్,ఎస్. శేషగిరి, పి.కర్రన్న మరియు మాజీ గిరిజన ఉద్యోగులు సంఘం అధ్యక్షులు పలాసి. కృష్ణారావు ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రేగం.సూర్యనారాయణ, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి. శేషాద్రి, ఉపాధ్యాయ సంఘాల జిల్లా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ,ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## స్నేహితులు దినోత్సవానికి దార్ల అద్భుత రూపం

(నక్కపల్లి, ప్రభాతవార్త)





ప్రపంచ స్నేహితుల దినోత్సవ సందర్భంగా స్నేహితులు ఐకమత్యాన్ని, సహకారాన్ని తెలియజేస్తూ చెక్కపై ఒక గంట పాటు శ్రమించి ఆ.. అద్భుత రూపాలను మండలంలోని చిన్న దొడ్డిగల్లుకు చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి మన ముందు ఉంచాడు. ఇవి చూసినవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కాఫీ హౌస్ పున :ప్రారంభానికి చర్యలు.. అరకు జిసిసి మేనేజర్ మురళీకృష్ణ

డుంబ్రిగుడరూరల్, ఆగస్టు 02ప్రభాతవార్త



కాఫీ హౌస్ పున: ప్రారంభానికి చర్యలు చేపడుతున్నట్లు అరకులోయ జిసిసి మేనేజర్ మురళీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డుంబ్రిగుడ మండల కేంద్రంలో పెట్రోల్ బంకు వద్ద ఉన్న జిసిసి కాఫీ హౌస్ లావాదేవుల్లో నష్టం వల్ల గత కొంతకాలంగా మూసివేయడం జరిగిందన్నారు. మరల అందరికీ అందుబాటు లో ఉండే విధంగా కాఫీ హౌస్ పున ప్రారంభానికి చర్యలు చేపడుతున్నామని త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

## డివైడర్ను ఢీకొని నుజ్జునుజైన కారు



డుంబ్రిగుడరూరల్, ఆగస్టు 2ప్రభాతవార్త

డివైడర్ను ఢీకొని నుజ్జునుజ్జయిన కారు. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రపంచంలో పేరుగాంచిన అందాల అరకులోయ ప్రాంతాన్ని తిలకించేందుకు విశాఖపట్నం జిల్లాకు సంబంధించిన పర్యటకులు శనివారం అరకులోయ ప్రాంతానికి వచ్చి, ప్రముఖ పర్యాటక ప్రాంతమైన చాపరాయి జలవిహారిని తిలకించేందుకు పర్యాటకులు వచ్చారు. జలవిహారిని తిలకించి తిరుగు ప్రయాణంలో అంత్రిగూడమలుపు వద్ద అదుపుతప్పి డివైడర్ను కారు ఢీకొనడంతో నుజ్జునుజ్జు అయింది. కారులో ఉన్న పర్యటకులకు ఎటువంటి గాయాలు అవలేదు.

## ఆలూరి జిల్లా యువకుడి మౌంట్ యూనం శిఖరారోహణ యాత్రకు అభిషేక్ గౌడ ప్రోత్సాహం

పాడేరు, ఆగస్ట్2,ప్రభాతవార్త



ఆలూరి జిల్లా హుకుంపేట మండలంలోని అడ్డుమండ గ్రామానికి చెందిన సంపంగి బోయిని అనంద్ బాబు మౌంట్ యూనం శిఖరారోహణ యాత్రకు సిద్ధమయ్యారు. ఈ శిఖరారోహణ యాత్ర ఆగస్టు 6 నుండి 15వ తేదీ వరకు జరగనుంది. ఎత్తైన 6,111 మీటర్ల మౌంట్ యూనం శిఖరాన్ని అధిరోహించేం దుకు అనంద్ బాబు సిద్ధమవుతున్నారు. ఈ సాహసయాత్రకు జిల్లా జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడీఎ ప్రాజెక్ట్ అధికారి డా. అభిషేక్ గౌడ పూర్తి సహాయాన్ని అందించడం గర్వకారణం అనంద్ బాబు మాట్లాడుతూ "నా సాహసయాత్రకు ప్రభుత్వ స్థాయిలో ఇలాంటి సహాయం లభించడం ఆనందకరంగా ఉందన్నారు. మా గ్రామం, మండలం, జిల్లా పేరును దేశవ్యాప్తంగా వినిపించేందుకు ఇది ఒక మంచి అవకాశం" ఆనంద్ బాబు అన్నారు. పీఓఅభిషేక్ గౌడ ఇలాంటి యువతకు ప్రోత్సాహం ఇచ్చి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే విధంగా చేస్తున్న సహకారం అభినందనీయం అయన అన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

### అన్నదాత సుఖీభవ పథకం కింద ముంచంగిపుట్టు మండలానికి 5,73,90000 నిధులు విడుదల..మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)

ముంచంగిపుట్టు ఆగస్టు 2 (ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు జిల్లా. ముంచంగిపుట్ మండలంలో గిరిజన రైతులు అన్నదాత సుఖీభ వ పథకం ద్వారా వచ్చిన డబ్బు లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ రైతులను కోరారు. శనివారం మండలంలో గల కిలగడ పంచాయతీలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలానికి అన్నదాత సుఖీభవ పథకం కింద 5,73,90000 రూపాయలు నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ 2025-2026 మొదటి విడతలో రైతులకు పెట్టుబడి సాయం కింద మంచంగిపుట్ మండలంలో . ఒక్కో రైతుకు7000/- రూపాయలు చొప్పున మొదటి విడత నేరుగా రైతుల ఖాతా లోకూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎంకిసాన్ పథకం ద్వార ప్రతి ఒక్క రైతుకు7000/-రూపాయలు లబ్దిదారుల ఖాతా లో నేరుగా జమ చేస్తుందని.కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని. భవిష్యత్తులో మరిన్ని పథకాలు అందించేందుకు సిద్ధంగా ఉందని. అన్నారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు మండల అగ్రికల్చర్ఆఫీస్ మురళీకృష్ణ కిలగడ సర్పంచ్ కోడా శివశంకర్ మండల మాజీ ఉపాధ్యక్షులు సమల బాబుజి పంచాయతీ అధ్యక్షులు సికరి సూర్యనారాయణ కార్యదర్శి చిట్టపులి చిరంజీవి పడల్. సినీయర్ నాయకులు సిమంచలం పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ కోసం కష్టపడిపని చేసినవారిని ఎన్నుకోండి :ఎమ్మెల్యే శిరీషాదేవి

### మండల టిడిపి ఎన్నికల్లో రహస్య ఓటింగ్

రాజవొమ్మంగి, ఆగస్టు 02, ప్రభాతవార్త



టిడిపి పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన వారికి మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గా ఎన్నుకోవాలని రంప చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి రాజవొమ్మంగి మండల పార్టీ శ్రేణులకు సూచించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్ష ఎన్నిక కార్యక్రమం రాజవొమ్మంగి వెంకటేశ్వర సినిమాహాలు ఆవరణలో శుక్రవారం జరిగింది. ఏకగ్రీవానికి అవకాశం లేక పోవడంతో రహస్య ఓటింగ్ ను అబ్జర్వర్లు చెల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, రమేష్ లు నిర్వహించారు. పోటీలో ప్రస్తుత అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మాజీ, సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు పోటీపడ్డారు. ఓటింగ్ వివరాలను సీల్డ్ కవర్లో పార్టీ కార్యాలయానికి అందజేస్తామని శ్రీనివాస్ యాదవ్, రమేష్ లు అన్నారు. ముందుగా జరిగిన సభలో తాతారావు మాట్లాడుతూ తాను పోటీలో ఉన్నట్టు వెల్లడించారు. రాజవొమ్మంగి సర్పంచ్ రమణి మాట్లాడుతూ స్వార్థం లేని, కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు కష్టకాలంలో పెద్దిరాజు టిడిపి పార్టీని నడిపించారన్నారు. శివరామచంద్రరాజు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన వారిని ఎన్నుకోవాలన్నారు. నియోజకవర్గ యువజన అధ్యక్షులు విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమస్యలను పరిష్కరిస్తూ నెలవారి సమావేశాలను నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, అబ్జర్వర్ రమేష్, దంతులూరి శివరామచంద్రరాజు, మఠం విజయ్ భాస్కర్, గొల్లపూడి పెద్దిరాజు, లోతా లక్ష్మణరావు, గణజాల తాతారావు, ముప్పన కేశవ్, ముప్పన సావిత్రి, రెడ్డిరమణ, గట్టు మాణిక్యం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జడ్డంగిలో బెల్ట్ షాపులపై ఎక్సజ్ అదికారులు దాడి

రాజవొమ్మంగి, అగస్టు 02, ప్రభాతవార్త

శనివారం జడ్డంగి గ్రామంలో రెండు బెల్ట్ షాపులు పై రంపచోడవరం ఎక్సజ్ సి. ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో దాడులను చేసారు. ఇద్దరుపై కేసులు నమోదు చేసి 34 బాటిల్స్ స్వాదీ నం చేసుకోవడం జరిగిందని సి. ఐ అన్నారు. ఇద్దరిని కోర్టులో హాజరు పర్చుతామని సి. ఐ శ్రీధర్ వెల్లడించారు.

## రైతాంగం బాగుంటేనే దేశం బాగుంటుంది

### గత వైసిపి పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయ్యింది.. ప్రభుత్వ విప్ గణబాబు

అరకులోయ, ఆగస్టు 2, ప్రభాతవార్త



రైతాంగం బాగుంటేనే, రాష్ట్రం దేశం బాగుంటాయని ఆ దిశగానే కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దీనిలో భాగంగానే అన్నదాత సుఖీభవ, పీఎం కిషాన్ కార్యక్రమం ను అమలు చేసినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ - పీఎం కిషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, శాశనసభ్యులు గణబాబు, టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జి , ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని , ప్రజల శ్రేయస్సును కోరుతూ సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. రైతుల సంక్షేమం కోరుతూ నేడు మొదటి విడతలో భాగంగా కేంద్రం అందించిన 2 వేల రూపాయల సహకారంతో, రాష్ట్రం 5 వేల రూపాయలు కలుపుకొని 7 వేల రూపాయలను రైతుల ఖాతాలోకి నేరుగా జమ చేసినట్లు తెలిపారు. గతంలో వైసిపి పాలనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలు వలన ఆర్థిక వ్యవస్థ కుంటుపడిందని, రాష్ట్రం అప్పులు బారిన పడిందని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబు తెలిపారు. జగన్ రెడ్డి గతంలో ప్రజా కట్టడాన్ని కూల్చివేశారని పేర్కొన్నారు. కాగా అరకు కాఫీకి అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలు వచ్చాయని, ఎక్కడ చూసినా అరకు కాఫీ గొప్పతనం గురించి మాట్లాడుకుంటారన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్ కలిగిన నాయకుడిని, అభివృద్ధి ధ్యేయంగా ముందుకి వెళ్తున్నారని చెప్పారు. గిరిజన అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలవుతున్నాయని, దీనిలో బాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గిరిజన ప్రాంతంలో ఇటీవల కాలంలో పర్యటించినట్లు తెలియజేశారు. ఐటీ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖకు పరిశ్రమలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ దొన్నుదొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో సంక్షేమ పాలన అమలవుతున్నట్లు తెలిపారు. రైతుల శ్రేయస్సు కోరుతూ అన్నదాత సుఖీభవ - పీఎం కిషాన్ కార్యక్రమం ను అమలు చేసినట్లు చెప్పారు. అరకులోయ నియోజకవర్గం పరిధిలో 54,975 మంది రైతులకు ఈ పథకం ద్వారా నేరుగా వారి వారి ఖాతాల్లోకి డబ్బులు జమ అయినట్లు తెలిపారు. అరకులోయ మండలంలో 8933, అనంతగిరి మండలంలో 8207, డుంబ్రిగూడ మండలంలో 9605, హుకుంపేట మండలంలో 11, 294, పెదబయలు మండలంలో 9,469, ముంచింగ్ పుట్ మండలంలో 7,467 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకంలో లబ్ధి పొందినట్టు తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నట్లు చెప్పారు. పేదరిక నిర్మూలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేష్, వ్యవసాయ శాఖ ఏడిఏ మోహనరావు , ఏఓ ఫణి వర్మ, చిన్నయ్య దొర, ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు లోకోయి మహదేవ్, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు ఆనంద్, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, ఉప సర్పంచ్ విజయలక్ష్మి, జనసేన పార్టీ నాయకులు చిరంజీవి, బిజెపి పార్టీ నాయకులు రామచందర్, టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు బూర్జ లక్ష్మి , కుమార్, పార్టీ మాజీ మండల అధ్యక్షులు శెట్టి బాబురావు , టిడిపి నాయకులు పొద్దు అమ్మన్న , చందు పాడి, బాలు, వెంకట్, కూన రమేష్, మోహన్, నీరజ, వార్డు సభ్యులు గంగ, ద్రౌపది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం

### జిల్లాలో 1,44,222 మంది గిరిజన రైతులకు తొలి విడతగా రూ.7 వేలు చొప్పున రూ.101,84,00,000ల జమ : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు,ఆగష్టు2, ప్రభాతవార్త



రైతులు పండించే పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ - పి యం. కిసాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.శనివారం వ్యవసాయ శాఖ నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పి.యం.కిసాన్ పథకాన్ని ప్రకాశం జిల్లా దర్శి మండలం కొత్త వీరయ్య పాలెం నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో భాగంగా అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్' పథకానికి నేడు శ్రీకారం రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,174.43 కోట్లు జమ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్, పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, అరకు పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ డా. వి.గంగులయ్య, పాడేరు జెడ్పిటిసి గాయత్రీ దేవి, ఏ.ఎం.సి చైర్మన్ ఎం.మంగతల్లి , ఎఎంసి డైరెక్టర్ ఎస్.నాగబ్బాయి, సర్పంచ్ ఉషారాణీ, ముంచింగుపుట్టు సర్పంచ్ పాండు, ఎంపిపి రత్నం కుమారి, ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు తిలకించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ - పి యం. కిసాన్ పథకం కింద ప్రతి రైతుకూ రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈరోజు 2025-26లో తొలి విడతగా రూ.7 వేలు చొప్పున ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పాడేరు, అరకులోయ, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 22 మండలాల్లో 1 లక్షా 44 వేల 222 మంది గిరిజన రైతులకు ఒకొక్కరికి రూ.7 వేలు చొప్పున అన్నదాత సుఖీభవ ఆర్థిక సాయం జమ చేయడం జరుగుతుందన్నారు. అరకులోయ అసెంబ్లీ స్థానంలో అరకులో య,అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుం పేట, పెదబయలు, ముంచంగపుట్టు మండలాల్లో 54,975 మందికి, పాడేరు నియోజకవర్గంలో పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు మండలాల్లో 48,057 మందికి, రంపచోడ వరం పరిధిలోని రంపచోడవరం, అడ్డతీ గల, రాజవొమ్మంగి, వై.రామవరం, వీఆర్.పురం, దేవిపట్నం, గంగవరం, కూనవరం, ఎటపాక, చింతూరు, మారేడుమల్లి మండలాల్లో 40,057 మంది రైతులకు అన్నదాత సుఖీభవ ఆర్థిక సాయం జమచేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తారు. రైతులకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ పథకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో 3 నియోజకవర్గలల్లో ఈరోజు ఈ కార్యక్రమం రాష్ట్ర పండగవాతావరణంలో జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతో 3 విడతలుగా ఈ పథకం లబ్ది దారులకు అందజేయడం జరుగుతుందన్నారు. కౌలు రైతులకు అక్టోబర్లో అందజేయడం జరుగుతుందన్నారు. పథకం డబ్బులు జమకాని లబ్దిదారులు ఆందోళనకి చెందవలసిన అవసరం లేదని, 155251 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియ జేయాలని, కొందరికి ఆధార్ నెంబర్ నమోదు సమస్యలు ఉన్నందువలన డబ్బులు జామచేయడం జరగలేదని సంబంధిత లబ్దిదారులు సచివాలయంలో సరిచేసుకోవాలని అలా చేసిన వెంటనే మీ ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు సత్వర చర్యలు చేపట్టి రానున్న వారం రోజుల్లో పరిష్కరించాలన్నారు. ఉద్యాన పంటలకు ప్రాధకన్యత నివ్వడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి సూచనలతో రానున్న 3 సంవత్సరా లలో లక్ష ఎకరాల్లో కాఫీ పంటలు పండించడం వలన గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు గ్రూపులుగా ఏర్పడాలన్నారు. గ్రూపులో ఉన్న రైతులకు అధిక ఆదాయం రావడానికి అవకాశం ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా (ఐటిడిఏ) ని ఆర్గానిక్ జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్గానిక్ జిల్లాగా మార్చడానికి అన్ని విధాలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆగష్టు మొదటి వారం లో రైతు సదస్సులు నిర్వహించడం జరుగుతుందని నిర్వహణకు ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకరిచాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ప్రతీ లబ్దిదారునికి 3 విడతలుగా ఆర్థిక సహాయం అందిస్తుందని అందులో మొదటి విడతగా ఈరోజు ప్రతీ లబ్దిదారునికి 7వేలు జమ చేయడం జరుగుతుందని, లబ్ది దారులు ఈ డబ్బును సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, జనసేన పార్టీ ఇంచార్జ వి.గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, ఎ ఎం సి చైర్మన్ బచ్చల మంగతల్లి మాట్లాడుతూ ఎన్నికలకి ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ ప్రతీ హామీ లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని. పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా ముఖ్యమంత్రి అర్హులైన లబ్దిదారులకు ప్రతీ పథకం అందజేస్తున్నారన్నారు రైతు ఉంటేనే మనకి సంతోషం, ఆనందం, ఆరోగ్యంగా జీవిస్తున్నాం అందుకే రైతే రాజు అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ - పియం. కిసాన్ పథకం రూ. 101,84,00,000/- విలువగల చెక్కును లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.బి.ఎస్. నంద్ అన్నదాత సుఖీభవ - పియం. కిసాన్ పథకం వివరాలను జిల్లా లబ్దిదారులకు వివరించారు.వివిధ మండలాల నుండి లబ్దిదారులు, వ్యవసాయ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అడ్డాకుల ప్లేట్లు తయారీ కేంద్రాన్ని సందర్శించిన సెర్ప్ హెచ్ ఆర్ డైరెక్టర్ చక్రవర్తి

అరకు రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త



అరకలోయలో గిరిజన నిరుద్యోగ మహిళలకు ఉపాధినిస్తున్న అడ్డాకుల ప్లేట్లు తయారీ కేంద్రాన్ని శనివారం సెల్ఫ్ హెచ్ఆర్ డైరెక్టర్ చక్రవర్తి సందర్శించారు. ఈ సందర్భంగా సెర్ఫ్ హెచ్ఆర్ డైరెక్టర్ చక్రవర్తి మహిళలతో మాట్లాడి, రోజుకి ఎన్ని అడ్డాకుల ప్లేట్లు తయారవుతున్నాయి, ఎంత ఆదాయం వస్తుంది తదితర వాటిపై ఆరా తీశారు. అలాగే మార్కెటింగ్ సదుపాయం ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు. అలాగే అనంతగిరి మండలం లో కాఫీ హబ్ మరియు డుంబ్రిగూడ మిల్లెట్స్ హబ్ ను కూడా సెర్ఫ్ హెచ్ఆర్ డైరెక్టర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి , వెలుగు ఏపీఎం ప్రసాద్, సీసీ ఆనంద్, శ్రీరామ్, మంగళన్న, వివోఏ లు పాల్గొన్నారు.

## స్నానానికి వెళ్లి ఊబిలో చిక్కుకొని యువకుని మృతి

### ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న తల్లి



చింతపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త.

చింతపల్లి కి చెందిన కంచర్ల అరవింద్ (20) జీకే వీధి మండలం నల్లబెల్లి జలపాతానికి వెళ్లి స్నానానికి దిగి మృత్యువాత పడిన సంఘటన తో చింతపల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. స్థానిక గ్రంథాలయం ప్రక్కన టిఫిన్ హోటల్ నిర్వహిస్తున్న దివంగత కంచర్ల కృష్ణ సంవత్సరం నర క్రితం కారు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ విషాదం నుంచి ఆ కుటుంబం తేరు కోక ముందే జలపాతం రూపంలో వచ్చిన మృత్యువుతో మరో మగ దిక్కును ఆ కుటుంబం కోల్పోయింది. కారు ప్రమాదంలో భర్తను కోల్పోయిన జ్యోతి, చేతికి అంది వచ్చిన కుమారుడు (అరవింద్) మృతి చెందడంతో తల్లడిల్లింది. అప్పటివరకు గృహంలో ఉన్న అరవింద్ స్నేహితులు జలపాతానికి వెళదామని చెప్పడంతో వారి మాటను కాదనలేక వెళ్లి మృత్యువాత పడ్డాడు. తండ్రి మరణం అనంతరం ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో ఆ తల్లికి కడుపుకోత మిగిలింది. అరవింద్ మృతితో తల్లితోపాటు కుటుంబ సభ్యులు, బంధువులు ,స్నేహితులు కన్నీరు మున్నేరుగా విలపించిన తీరు హృదయాలను కలచివేసింది. తమను ఆదుకునే మగదిక్కు లేకుండా పోయారని గుండెలవిసేలా తల్లి రోధిస్తున్న తీరు స్థానికుల హృదయాలను ద్రవింపజేసింది.

## సకుర్తి రాజును పరామర్శించిన "కొప్పిశెట్టి"



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని కాగిత గ్రామానికి చెందిన సగుర్తి రాజు కరెంట్ షాక్ వల్ల కాళ్ళు పనిచేయట్లేదు అని తెలుసుకున్న నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,నక్కపల్లి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు లు కలిసి శనివారం రాత్రి ఇంటికి వెళ్లి పరామర్శించి కుటుంబ పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అతని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న వెంకటేష్ హోం మంత్రి వంగలపూడి అనితదృష్టికి తీసుకెళ్ళి అన్నివిధాలా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. సగుర్తి రాజుకి కొప్పిశెట్టి వెంకటేష్ పదివేల రూపాయలు సహాయం అందించారు. ఈ మధ్య సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 12,46,000రూపాయలు ఆర్థిక సహాయం అందుకున్న దేవరపు గోవిందు కుటుంబాన్ని కలసి వారి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు నక్కపల్లి మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు మనిషా బేగం, ఐటీడీపి నల్లల నరేష్ , కాగిత ఎన్డీఏ కూటమి నాయకులు , కార్యకర్తలు ఉన్నారు.

## జీవీఎంసీ 68వ వార్డు మింది గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం




గాజువాక,ఆగష్టు 2,ప్రభాతవార్త:

జీవీఎంసీ 68వ వార్డ్ మింది గ్రామంలో గీతం డెంటల్ కాలేజ్, హాస్పిటల్ ఆధ్వర్యంలో గుడివాడ గురునాథరావు ఆడిటోరియం ఎదురుగా శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటివంటి ఉచిత శిభిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య సేవలు అందించిన గీతం యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ శిబిరంలో డా. పి. శ్రీనివాస్, డా. గుడివాడ దివ్యదీప్తి లు దంత రోగులకు ఉచిత దంత వైద్య సేవలు,మందులు అందజేశారు. అధిక సంఖ్య లో రోగులు పాల్గొన్నారు.

## వైకాపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గా చొక్కర శేఖర్

ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త



వైఎస్సార్సీపీ అనుబంధ కమిటీలో తూర్పు నియోజకవర్గం నాయకులకు అవకాశం కల్పించారు. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పార్టీ అధిష్టానం అనుబంధ విభాగం కమిటీలో తూర్పు నియోజకవర్గానికి చెందిన ఇద్దర్ని వివిధ హోదాలలో నియమించింది. 12వ వార్డుకు చెందిన చొక్కర శేఖర్ ను పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా చొక్కార శేఖర్ మాట్లాడుతూ .. తనను వైసిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి వార్డు స్థాయి వరకు మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ దిశ నిర్దేశం మేరకు పార్టీ చేపడుతున్న కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజలు మన్ననలను పొందుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ముందు ఉంటానని తెలిపారు. ఈ క్రమంలో విశాఖ నగర వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కేకే రాజుకు, విశాఖ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణకు, మాజీ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ గన్నమమనేని వెంకటేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

## ఘనంగా తెలుగు నాటక ప్రముఖులు స్వర్గీయ బళ్ళారి రాఘవ 145 వ జయంతి వేడుకలు

గాజువాక,ఆగష్టు 2,ప్రభాతవార్త:



తెలుగు నాటక ప్రముఖులు, ప్రముఖ న్యాయవాది స్వర్గీయ బళ్ళారి రాఘవ 145 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ జోన్ 6 గాజువాక కార్యాలయంలో శనివారం జరిగిన వేడుకలలో జెడ్సీ బి ఆర్ ఎస్ శేషాద్రి, సిబ్బంది పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ శేషాద్రి మాట్లాడుతూ బళ్ళారి రాఘవ నాటకరంగానికి చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమం రెవెన్యూ విభాగం ఆర్ ఓ శ్రీకాంత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణాపై ఆరిలోవ పోలీసులు ఉక్కుపాదం




ఆరిలోవ, ఆగస్టు 2, ప్రభాతవార్త

అక్రమంగా పశువులను తరలిస్తున్న వారిపై ఆరిలోవ పోలీసులు ఉక్కుపాదం వేస్తున్నారు. ఈ క్రమంలో ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి కందివలస నుండి నగరంలోకి వెళ్తున్న టాటా ఏసీ వాహనాన్ని హనుమంతువాక వద్ద వేన్ లో అక్రమంగా పశువులను తరలిస్తుండగా ఆరిలోవ సీఐ హెచ్. మల్లేశ్వర రావు, ఎస్సై పల్లా శంకర్ యాదవ్, సిబ్బంది కలిసి వ్యాన్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ వాహనంలో నాలుగు ఆవులు ఉన్నట్లు గుర్తించి వాటిని అయ్యన్నపేట విజయనగరం జిల్లా గోశాలకు పంపించామన్నారు. దీనికి బాధ్యుడైన రాయి రాజు, తురుకోడి సూర్య అశోక్ పై కేసు నమోదు చేసి వెహికల్ సీజ్ చేసినట్లు ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై శంకర్ యాదవ్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా పశువులు తరలించినా, వాటిని వధించడానికి ప్రయత్నం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఐ మల్లేశ్వరరావు హెచ్చరించారు.

## స్థానిక అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలి

### తగరపువలస 150అడుగుల రోడ్డు విస్తరణ : డిపిఆర్‌కు గంటా ఆదేశం



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

భవిష్యత్ అవసరాల దృష్ట్యా భీమిలి తగరపువలస రోడ్డు 150అడుగులు విస్తరించాలని గతంలో ప్రాజెక్టు రిపోర్ట్ సిద్ధం చేసినప్పటికి ప్రజాభిప్రాయాన్ని అనుసరించి తుది నిర్ణయం తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. ఎం వి పి కాలనీలోని నివాసంలో జోనల్ కమిషనర్ వి అయ్యప్ప నాయుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ వెంకటవాసు ఎ సి పి రామకృష్ణలతో జోన్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి కార్యక్రమాలపై శనివారం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఏడాది జూన్ నాటికి భోగాపురం, గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు సిద్ధం కానుండడంతో ఈ రోడ్డులో రాకపోకలు బాగా పెరుగుతాయని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే 150అడుగుల విశాలమైన రోడ్డును ప్రతిపాదదించామని పేర్కొన్నారు. ఎన్ని అడుగుల రోడ్డు విస్తరణకు ఎన్ని కట్టడాలు ఖాళీ స్థలాలు పోతాయనేది సర్వే చేసి సమగ్ర నివేదికను అందించాలన్నారు. హైవే కనెక్టింగ్ రోడ్డు కావడంతో ట్రాఫిక్ డిమాండ్ ఎక్కువగా ఉంటుందనేది నిజమే అయినా స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాతే ముందుకు వెళ్దామన్నారు. రూ. 2కోట్లు ఖర్చు చేయగలిగితే చిల్లపేట చెరువులోకి ప్రవహిస్తున్న మురికి నీటిని డ్రెయన్ లోకి వంపచ్చని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వాసు చెప్పారు. చిల్లపేట చెరువును హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లాగా అభివృద్ధి చేయవచ్చనే అభిప్రాయాన్ని గతంలో ఇక్కడకు వచ్చినప్పుడు సీఎం చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారని ఆ దిశగా ఆలోచన చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సామయ్యపలస చెక్ డ్యాం నిర్మాణంతో కనీసం 2మిలియన్ లీటర్ల మంచినీరు అదనంగా వచ్చేట్టు చేసుకోవచ్చని ఇంజనీరింగ్ డ్రాయింగ్ ను అధికారులు వివరించారు. అలాగే కొండప్ప చెరువులోకి చేరుతున్న వర్షపు నీరు మురుగు నీరు డ్రెయిన్ లోకి మళ్లించేలా సిద్ధం చేసిన ప్రతిపాదన పట్ల ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంతృప్తి వ్యక్తం చేశారు. భీమిలి బీచ్ రద్దులో కోతను నివారించడానికి రూ. 20కోట్లతొకిలో మీటర్ పొడవున రిట్కెనింగ్ వాల్ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థ నివేదిక ఇచ్చిందన్నారు.

## వ్యక్తిని గాయపరిచిన ముగ్గురు పై కేసు నమోదు

ఆరిలోవ,ఆగస్టు2, ప్రభాతవార్త

ఆరిలోవ స్టేషన్ పరిధి గొల్లల ఎండాడలో గురువారం రాత్రి ఒక వ్యక్తిని ముగ్గురు వ్యక్తులు గాయపరిచిన ఘటనలో నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఆరిలోవ శాంతిభద్రతల ఎస్ఐ పల్లా శంకర్ యాదవ్ తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి సుమారు పదిన్నర గంటల సమయంలో దేవకి నందన్ అనే వ్యక్తి స్కూటీని తార్ జీప్ తో ఢీకొట్టడంతో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీనితో ఆగ్రహించిన జీప్ లో ఉన్న ముగ్గురు వ్యక్తులు స్కూటీ నడుపుతున్న దేవకీ నందన్ ను గాయపరిచారు.బాధితుడు నందన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు శ్రవణ్, నరేష్, మరొక వ్యక్తిపై కేసు నమోదు చేసి సీఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ యాదవ్ పేర్కొన్నారు.

## నాటక రంగానికి వన్నెతెచ్చిన బళ్లారి రాఘవ

### జయంతి సందర్భంగా పూలమాలలతో ఘన నివాళులను అర్పించిన నగర మేయర్



విశాఖపట్నం ఆగస్టు 2 ప్రభాతవార్త

సమాజ ఉద్ధరణకు, ప్రజలను చైతన్యవంతం చేసేందుకు నాటక రంగం ద్వారా బళ్లారి రాఘవ విశేష కృషి చేశారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు న్యాయవాది, నాటక రంగ స్థల నటుడు , కీర్తిశేషులు బళ్లారి రాఘవ చిత్రపటానికి జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ ఇతర అధికారులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బళ్లారి రాఘవ అనంతపురం జిల్లా తాడిపర్తి లో నరసింహచారి, శేషమ్మ దంపతులకు 1880 ఆగస్టు 2 న జన్మించారని, ఆయన 14వ ఏట లోనే మెట్రిక్యులేషన్ పూర్తి చేసి బళ్లారిలో వార్ లా కళాశాలలో ఎఫ్ఏ, మద్రాస్ లోని క్రిస్టియన్స్ కాలేజీలో బిఏ తో పాటు న్యాయ శాస్త్ర విద్యను అభ్యసించారని తెలిపారు. బళ్లారి రాఘవ ఎక్కువగా క్రిమినల్ కేసులు వాదించడంతో ఆయనను బ్రిటిష్ ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించి రావు బహదూర్ బిరుదునిచ్చిందన్నారు. తన సంపదను, సమయాన్ని నాటక రంగ పురోగతి కొరకు వెచ్చించారని తెలిపారు. ఆయన సునందిని, చాంద్ బీబీ, విజయనగర పతనం, భారత యుద్ధం, హరిచంద్ర, రామదాసు, సుభద్ర మొదలైన నాటకాలలో పలు పాత్రలో నటించి అలరించడంతోపాటు నాటక రంగం ద్వారా సమాజ ఉద్రణకు ఎంతో పాటుపడేవారని ఆయన సేవలను మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిడిహెచ్ దామోదరావు, జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ,ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి .వాసుదేవరెడ్డి, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ము ట్రాక్టర్లు రోడ్లపై తిరిగితే చర్యలు.. డిప్యూటీ ఎంపిడిఓ శిరీష

రాజవొమ్మంగి, అగస్టు 02, ప్రభాతవార్త



మండలంలో గల అన్ని గ్రామాల్లో వ్యవసాయం కొరకు ఉపయోగించు దమ్ము ట్రాక్టర్లను బి.టి రోడ్లపై ఫుల్ వీల్స్ తో నడపరాదని డిప్యూటీ ఎంపిడిఓ కె. శిరీష తెలిపారు. రైతులకు, ట్రాక్టర్ యజమానులకు, పంచాయతీ కార్యదర్శులకు నోటీసులు జారీ చేయమని ఆదేశించారు. గ్రామాల్లో దండోరా వేయించమని సూచించారు. ఇచ్చిన నోటీసులను ఎవరైనా అతిక్రమించి బి టి రోడ్లపైకి వస్తే ప్రభుత్వా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొనబడునని శిరీష తెలియజేస్తున్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆటో మ్యూటేషన్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్



విశాఖపట్నం ,ఆగస్టు 02 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అద్భుత సౌలభ్యమైన ఆటో మ్యుటేషన్ ప్రక్రియ లో ఎటువంటి లోపాలు లేకుండా సజావుగా జరపాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి జి.బాలకృష్ణ , జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు తో కలసి పాత సూపర్ బజార్ ప్రాంగణంలోనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి స్వయంగా ఆటోమ్యుటేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా రిజిస్ట్రేషన్ స్టాంప్స్ డిఐజి బాలకృష్ణ గారితో మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ఎన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తుల రిజిస్ట్రేషన్ కు సంబంధించి జరుగుచున్న దస్తావేజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఆగస్టు 1వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అద్భుతమైన సౌలభ్యం రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తులకు సంబంధించిన పేరు మార్పు ప్రక్రియ ఆటో మ్యూటేషన్ అని, అవి ఏకకాలంలో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుచున్నవి, లేనిది గమనించారు. దస్తావేజులకు సంబంధించి విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఆటో మ్యూటేషన్ ఫీజులను చెల్లించుకుని రిజిస్ట్రేషన్స్ జరపాలని, అలాగే ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్ సమయంలోనే జీవీఎంసీ కి చెల్లించవలసిన పన్నుల బకాయిలను రిజిస్ట్రేషన్ చేయించుకునే వారు చెల్లించేలా గమనించిన అనంతరం రిజిస్ట్రేషన్ జరపాలని సబ్ రిజిస్ట్రార్ లకు సూచించారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన వారితో కమిషనర్ మాట్లాడుతూ ఏ ఏ రిజిస్ట్రేషన్లకు సంబంధించి రిజిస్టేషన్లు చేయించుకుంటున్నారని అడిగి తెలుసుకుని, ఇకపై ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్లలో ఇంటి పన్ను పేరు మార్పు కూడా రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే ఏకకాలంలోనే జరిపే ప్రక్రియ సౌలభ్యాన్ని ప్రభుత్వం ప్రజలకు కల్పించిందని, వాటిని ప్రజలు వినియోగించుకోవాలని, ఆస్తులకు సంబంధించి దస్తావేజుల రిజిస్ట్రేషన్ జరిగిన అనంతరం ప్రత్యేకంగా ఇంటి పన్ను పేరు మార్పు కొరకు జీవీఎంసీ కార్యాలయాలను సందర్శించి సంప్రదించాల్సిన అవసరం లేదని, అలాగే దస్తావేజులు, దరఖాస్తులు సమర్పించాల్సిన అవసరం లేదని వారికి కమిషనర్ సూచించారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డి ఐ జి మాట్లాడుతూ ఆటో మ్యూటేషన్ కు సంబంధించి చిన్న చిన్న సాంకేతిక లోపాలను కమిషనర్ కు వివరించగా, ఆటో మ్యూటేషన్ కు సంబంధించి ఏవైనా సాంకేతిక లోపాలు, సమస్యలు సంశయాలు, సందేహాలు ఉన్న యెడల జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ లేదా సంబంధిత జోనల్ కమిషనర్లతో సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ప్రభుత్వం ప్రజలకు కల్పించిన ఆటో మ్యూటేషన్ ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా జరపాలని కమిషనర్ డీఐజీ కు సూచించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ఆటో మ్యూటేషన్ జరుగుచున్న ప్రక్రియను తరచుగా సందర్శించి పరిశీలించేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు, ఇన్స్పెక్టర్లకు డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ శ్రీనివాస్ రావుకు ,జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశిస్తూ ,త్వరలో మరో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తప్పకుండా సందర్శించి ఆటో మ్యూటేషన్ ప్రక్రియను పరిశీలిస్తానని డీఐజీ కి కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ రెవెన్యూ అధికారులు, ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## దుకాణానికి పరిశ్రమకి తేడా తెలియని వ్యక్తి మాజీమంత్రి అమర్నాథ్

### టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



విశాఖపట్నం, ఆగస్టు 2 ప్రభాతవార్త

వైసీపీ నేత మాజీ మంత్రి అమర్నాధ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమర్నాథ్ సర్పంచ్ కి తక్కువ ,వార్డ్ మెంబర్ కి ఎక్కువ అని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో విశాఖ లో ఒక్క ఐటీ కంపనీ అయిన పెట్టారా అని ప్రశ్నించారు. రాజధాని పేరుతో విశాఖలో ఐటీ పరిశ్రమలను ఖాళీ చేయించారు.వైసీపీ అరచకాలను గ్రహించి 11 సీట్లుకె రాష్ట్ర ప్రజలు పరిమితం చేశారు అని అన్నారు. అమర్నాధ్ కు రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీ. చిన్న వయస్సులో అమర్నాధ్ కు చంద్రబాబు కార్పొరేటర్ సిటు ఇచ్చారని మర్చిపోయి ఈరోజు చంద్రబాబును విమర్శిస్తున్నారు షాప్ కు పరిశ్రమ కు తేడా తెలియని వ్యక్తి అమర్నాధ్. అమర్నాధ్ కోడిగుడ్డు మంత్రిగా రాష్ట్రానికి సుపరిచితం అని వ్యంగ్యంగా అన్నారు. గతం లో విదేశీ పర్యటన కు వెళ్లిన జగన్ ఎన్ని పరిశ్రమలు తెచ్చారో అమర్నాధ్ చెప్పాలని డిమాండ్ చేశారు.వైసీపీ నాయకులు వ్యవహారశైలి మార్చుకోకపోతే కేవలం ఒక్క సిటు కె పరిమితం అవుతారు అని జోష్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలంలోనే సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి చేస్తుంది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతుంది. సీఎం చంద్రబాబు రాయలసీమను రతనాల సీమాగా మారుస్తున్నారని అన్నారు.అమర్నాధ్ అన్ని తెలుసుకొని మాట్లాడాలి లేకపోతే ప్రజలే మరింత బుద్ధి చెబుతారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లను విమర్శించే స్థాయి అమర్నాథ్ కు లేదు అమ్మారు. దమ్ముంటే అమర్నాధ్ చర్చకు రావాలి కూటమి ఏమి చేసిందో చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. నువ్వు చర్చకు రాకపోతే కాగితం పులిలా మిగిలిపోతావని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపులు లేవు. తప్పు చేసినవారిపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జాబ్ కెలాండర్ పేరుతో యువతను మోసం చేశారని. యువత ను గంజాయికి, మత్తుపదార్ధాలు కు బానిసలను చేశారు అని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంది అని చెప్పారు. వైసీపీ నాయకులు ఎప్పుడు వచ్చిన చర్చకు మేము సిద్దంగా ఉన్నాము అని సవాల్ విసిరారు.

## డ్రగ్స్ కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ నిఘా

### గంజాయి, మత్తు ఇంజక్షన్ల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం -ఒకరు అరెస్టు..4 కిలోల గంజాయి, 900 పెంటాజోసిన్ ఇంజెక్షన్లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని డ్రగ్స్ కార్యకలాపాలను నియంత్రించడానికి టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.. ప్రత్యేకంగా గంజాయి, మత్తు ఇంజక్షన్లు, మాత్రలను రవాణా చేస్తున్న విక్రయిస్తున్న వారిపై నిఘా పెట్టారు.. తాజాగా గంజాయి మత్తు ఇంజక్షన్లను రవాణా చేస్తున్న ఒకరిని అరెస్ట్ చేశారు.. టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు, అప్పలనాయుడులకు అందిన సమాచారం మేరకు ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టాస్క్ ఫోర్స్ ఎస్ఐ భరత్ కుమార్ రాజు తన బృందంతో కలిసి దాడులు నిర్వహించారు.. ఈ మేరకు బిపిన్ కుమార్ ఘోష్ ఆసిఫ్ అలియాస్ పెందుర్తి రాజును అదుపులోకి తీసుకున్నారు.. అతని వద్ద నుండి 4 కిలోల గంజాయి, పెంటాజోసిన్ ఇంజెక్షన్లు - 900 ఆంపిల్స్, బటన్ నైఫ్, టూ వీలర్, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితుడ్ని ఎయిర్పోర్ట్ పోలీసులకు అప్పగించారు

## ఒక్క పారిశ్రామికవేత్త కూడా పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదు



బొబ్బిలి ఆగస్ట్ 2 ప్రభాతవార్త

సింగపూర్ పర్యటనలో ఒక్క పారిశ్రామికవేత్త కూడా ముందుకు రాలేదని మాజీ బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్న అప్పలనాయుడు అన్నారు. శనివారం తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు పర్యటన సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం ఆంక్షలు పెట్టిన ప్రజల హాజరయ్యారు. మాజీ మంత్రి సహ కాని గోవర్ధన రెడ్డిని ప్రసన్న కుమార్ రెడ్డిని పరామర్శించే కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవాలని చూసిన ప్రజలు ఆంక్షలను లెక్కచేయకుండా జగన్మోహన్ రెడ్డిని చూడాలని వచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ సీనియర్ వైఎస్ఆర్ సీపీ నాయకులు జిల్లా పార్టీ కార్యదర్శి సంపంగి వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్..జగదీశ్వరి

కురుపాం, ఆగస్ట్ 2,ప్రభాతవార్త



అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి ప్రారంభించారు. శనివారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకం ద్వారా రైతులకు 2025-26 సంవత్సరానికి మొదట విడతగా రైతులకు వారి ఖాతాలో 7000 జమ చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం 14 వేలు కలిపి 3 విడతల కింద సంవత్సరానికి 20,000 రైతులకు అందించడంజరుగుతుందని న్నారు. ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, వైస్ చైర్మన్ గౌరీ శంకర్, ప్రత్యేక అధికారి ధర్మచంద్రారెడ్డి, అరకు పార్లమెంటు రైతు అధ్యక్షులు దేవకోటి వెంకట నాయుడు, ఏడి అన్నపూర్ణ, రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వల లావణ్య, రాష్ట్ర తూర్పు కాపు డైరెక్టర్ శేఖర్ పాత్రుడు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పశువుల్లో పునరుత్పత్తిపై దృష్టి సారించాలి : పశు వైద్యాధికారిణి గాయత్రి



వేపాడ, ఆగస్టు2, ప్రభాతవార్త

పశువుల్లో పునరుత్పత్తిపై రైతులు దృష్టి సారించినప్పుడే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని మండల పశువైద్యాధికారిణి కోరాడ గాయత్రి సూచించారు. శనివారం నీలకంఠరాజపురం పాలకేంద్రం ఆవరణలో ఉచిత పశు ఆరోగ్య, గర్భకోసవ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు.మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గుబాబు, స్థానిక గోపాలమిత్ర, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

గరుగుబిల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త



ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సుపరిపాలనకు సోపానాలని కురుపాం నియో జకవర్గ: శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాది విజయాల పై పాలన సువరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై మండల పరిధిలోని వల్లరిగుడబ గ్రామంలో శనివారం కురు పాం నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితోపాటు, మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు, రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రావు పురుషోత్తంనాయుడు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), ముదిలిబాబు విజయవాంకు సం, గ్రామ పంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు తదితరులు ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరి యు రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ ము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, అంబటి తవిటినాయుడు (రాంబాబు), ముదిలిబాబు విజయవాంకు సం,గ్రామ పంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఫలితాల్లో స్టేట్ 4వ ర్యాంక్ సాధించిన గుల్ల మృత్యుంజయనాయుడు



గరుగుబిల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త

కానిస్టేబుల్ ఫలితాల్లో స్టేట్ 4వ ర్యాంక్ విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో గరుగు బిల్లి మండలం చిలకాం గ్రామానికి చెందిన గుల్ల మృత్యుంజయనాయుడు సత్తా చాటాడు. ఏపీఎస్పీ కేటగిరీలో స్టేట్ 4వ ర్యాంక్ సాధించాడు. ఐఆర్ బెటాలియన్ ఎచ్చెర్లలో ఉద్యోగం సంపాదించాడు. వ్యవసాయం చేస్తూ తన తల్లిదండ్రులు చదివించారని.. వారి కలను సాకారం చేసినందుకు ఆనందంగా ఉందని తెలిపాడు.

## అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి



పార్వతీపురం, ఆగస్టు02, ప్రభాతవార్త:

పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతూ, అక్రమాస్తులు సంపాదించిన, గతంలో సస్పెండ్ అయి ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లా డివిజనల్ మైన్స్ అండ్ జియాలాజి అధికారి అంబాల శ్రీనివాసరావుపై ఏసీబీ విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని జిల్లా క్వారీ యజమానుల సంఘం ముఖ్యమంత్రి ఆఫీసులో లిఖితపూర్వకం గా ఫిర్యాదు ఇచ్చినట్లు ప్రకటనలో తెలిపారు. ఈ ఫిర్యాదులో ఈయన మన్యం జిల్లాలో ఉద్యోగంలో చేరినప్పటి నుంచి క్వారీ యజమానులను వేధింపులకు గురి చేస్తూ ఈ ప్రాంతంలోని క్వారీ యజమానులను బెదిరించి పెద్దఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు



చీపురుపల్లి మే 2 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారధ్యంలో పనిచేస్తుందని చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారంచీపురుపల్లి మండలం పీపీ పాలవలసలో అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో అవిశ్రాంతం గా కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామునాయుడు మాజీ ఆర్‌జిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు గడి సన్యాసి అప్పలనాయుడు వ్యవసాయ శాఖ ఏడి కోటేశ్వరరావు పలి రెడ్డి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు పిల్లలకు శ్రేయస్కరం

కురుపాం, ఆగస్టు2,ప్రభాతవార్త



తల్లి పాలు పిల్లలకు శ్రేయస్కరం అని కురుపాం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి జి.రజని దుర్గ అన్నారు. శనివారం కురుపాంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ అంగనవాడి 3వ కేంద్రం వద్ద నుండి ఐసీడీఎస్ కార్యాలయం వరకు నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను గుర్భి గర్భిణీలకు బాలింతలకు అవగాహన నిర్వహించారు. ఐసిడిఎస్ సిబ్బంది భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు సరోజ, సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే

బొబ్బిలి, ఆగస్టు 2 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ వ్యవసాయ అధికారులు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ఎమ్మెల్యే ఆర్‌వీఎస్ కే రంగారావు ప్రారంభించారు. శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సూపర్ సిక్స్‌లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో 35054 మంది రైతులు ఈ పథకం లబ్ధి పొందుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేశారు. ఇటువంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు డివిజనల్ వ్యవసాయ అధికారి ఏ.మోహనరావు, వ్యవసాయ అధికారి మజ్జి శ్యాంసుందర్. ఏపీ ఓ.సూర్య నారాయణ. గూడా చైర్మన్ లక్ష్మి నాయుడు, అల్లాడ భాస్కరరావు మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు పాల్గొన్నారు.


## జిందాల్ బినామీలను గుర్తించింది లోక్ సత్తా పార్టీ

శృంగవరపుకోట,జులై2,ప్రభాతవార్త

జిందాల్ బినామీలను గుర్తించింది లోక్ సత్తా పార్టీని లోక్ సత్తా నియోజకవర్గ అధ్యక్షులు కాండ్రేగుల ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమ కోసం 2007లోన జరిగిన భూసేకరణలో ఎన్నో అవకతవకలు జరిగాయని జరుగుతున్న భూములు లేకపోయినా అప్పట్లో కొందరు ప్రజా ప్రతినిధులు తమ స్వంత ప్రయోజనాల కోసం 12మంది బినామీలను సృష్టించి రూ. 36లక్షల కాజేశారని తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోకపోతే మళ్లి లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని నియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ తెలిపారు.

## తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం

గరివిడి ఆగస్టు,2 ప్రభాతవార్త



తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం, శ్రేష్ఠమైనవని గరివిడి ఐసిడిఎస్‌సిడి పిఓ ఎస్.అరుధ అన్నారు. ప్రతీ తల్లి తమ చిన్నారులకు పాలు అందించి వారి ఎదుగుదలకు బాటలు వేయాలని కోరారు. మండలంలోని చుక్కవలస, శేరిపేట, నడి పేన పేట గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగేందుకు మాతృమూర్తి పాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయన్నారు. పుట్టిన ప్రసవించే తల్లులకు పాలు ప్రాధాన్యత వివరించాలని ఆమె అన్నారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మల్లాజ్యోష్యుల జ్యోతి, శకుంతల, భారతి అంగన్వాడీ వర్కర్స్, పాల్గొన్నారు.

## పరిశ్రమల మూసివేత, ప్రాజెక్టుల నత్తనడకపై ప్రజా చైతన్యం రావాలి

### ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసా

గరివిడి ఆగస్టు,2 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర వెనుకబాటు, పరిశ్రమలు మూసివేత, ప్రోజెక్టుల నత్తనడక నిధుల కొరత, చారిత్రక కట్టడాల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసా అన్నారు. శ్రీరాం నగర్ ఎస్.డి.ఎస్.స్వయం ప్రతిపత్తి కళాశాల ప్రాంగణంలో శనివారం కె. మురళి బాబు అధ్యక్షతన చీపురుపల్లి నియోజకవర్గ స్థాయి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రాంతీయ సదస్సు జరిగింది. సదస్సులో శ్రీనివాసా మాట్లాడుతూ శాస్త్రీయ పరిశీలన అనే అంశంపై ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ప్రశ్నించే తత్వం రావాలన్నారు. జెవివి జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు, రాష్ట్ర సమతా విభాగం కన్వీనర్ నిర్మల, సాహితీ సంస్థ ప్రతినిధి చీకటి దివాకర్, జెవివి ప్రతినిధి బాద్యులు డి.రాము, ఏ.సత్య శ్రీనివాస్ గొర్లె పద్మావతి, ఎం.రఘునాధరాజు తదితరులు పాల్గొన్నారు.



## కన్నీరు కార్చిన ప్రతి ఒక్కరిని ఓదార్చిన ఎమ్ఎల్ఏ

రామభద్రపురం, ఆగస్టు,2 ప్రభాతవార్త

పిఎసిఎస్ ప్రెసిడెంట్ పారన్నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబీనాయన రామభద్రపురం మండలం, కొత్తరేగ గ్రామంలో కీ.శే. రెడ్డి పారన్నాయుడు (పిఎసిఎస్ ప్రెసిడెంట్) స్వగృహ మందు వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు మడక తిరుపతి, టీడీపీ నాయకులు, ఉన్నారు.

## తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా

దత్తిరాజేరు, ఆగస్టు 2, ప్రభాతవార్త



తల్లిపాలు.బిడ్డకుపట్టడం వల్లతల్లి పిల్ల ఆరోగ్యంగా ఉంటారని హెల్త్ సూపర్వైజర్ లక్ష్మీ అన్నారు. మండలంలోని పాచలవలస అంగన్వాడీ టు కేంద్రంలోని ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్‌వి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం తల్లిపాలు బిడ్డకు హక్కు మొదటి టీకా తల్లికి కూడా శారీరకంగా మానసికంగా ఆర్థికంగా రక్షణ లభిస్తుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సుజాత ఏఎన్ఎం. లలిత యల్‌హెచ్ పి.శిరీష ఆశా గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



## రైతు గెలవాలి వ్యవసాయం నిలవాలి : ఎమ్మెల్యే

పార్వతీపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

రైతు గెలవాలి.. వ్యవసాయం నిలవాలనేది తెలుగుదేశం ప్రభుత్వం నినాదం, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. సీతానగరం గుచ్చిమి గ్రామంలో అన్నదాత సుఖీభవ రైతు సదస్సులో ఆయన పాల్గొన్నారు. రైతులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఏడాదికి 20,000 అన్నదాత సుఖీభవ సాయం, ఇప్పుడు 7000 అక్టోబర్లో మరో 7000 జనవరిలో 6000 చొప్పున కేంద్ర ప్రభుత్వంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, కౌలు రైతులకు కూడా రెండు విడతల్లో 20000 మొత్తం జమ చేస్తారని వెల్లడించారు. ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ

### సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలిన కూటమి -వైఎస్సార్ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

మెరకముడిదాం, ఆగస్టు 2, ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి, అధికారం చేజిక్కిం చుకున్న తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వెన్ను చూపిందని మాజీ మంత్రి శాసన మండలి విపక్ష నేత బొత్స సత్య నారాయణ అన్నారు. శనివారం గర్భాం ఎస్.కె.కన్వెన్షన్ హాల్లో వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అని ఊదరగొట్టిన తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని, కంటి తుడుపు చర్యగా కొన్ని హామీలు మాత్రమే అమలుపరిచి మిగతా హామీల అమలు చేయలేక చేతులెత్తేసిందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కోట్ల వెంకట్రావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిరివూరి రమణ రాజు, మండల అధ్యక్షులు తాడ్డి కృష్ణవేణి, వైఎస్ఆర్సిపి మండల పార్టీ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, చీపురుపల్లి నియోజకవర్గ యువ నాయకులు బొత్స సందీప్, మండల ఉపాధ్యక్షులు తలచుట్ల హరిబాబు, పప్పల కృష్ణమూర్తి, సత్తారు జగన్మోహన్రావు, సర్పంచులు బూర్లె నరేష్ కుమార్, సారికి తమ్మి నాయుడు, సంగం రెడ్డి లక్ష్మి, కర్రోతు నాగేశ్వరరావు, గరుగుబిల్లి ఎంపీటీసీ చిరంజీవి నాయుడు, మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : టిడిపి సీనియర్ నాయకుడు రవి శేఖర్



నెల్లిమర్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త

రైతు సంక్షేమమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీల కుడు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ యోజన, రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ కార్యక్ర మం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సత్తివాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవి శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్లోని వారణాసి నుంచి ప్రధానమంత్రి మోడీ, ప్రకాశం జిల్లా దర్శి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ప్రారంభించిన వేడుకలను రైతుల తో కలిసి రవి శేఖర్, టిడిపి నాయకులు వీక్షించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు వెంకటరమణ, అధికార ప్రతినిధి తాడి సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల కమిటీ అధ్యక్షుడు నల్లం శ్రీనివాస రావు, పార్టీ నాయకులు కోరాడ శ్రీనివాసరావు, చింతపల్లి వెంకటరమణ, రెల్లి వెంకటేష్, పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోర్టులతో కార్మిక రంగానికి తీవ్ర నష్టం : ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు

నెల్లిమర్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు కార్మికులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జే.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక అమరవీరుల భవనంలో ఐఎఫ్టియు జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు కలిగే అనర్థాలను వివరించారు. ట్రేడ్ యూనియన్ చట్టంలో జరిగిన మార్పులు ఎంత కార్మిక వ్యతిరేకంగా ఉన్నాయో ఆయన తెలిపారు. పారిశ్రామిక వివాదాల చట్టం స్థానంలో తెచ్చిన పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో ఇన్స్పెక్టర్ స్థానంలో ఫెసిలిటేటర్ వచ్చి కార్మికుల పక్షాన ఉన్న అధికారాలను నీరుగార్చిన విషయాన్ని సోదాహరణంగా వివరించారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఆర్.అప్పలరాజు అధ్యక్షత వహించారు. తరువాత ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు కాళ్ళ అప్పలసూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గతి తార్కిక భౌతిక వాదం అనే అంశంపై పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు యం.లక్ష్మి బోధించారు. ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.గీత క్లాసులకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.

## రైతులకు డబుల్ సంక్షేమంతో పట్టలేని సంతోషం : మంత్రి

సాలూరు, ఆగష్టు 2 ప్రభాతవార్త



కూటిమ ప్రభుత్వం ఇచ్చిన సూపర్ 6 హామీలను నెరవేర్చే భాగంలో అన్నదాత సుఖీభవ ఇంకా పిఎం కిషాన్ పథకం శనివారం పట్టణ మెంటాడవీధి కోదండరామ కల్యాణ మండపం వేధికగా మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ద్వారా 20 వేలు ఆర్థిక సాయంలో భాగంగా మొదటి విడతగా 7 వేలు నేరుగా రైతులు అకౌంట్లో జమ అవుతాయన్నారు. మంత్రి సంధ్యారాణి,ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా రైతులకు చెక్కు పంపిణీ చేశారు.డిసిసిబి చైర్మన్ కిమిడి.నాగార్జున,మాజీ ఎమ్మెల్యే భంజ్ దేవ్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, ఏఓ శిరీషా,ఏంఎంసీ ముఖీ సూర్యనారాయణ,వైస్ చైర్మన్ సింహచలం, ఇంకా ప్రజాప్రతి నిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## బెంగాల్ కూలీలతో విత్తనాలు డబ్బు రెండు ఆదా

మక్కువ, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలో వరి నాట్లు వేసేందుకు పశ్చిమ బెంగాల్ నుండి కూలీలు వలసగా వస్తున్నారు. బెంగాల్ రాష్ట్రంకు చెందిన పురుషులు వరి నాట్లు వేసేందుకు ఈ ప్రాంతానికి వస్తూ ఉంటున్నారు. మండలంలోని మార్కొండ పుట్టి పంచాయతీ పరిధిలో పెదఘూశిల గ్రామానికి చెందిన తాడ్డి వెంకట శ్రీనివాస రావు అనే రైతు ఈ కూలీలను పొలంలో వరి నాట్లు వేసేందుకు తీసుకువచ్చారు.బెంగాల్ కూలీలు చేసే పనితో ఒక బస్తా వరి నారు మూడు ఎకరాలకు, స్థానిక కూలీలు వేస్తే ఎకరాకు ఒక బస్తా పడుతుంది. బెంగాల్ వాళ్ళతో నాట్లు వేయడం వలన రైతుకు ఒకవైపు విత్తనం పొదుపుతో పాటు కూలీలు మదుపు కూడా తగ్గుతుందని, అలాగే దిగుబడి కూడా అధికంగా వస్తుందని రైతు వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ఒక బస్తా వరి నారు తీసి నాటు వేయడానికి వీరికి 4000 కూలి రేటు అవగా ఇక్కడ సుమారు 6000 నుండి 7000 పలుకుతుండడంతో అక్కడ కూలీల ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారు ఆంధ్రప్రదేశ్ రావడానికి మొగ్గు చూపుతూ వలస వస్తూ ఉంటున్నారు. వరి నాట్లు లైనింగ్ ప్రకారం వేయడంలో బెంగాల్ కూలీలు వేసినంతగా స్థానిక రైతులు వేయలేకపోవడంతో వాళ్ల వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు. పెట్టుబడి తగ్గడంతోపాటు అధిక దిగుబడులు సాధించవచ్చు అని పలువురు రైతులు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years



## అన్ని నియోజకవర్గాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్ వెల్లడి

విజయనగరం, ఆగస్టు 2, ప్రభాతవార్త ప్రతినిధి



వి.ఎం.ఆర్.డి.ఏ పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆ సంస్థ చైర్ పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. విజయనగరంలో ఎం.ఎల్.ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్‌తో కలిసి ఆయన శనివారం పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. విజయ నగరంలోని పిఎస్ఆర్ కాలనీలో 1.50 విస్తీర్ణం కలిగిన ఉద్యాన వనాన్ని 44.00 లక్షల రూపాయల ఖర్చుతోనూ, కణపాక అయ్యన్నపేట ఫేజ్-1లో ఉన్న గాంధీ ఉద్యాన వనంలో సుమారు రూ.36.00 లక్షల ఖర్చుతో నడకదారుల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే పిల్లల ఆట వస్తువులు, ఓపెన్ జిమ్, సిట్టింగ్ బెంచ్‌లు, షటిల్ కోర్టు తదితర సదుపాయాల కల్పనకు, అలాగే సుమారు 7.12 కోట్ల రూపాయల ఖర్చుతో సీతం ఇంజనీరింగ్ కాలేజీ నుంచి జేఎన్‌టియు కాలేజ్ జంక్షన్ వరకు 1.45 కి.మీ పొడవున 80 అడుగుల వెడల్పు గల బృహత్ ప్రణాళిక రహదారి విస్తరణ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చైర్పర్సన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ వివిఎంఆర్డిఏ పరిధిలోని అన్ని నియో జకవర్గాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని వెల్లడించారు, ప్రధానంగా రహదారులతో పాటు పార్క్‌లను మరింత ఆహ్లాదం కలిగించే విధంగా అభివృద్ధి చేసే నిమిత్తం నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదన్ రావు, కార్యనిర్వహక ఇంజనీర్ దుర్గా ప్రసాద్, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌చే ఎంఇఓకు అవార్డ్



కురుపాం, ఆగస్ట్2, ప్రభాతవార్త

మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా కురుపాం ఎంఈఓ ఎన్. సత్యనారాయణ, సిఆర్పి ఆకుల మాధవి శనివారం కలెక్టరేట్లో అవార్డును అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన 6 ఇండికేటర్స్‌లో మన్యం జిల్లాలో 100% లక్ష్యం సాధించినందుకు గాను అవార్డు అందజేశారని అవార్డు మరికొంత బాధ్యతలు పెంచిందని మండలాన్ని విద్యారంగంలో అన్ని విధాలుగా ముందు ఉంచడానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అవార్డును అందుకున్న ఎంఈఓ సత్యనారాయణకు సిఆర్పి మాధవికి పలువురు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు అభినందించారు.

## పెద్దగెడ్డ రిజర్వాయర్ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



పాచిపెంట, ఆగస్ట్2, ప్రభాతవార్త

పాచిపెంట కుత వేటి దూరంలో ఉన్న పెద్దగడ్డ జలాశయం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని శిశు సంక్షేమ గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. రిజర్వాయర్ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం మాట్లాడుతూ రైతులకు కూటం ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు ఎల్లవేళలా రైతు శ్రేయస్ కొరకే నిరంతరం పని చేస్తారని రైతే రాజు దేశానికి వెన్నుముకని రైతులను కొనియాడారు. మంత్రి మాట్లాడుతూ పెద్దగడ్డ రిజర్వాయర్ నుండి 30 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని, దీని ద్వారా మొత్తం 12, 221 ఎకరాల పంటలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా మూడు మండలాలకు సాగునీరు అందుతుందిని అన్నారు. ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ, పెద్దగడ్డ నీటి సంఘం అధ్యక్షురాలుప్రతినిధి గంగరాజు మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బలరాం మండల టిడిపి అధ్యక్షుడు యుగంధర్ యువత అధ్యక్షులు కనక బాబు ఏఎంసి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి పి ఈశ్వరరావు పి నర్సింగరావు స్థానిక వైస్ సర్పంచ్ పల్లెడ వెంకటరమణ పాల్గొన్నారు.

## డబ్బులు పోగుచేసుకున్నారు - రహదారి బాగుచేసుకున్నారు

సాలూరు, ఆగస్ట్2, ప్రభాతవార్త



ప్రభుత్వాలు మారుతున్న గిరిజను కష్టాలు మాత్రం తీరడంలేదు ఎన్నో గిరిజన గ్రామాలలో కనీస మౌలిక వసతులు లేక అల్లాడుతున్నారు. అలాగే సరైన రహదారి లేక పోవడంతో విద్య వైద్యం అందక ఉసూరు మంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వద్ద తమ గోడు చెప్పుకున్నారు. ఎవరైనావచ్చి తమ సమస్యను పరిష్కరించి పుణ్యం కట్టు కుంటారని ఎంతో ఎదురు చూశారు. ఇంక లాభం లేదని ఆ గ్రామ ప్రజలు సొంత నిధులతో రోడ్డు బాగు చేసుకుంటున్నారు. ఇంకా వివరాల్లోకి వెళితే సాలూరు మండలం జిల్లేడువలస పంచాయతీ బెల్లపాక గ్రామ గిరిజనులు ఇంటింటికి తమకు తోచినంత డబ్బులు (చందాలు) రూపంలో పోగుచేసుకొని కరడవలస నుండి బెల్లపాక గ్రామం వరకు రోడ్డు బాగుచేసుకుంటున్నారు. ఈ విషయాన్ని ప్రజాసంఘ నాయకులకు అక్కడ గిరిజనులు తెలియడంతో వారు విలేకరులకు తెలియజేశారు.

## ఇచ్చిన హామీలు గాలికి వదిలిన కూటమి ప్రభుత్వం

గుర్ల,ఆగస్టు 2 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలి అధికారం చేపట్టిన తరువాత విస్మరించిందని మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పిటిసి సీర అప్పల నాయుడు అన్నారు శనివారం గుజ్జింగివలస గ్రామంలో బాబు ష్యూరోటీ మోసంగ్యారంటీ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు ఎగ్గొడుతూ ప్రజలకు అవాక్కులు, చవాకులు చెప్పి ప్రజలను నమ్మించి ప్రయత్నంచేస్తున్నారని ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. వైసీపీ నేతలు తోట తిరుపతిరావు, బెల్లాన బంగారు నాయుడు, కెంగువ మధుసూదనరావు, గ్రామ పెద్దలు రెడ్డి అప్పల నరసయ్య,భాస్కరరావు, మురళీ ధరరావు,అట్టాడ రామకృష్ణ,అప్పలరాజు, లక్ష్మి నాయుడు, వెంపడాపు సూర్యనారాయణ పాల్గొన్నారు.



## బాబు షూరిటీ మోసం గ్యారంటీ

బలిజిపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

బలిజిపేట మండలం పెదపెంకి గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో జరిగింది కూటమి ప్రభుత్వం ఏర్పడి సుమారు నెలరోజులు అయినప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోవడం లేదని మోసం జరిగిందని చెప్పారు అరకొర నిధులను అన్నదాత సుఖీభవ అందిస్తున్నారు. యువతకి 3000 ఇస్తామన్నారు ఇప్పటికీ ఇవ్వలేదు ఆడబిడ్డ నిధి కింద 1500 ఇస్తామన్నారు మోసం చేశారు ఎంపీపీ గుడివాడ నాగమణి వైస్ ఎంపీపీ సాయిరాం పాలవలస మురళి జెడ్పిటిసి రవి గులిపల్లి రామారావు సర్పంచ్ నగరి పాపారావు ఎంపీటీసీ గులిపల్లి సునీత వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్సీపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మండల తెలుగు యువత అధ్యక్షుడిగా మౌళి వర్మ

భోగాపురం, ఆగస్టు 2, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అనుబంధ భోగాపురం మండల తెలుగు యువత అధ్యక్షుడిగా మండలంలోని సవరవిల్లి గ్రామానికి చెందిన పార్టీ యువ నాయకుడు శిరువూరి మౌళి వర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మౌళి వర్మ నియామకాన్ని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు ప్రకటించారు. మౌళి వర్మ గత పది ఏళ్ళకాలంగా పార్టీ లో కొనసాగుతూ సేవలు అందిస్తున్నారు. మౌళి వర్మ మాట్లాడుతూ పార్టీ అధినాయకులు తనకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా నిర్వర్తిస్తానని, పార్టీ అధినాయకులు కర్రోతు బంగారు రాజు, మండల కమిటీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.

## సవరవిల్లిలో బోరు ఏర్పాటుకు శంకుస్థాపన



భోగాపురం,ఆగస్టు 2, ప్రభాతవార్త

మండలంలోని సవరవల్లి పంచాయతీ ఎస్సీ కొలనీ స్మశానవాటికలో బోరు ఏర్పాటుకు సర్పంచ్ ఉప్పాడ విజయ భాస్కర్ రెడ్డి శనివారం లాంఛనంగా భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ బోరు ఏర్పాటుకు ఎంపీపీ ఉప్పాడ అనూష రెడ్డి నిధులను మంజూరు చేశారు. ఎంపీటీసీ పట్నా తాతయ్యలు, మాజీ వైస్ ప్రెసిడెంట్ పూసర్ల వెంకటరమణ, కొచేర్ల సత్యనారాయణ, వైసీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



# ప్రో కబడ్డీకి రంగం సిద్ధం

## 29 నుండి ప్రారంభం

### విశాఖ సహా సహా 4 నగరాల్లో టోర్నీ

### తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య తొలి మ్యాచ్

**న్యూఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పికెఎల్) 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు నిర్వాహకులు ప్లాన్ రెడీ చేశారు. ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ ప్రోలీగ్ టోర్నమెంట్ ఈ నెల 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. పికెఎల్ టోర్నమెంట్ ఈ నెల 29 నుండి అక్టోబర్ 23 వరకు నాలుగు నగరాల్లో జరుగనుంది. వైజాగ్‌లో మొదటి విడత మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై, చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ఇందులో భాగంగా వైజాగ్ (ఈ నెల 29 నుండి సెప్టెంబర్ 11 వరకు), జైపూర్ (సెప్టెంబర్ 12, 28), చెన్నై (సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 12 వరకు), ఢిల్లీ (అక్టోబర్ 13 నుండి 23 వరకు) మొత్తం 108 లీగ్ దశ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా, ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. డిఫెండింగ్ చాంపియన్స్ హర్యానా స్టీలర్స్ ఈ నెల 31న బెంగాల్ వారియర్స్ మ్యాచ్‌తో టైటిల్ వేటను మొదలుపెట్టనున్నారు. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వాహకులు ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు.

### వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌గా

# భారత్ మహిళల టీం

## రెండోసారి దక్కిన టైటిల్.. ఫైనల్‌కు పురుషుల జట్టు

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మహిళా జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే భారత్ పురుషుల జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారత్ మహిళల జట్టు టైటిల్‌ను గెలుచుకోవడం వరుసగా ఇది రెండోసారి. ఈ టోర్నీలో రెండు స్వర్ణాలు, మూడు రజతాలు, ఒక కాంస్యంతో సహా మొత్తం ఆరు పతకాలను సాధించింది. ఇక హెవీవెయిట్ రెజ్లర్ లాకీ 110 కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో భారత్ పురుషుల జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లి, వ్యక్తిగత ప్రపంచ టైటిల్ కోసం పోటీలో నిలిచింది. 43 కిలోల విభాగంలో రచన స్వర్ణంతో ప్రచారాన్ని ప్రారంభించడంతో భారత మహిళల పతకాల జోరు ప్రారంభమైంది. ఆమె ఫైనల్‌లో చైనాకు చెందిన జిన్ హువాంగ్‌ను ఓడించింది. ఆ తర్వాత కొద్ది సేపటికే, అశ్విని విష్ణోయ్ 65 కిలోల బరువు విభాగంలో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ముఖయ్యో రఖిమ్జోనోవాపై నిర్ణయాత్మక విజయంతో రెండవ బంగారు పతకాన్ని జోడించింది.



57 కిలోల ఫైనల్‌లో కజకిస్తాన్‌కు చెందిన మధ్ధియా ఉస్మానోవా చేతిలో ఒక పాయింట్ తేడాతో ఓడిపోయిన తర్వాత రజతం సాధించిన మోనితో భారతదేశం బలమైన ప్రదర్శన కొనసాగింది. 73 కిలోల విభాగంలో, చైనాకు చెందిన వెంజిన్ క్యూ చేతిలో ఓటమితో ముగిసిన పట్టుదల ప్రచారం తర్వాత కాజల్ కూడా రజతంతో సంతృప్తి చెందింది. కోమల్ వర్మ 49 కిలోల విభాగంలో కాంస్య పతకంతో తన ప్రదర్శనను ముగించింది, తన పతక పోరులో అన్వెలినా బుర్కినాను ఓడించి భారతదేశం యొక్క ఐదవ పతకాన్ని కైవసం చేసుకుంది. ఆ ఊపు ఇప్పటి వరకు కొనసాగింది. భారత్‌కే చెందిన యషిత 61 కిలోల విభాగంలో ఫైనల్‌కు చేరుకుంది. సాంకేతిక ఆధిపత్యం ద్వారా ఆమె డిఫెండింగ్ ఛాంపియన్ అమెరికాకు చెందిన తైనా ఫెర్నాండెజ్ చేతిలో ఓడిపోయింది. కానీ ప్రశంసనీయమైన రజతం సాధించింది. 69 కిలోల కాంస్య పతక పోటీలో, మనీషా ఉక్రెయిన్‌కు చెందిన సోలోమియా పెట్రివ్‌ను ఓడించలేక పోయింది.

# మకావు ఓపెన్‌లో భారత్‌కు డబుల్‌హార్ట్ బ్రేక్

## తరుణ్, లక్ష్యసేన్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** 2025మకావు ఓపెన్ సూపర్ 300లో భారత బ్యాడ్మింటన్‌కు ఇది నిరాశపరిచే రోజు. శనివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆటగాళ్లు మానేపల్లి తరుణ్, లక్ష్య సేన్ ఇద్దరూ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో ఓటమిపాలై మకావులో టైటిల్ ఆశలకు ముగింపు పలి కారు. అంతకుముందు రోజు, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 47వస్థానంలోఉన్న తరుణ్ గంటా 21 నిమిషాల పాటు సాగిన మూడు గేమ్‌ల ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో మలేషియాకు చెందిన జస్టిన్ హోహ్ చేతిలో ఓడిపోయాడు. మొదటి గేమ్‌ను చేజిక్కించుకున్నప్పటికీ, నిర్ణయాత్మక మ్యాచ్‌లో వరుస తప్పిదాల నుండి కోలుకోలేక తరుణ్ చివరికి 21-19, 16-21, 16-21 తేడాతో ఓడిపోయాడు. 23 ఏళ్ల భారతఆటగాడు పటిష్టంగా ఆట ప్రారంభించి తొలి గేమ్‌లో 11-6 ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. హోహ్18 పాయింట్లతో తిరిగి సమంచేసినప్పటికీ, తరుణ్‌మంచి ప్రదర్శ నతో మొదటి గేమ్‌ను స్పష్టమైన స్ట్రెయిట్ రిటర్న్‌తో ముగించాడు. కానీ మలేషియా ఆటగాడు రెండవ గేమ్‌లో పరిస్థితిని మార్చాడు, తరుణ్ తప్పుగా అంచనా వేసిన షాట్లు, అనవసరమైన తప్పిదాలను సద్వినియోగం చేసుకున్నాడు. నిర్ణయాత్మక మ్యాచ్‌లో, తరుణ్ మళ్ళీ ప్రారంభంలోనే ముందంజలో ఉన్నాడు కానీ ప్రత్యర్థి ఒత్తిడి తట్టుకోలేకపోయాడు. హోహ్ ఆట మధ్యలో విరామం తర్వాత ముందుకు దూసుకెళ్లి, తెలివైన డ్రాప్ షాట్‌తో మ్యాచ్‌ను ముగించాడు. ఇక టోర్నమెంట్‌లో భారత్ యొక్క అగ్ర ఆశ అయిన లక్ష్య సేన్, ఇండోనేషియాకు చెందిన రైజింగ్ స్టార్ అల్వి ఫర్హాన్ చేతిలో 45 నిమిషాల కంటే తక్కువ వ్యవధిలో 16-21, 9-21 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయాడు. ఆరంభం నుంచే ఫర్హాన్ ఆధిపత్యం చెలాయించాడు. మొదటి గేమ్ తర్వాత, ఇండోనేషియా ఆటగాడు రెండవ గేమ్‌తో ఓడిపోయినా, భారత ఆటగాడు లక్ష్యసేన్‌కు ఊపును పెంచుకునే అవకాశం ఇవ్వకపోవడంతో చివరకు ఓటమి తప్పలేదు. ఈ విధంగా తరుణ్, లక్ష్య ఇద్దరూ ఓటమి పాలవడంతో, మకావు ఓపెన్ 2025లో పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ ప్రచారం సెమీఫైనల్ దశలో ముగిసింది.



### స్టార్ కంటెండర్ ఫైనల్స్‌కు

# మనుష్-దియా

## మహిళల డబుల్స్ మనికా- స్వస్తిక ఓటమి

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్ ఫోజ్ డో ఇగువాకు 2025లో భారతదేశం టేబుల్ టెన్నిస్ చరిత్ర సృష్టించింది. భారతీయ డబుల్స్ జోడీ ఫైనల్స్‌కు చేరుకోవడం ఒక మైలురాయిగా నిలిచింది. బ్రెజిల్‌లో శనివారం జరిగిన ఈవెంట్‌లో భారత ఆటగాళ్ళు మిక్స్‌డ్ డబుల్స్, పురుషుల డబుల్స్ రెండింటిలోనూ ఫైనల్స్‌కు చేరుకోవడం ఇదే మొదటిసారి. మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రపంచ నంబర్ 10, డ్రాలో మొదటి సీడ్‌గా నిలిచిన మనుష్ షా-దియా చిటాలే మంచి సమన్వయాన్ని ప్రదర్శించారు. వారు సెమీఫైనల్లో చిలీకి చెందిన నాల్గవ సీడ్‌జంట నికోలస్‌బుర్గోస్-పౌలినా వేగాను 3-0 తేడాతో ఓడించారు (11-7, 11-2, 11-7). అంతకుముందు, వారు ప్రారంభ రౌండ్‌లో బై పొందారు. క్వార్టర్ ఫైనల్స్‌లో చిలీకి చెందిన గుస్తావో గోమెజ-డానియేలా ఒర్టెగాలను ఓడించారు. ఇక పురుషుల డబుల్స్‌లో, టాప్ సీడ్ భారత జంట మానవ్ ఠక్కర్-మనుష్ షా (ప్రపంచ 10వ ర్యాంక్) ఫైనల్‌కు చేరుకున్నారు. 16వ రౌండ్‌లో జపాన్‌కు చెందిన క్వాలిఫయర్లు సతోషి ఐడా-మిజుకి ఓయికావాపై 3-1 తేడాతో విజయం సాధించి, ఆ తర్వాత క్వార్టర్ ఫైనల్స్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ఫ్లోరియన్ బౌర్రస్సాడ్-లిలియన్ బార్డెట్‌పై 3-2 తేడాతో విజయం సాధించారు. సెమీఫైనల్లో, వారు చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యాన్‌చెంగ్-కువో గువాన్‌హాంగ్‌లను ఐదు గేమ్‌ల హోరాహోరీ పోరులో (5-11, 11-9, 11-6, 8-11, 11-5) ఓడించారు. కాగా మహిళల డబుల్స్‌లో మానికా బాత్రా-స్వస్తిక ఘోష్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు కానీ దక్షిణ కొరియాకు చెందిన జూ చియోన్‌హుయ్-లీ యున్‌హ్యే చేతిలో ఓడిపోయారు. కాగా ఈ స్టార్ కంటెండర్ టోర్నీలో భారత్ సింగిల్స్ ప్రచారం ఇంకా కొనసాగుతోంది. మహిళల సింగిల్స్‌లో మానికా బాత్రా 16వ రౌండ్‌కు చేరుకోగా, పురుషుల సింగిల్స్ డ్రాలో హర్మీత్ దేశాయ్, మనుష్ షా కూడా 16వ రౌండ్‌లోకి ప్రవేశించారు.

# వరల్డ్ ఛాంపియన్‌షిప్: భారత్ టెన్నిస్ జట్లకు అర్హత

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్-2026లో భారత టేబుల్ టెన్నిస్ జట్లుకు చోటు లభించింది. నేపాల్‌లోని ఖాట్మండులో శనివారం జరిగిన 2025 దక్షిణాసియా ప్రాంతీయ ఛాంపియన్‌షిప్‌లలో ఆధిపత్య ప్రదర్శనలు ఇచ్చిన తర్వాత భారత పురుషులు, మహిళల టేబుల్ టెన్నిస్ జట్లు లండన్‌లో జరిగే 2026 ప్రపంచ టీమ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లకు (డబ్ల్యూటిటిసి) అర్హత సాధించాయి. ఐదు దేశాల రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో పోటీ పడిన రెండు భారత జట్లు అజేయంగా నిలిచాయి. బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ మరియు మాల్దీవులపై 3-0 తేడాతో ఒకేలాంటి విజయాలను నమోదు చేసి, గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచాయి. డబ్ల్యూటిటిసి కోసం ఏకైక దక్షిణాసియా కోటాను కైవసం చేసుకున్నాయి. ఆకాష్‌పాల్, రోనిత్ భంజా, అనిర్బన్ ఘోష్, అభినంద్ ప్రధివాధి, మరియు దివ్యాన్ష్ శ్రీవాస్తవలతో కూడిన భారత పురుషుల జట్టు గ్రూప్ దశలో ఒక్క మ్యాచ్ కూడా వదులుకోకుండా 4 టైలలోనూ ఆధిపత్యం చెలాయించింది.



ప్రతి మ్యాచ్ 3-0 స్కోరుతో ముగిసింది, ఇది జట్టు యొక్క సాంకేతిక పదును మరియు వ్యూహాత్మక నియంత్రణను ప్రతిబింబిస్తుంది. అలాగే మహిళల జట్టు ఆధిపత్యాన్ని ప్రతిబింబించింది. కృత్వికా సిన్హా, సెలీనా సెల్వకుమార్, తనీషా కోటేచా, సయాలి వాని మరియు సిండ్రెలా దాస్ లతో కూడిన భారత్ మహిళల జట్టు కూడా అదే ప్రత్యర్థులపై 3-0 తేడాతో క్లీన్ విజయాలు సాధించారు. ఆ జట్టు మ్యాచ్‌లలో స్థిరమైన ఫామ్ మరియు అనుకూలతను ప్రదర్శించింది.


# ట్రంప్‌ను నమ్మొద్దు.. భారత్ ఆర్థిక వ్యవస్థ ఓకే: ఎఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** భారత్‌ది డెడ్ ఎకానమీ అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సంచలన వ్యాఖ్యలను ఆయన సొంత దేశంలోనే అభివృద్ధి చేసిన కృత్రిమ మేధ (ఎఐ) ప్లాట్‌ఫామ్‌లు ఖండించాయి. భారత ఆర్థిక వ్యవస్థ నిర్జీవంగా లేదని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఒకటిగా ఉందని స్పష్టం చేశాయి. భారత దిగుమతులపై 25 శాతం భారీ సుంకం (టారిఫ్) విధిస్తున్నట్టు ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ఈ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన ఐదు ప్రముఖ ఏఐ ప్లాట్‌ఫామ్‌లైన చాట్‌జీపీటీ, గ్రోక్, జెమిని, మెటా ఎఐ, కోపైలెట్‌లను భారత్‌ది డెడ్ ఎకానమీయా? అని ప్రశ్నించింది. దీనికి అవన్నీ ఏకగ్రీవంగా లేదు అనే సమాధానం ఇచ్చాయి. భారత ఆర్థిక వ్యవస్థ చచ్చి పోలేదు, చాలా చురుగ్గా, ప్రతిష్మాత్మకంగా ఉంది అని చాట్‌జీపీటీ చెప్పగా, అసలు ఆ మాటే నిజం కాదు, దానికి పూర్తి భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి అని కోపైలెట్ తేల్చి చెప్పింది. భారత ఆర్థిక వ్యవస్థ పతనం కాలేదు. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉంది అని గ్రోక్ తెలిపింది. భారత ఆర్థిక వ్యవస్థ బలమైన వృద్ధితో దూసుకెళ్తోంది అని జెమిని అంది. అలాగే మెటా ఏఐ కూడా భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు. ఇది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటి అని చెప్పింది. ఇలా అమెరికన్ ఎఐ ప్లాట్‌ఫామ్‌లన్నీ కూడా ఒకే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ మాటలు అబద్ధమని తేల్చేశాయి.




# టెస్లాకు రూ.2,100 కోట్ల ఫైన్

**వాషింగ్టన్, ఆగస్టు 2:** అమెరికాకు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ సంస్థ టెస్లాకు భారీ జరిమానా పడింది. 2019 నాటి రోడ్డు ప్రమాదం కేసులో టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ తప్పిదమే ప్రమాదానికి కారణమని ఫ్లోరిడా కోర్టు నిర్ధరించింది. దీంతో బాధితులకు 242 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో దాదాపు రూ.2,100కోట్లు) చెల్లించాలని కంపెనీని ఆదేశించింది. నాటి ప్రమాదంలో ఓ యువతి మృతి చెందగా.. మరో వ్యక్తి గాయ పడ్డారు. 2019లో ఫ్లోరిడాలోని కీ లార్గోలో ఈ ఘటన చోటు చేసుకుంది. జార్జ్ మెక్‌గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళ్తూ అధునాతన ఆటోపైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యలో తన మొబైల్ ఫోన్ కారులో కింద పడిపోయింది. ఎలాగూ కారు ఆటోపైలట్ మోడ్‌లోనే ఉందని భావించిన జార్జ్.. కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో కారు అదుపుతప్పి పక్కనే పార్క్ చేసి ఉన్న ఓ కారును ఢీకొట్టి ఇద్దరు వ్యక్తుల పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఓ 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద తీవ్రతకు యువతి మృతదేహం 75 అడుగుల దూరంలో ఎగిరిపడింది. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించాయి. దీనిపై సుదీర్ఘవిచారణ తర్వాత తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెలువరించింది. ఈ ప్రమాదానికి గానూ బాధితుల కుటుంబాలకు 329 మిలియన్ డాలర్ల నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆటోపైలట్ వ్యవస్థ తప్పిదం కూడా ప్రమాదానికి ఓ కారణమేనని గుర్తించిన కోర్టు.. ఇందుకు గానూ పరిహారంలో మూడోవంతు అంటే దాదాపు 242 మిలియన్ డాలర్లు టెస్లా కంపెనీ చెల్లించాలని ఆదేశించింది. మిగతా మొత్తం సదరు వాహనడ్రైవర్ ఇవ్వాలని స్పష్టం చేసింది. అయితే, ఈతీర్పుపై అప్పీల్ చేయనున్నట్లు టెస్లా తెలిపింది.




# స్వదేశీ జెట్ ఇంజిన్ల తయారీపై జొమాటో ఆసక్తి

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో వ్యవస్థాపకుడు, సిఇఒ దీపిందర్ గోయల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మద్దతిస్తున్న ఏవియేషన్ స్టార్టప్ ఎల్ఎటి ఏరోస్పేస్ భారత్‌లో సొంత గ్యాస్ టర్బైన్ ఇంజిన్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతోందని చెప్పారు. బెంగళూరులో ఒక ప్రొపల్షన్ రీసెర్చ్ టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో టర్బైన్లు, రోటర్లు, కంట్రోల్ సిస్టమ్స్‌ను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉన్న వారికోసం అన్వేషిస్తున్నట్లు దీపిందర్ గోయల్ తన లింక్డ్‌ఇన్ పోస్ట్‌లో పేర్కొన్నారు. మేడ్-ఇన్-ఇండియా గ్యాస్ టర్బైన్ ఇంజిన్‌ను నిర్మించాలని కంపెనీ లక్ష్యంగా ఉంది. మన ఏరో స్పేస్ రంగంలో కీలక మార్పులకు తాను సిద్ధంగా ఉన్నట్లు దీపిందర్ గోయల్ అన్నారు. స్వదేశీ గ్యాస్ టర్బైన్ ఇంజిన్‌ల తయారీలో భారతీయ ఇంజినీర్లకు పూర్తిగా స్వేచ్ఛ ఇస్తామని, ఒకవేళ విఫలమైనప్పటికీ, వారికి తిరిగి అవకాశాలు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇంజినీర్లకు తగిన ప్రోత్సాహకాలు కూడా ఉంటాయని గోయల్ వెల్లడించారు. గతంలో భారత్ స్వదేశీ గ్యాస్ టర్బైన్ ఇంజిన్ నిర్మించేందుకు ప్రయత్నించిందని, అయితే ఎల్ఎటి మళ్లీ దానికోసం ముందుకొచ్చింది. ఎల్ఎటి ఏరోస్పేస్ పరిశోధనా కేంద్రం దహన, టర్బోమెషినరీ, థర్మల్ సిస్టమ్‌లు, మెటీరియల్స్‌తో కూడిన ప్రయోగశాలలతో ఏర్పాటైంది. ఇక్కడ ఇంజినీర్లు అవసరమైన ఆవిష్కరణలకు వీలు కల్పిస్తుందని దీపిందర్ గోయల్ వివరించారు. కంపెనీ చేపట్టే పరిశోధనలకు ఏ వ్యాపార సంబంధిత వ్యక్తులూ నాయకత్వం వహించరని, ఇంజినీర్ల చేతుల్లోనే వీటి నిర్వహణ ఉంటుందని గోయల్ స్పష్టం చేశారు. కాగా, ఇది వరకు 1986లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ప్రారంభించిన కావేరీ ఇంజిన్ ప్రోగ్రామ్, భారత లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్ కోసం స్వదేశీ జెట్ ఇంజిన్‌ను అభివృద్ధికి పనిచేసింది. సాంకేతిక సవాళ్లు, ఆలస్యం వల్ల ఇది పూర్తవలేదు.




# మెటా తీరుతో ఇతర కంపెనీలు నాశనం

**వాషింగ్టన్, ఆగస్టు 2:** కృత్రిమ మేధ (ఎఐ) విభాగంలో కొత్త ఆవిష్కరణలు చేసేలా ప్రపంచవ్యాప్తంగా టాలెంట్ హంటింగ్ అనూహ్య స్థాయికి చేరుకుంది. ఓపెన్‌ఎఐ అగ్ర నిపుణులను ఆకర్షించడానికి మెటా 100 మిలియన్ డాలర్ల అంటే సుమారు రూ.870 కోట్లు బోనస్‌ను సైతం ఆఫర్ చేస్తున్న తరుణంలో ఆంత్రోపిక్ సిఇఒ డారియో అమోడీ తన ఉద్యోగులకు పంపిన అంతర్గత ఇ-మెయిల్ వైరల్‌గా మారింది. మెటా వంటి పోటీదారుల నుంచి వచ్చే వేతన ఆఫర్లు కంపెనీల సంస్కృతిని నాశనం చేస్తాయని అంతర్గత ఇ-మెయిల్‌లో అమోడీ తెలిపారు. ఇతర కంపెనీలు ఆఫర్ చేసే ఆర్థిక ప్రోత్సాహకాల కంటే ఆంత్రోపిక్ తన మిషన్ పట్ల నిబద్ధతగా వ్యవహరించాలని ఆయన ఉద్యోగులను కోరారు. మెటా అసాధ్యాన్ని సాధ్యం చేయాలనే తప్పుడు ఆలోచనతో ఉందన్నారు. మెటా తీరు ఇతర కంపెనీల సంస్కృతిని నాశనం చేసేలా ఉందని అంతర్గత ఇ-మెయిల్‌లో అమోడీ తెలిపారు. ఆంత్రోపిక్ ఉద్యోగులకు వేతన ఆఫర్ల కంటే కంపెనీ మిషన్ ప్రధానమని చెప్పారు. మెటా ఆఫర్ చేస్తున్న ప్యాకేజీల కారణంగా సంస్థాగత సమగ్రతను కాపాడుకుంటూ కీలక ప్రతిభావంతులను నిలుపుకోవడంపై పరిశ్రమలో ఇతర కంపెనీలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ)ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ (ఎంఎస్ఎల్) అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పటికే రీసెర్చ్‌ను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ఎంఎస్ఎల్ కింద కొత్త ల్యాబ్ తదుపరి తరం లార్జ్ ల్యాంగ్వేజ్ మోడళ్ల నిర్మాణంపై దృష్టిపెడుతుందని తెలిపారు.



# వాణిజ్యం

# రష్యా నుంచి భారత్‌కు చమురు కొనుగోళ్లకు నో బ్రేక్!

**ముంబై, ఆగస్టు 2:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలతో రష్యా నుంచి భారత్ ఇంధనాన్ని కొనుగోలు చేయడం లేదంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం లేదని తెలిసిందని, ఇది మంచి నిర్ణయమని అన్నారు. ఈ నేపథ్యంలో దీనిపై ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఆ వార్తలను తోసిపుచ్చాయి. భారత చమురు శుద్ధి సంస్థలు రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు శనివారం స్పష్టం చేశాయి. ఇంధన దిగుమతులు మార్కెట్ డైనమిక్స్, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జరుగుతున్నాయని పునరుద్ఘాటించాయి. భారత చమురు సంస్థలు రష్యన్ దిగుమతులను నిలిపివేసినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశాయి. కాగా, ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమదేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ పెద్ద మొత్తంలో చౌక ధరకు చమురు కొనుగోలు చేస్తోంది. దీనిపై పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. మాస్కోతో వ్యాపారం చేస్తోందన్న కారణం చూపుతూ ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ .. భారత్‌పై పెనాల్టీలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను దేశీయ సంస్థలు నిలిపివేశాయంటూ వార్తలు వస్తున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందు స్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ వంటి భారత్‌కు చెందిన ప్రభుత్వ చమురు శుద్ధి సంస్థలు గత వారం రోజులుగా మాస్కో నుంచి చమురు దిగుమతులను నిలిపి వేసినట్లు ప్రచారం జరుగుతోంది.



# మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తి దేశంగా భారత్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** భారతదేశం జపాన్‌ను అధిగమించింది. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సౌరశక్తి ఉత్పత్తిదారుగా అవతరించింది భారత్. అంతర్జాతీయ పునరుత్పాదక ఇంధన సంస్థ నుంచి డేటాను కేంద్ర ఇంధన శాఖ మంత్రి ప్రస్తావించాడు. భారతదేశం ఇప్పటి వరకు 1,08,494 గిగావాట్ గంటల (జిడబ్ల్యుహెచ్) సౌరశక్తిని ఉత్పత్తి చేసిందని, జపాన్ 96,459 జిడబ్ల్యుహెచ్ సౌరశక్తినిమాత్రమే ఉత్పత్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచ క్లీన్ ఎనర్జీ విప్లవానికి నాయకత్వం వహిస్తోందని కేంద్ర మంత్రి అన్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన ఆధారిత విద్యుత్ సామర్థ్యం అనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని చేరుకోవడానికి భారత్ బహుముఖ విధానంతో పనిచేస్తున్నందున ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ దిశ లో భారతదేశం సాధించిన పురోగతి ఇంధన భద్రతను పెంచడమే కాకుండా ప్రపంచ వాతావరణ మార్పులకు వ్యతిరేకంగా ఒక బలమైన అడుగుగా కూడా నిరూపితమైందన్నారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ 2024 డేటా ప్రకారం, సౌర పివి సామర్థ్య వృద్ధిలో చైనా ముందుంది. ఇది 2023లో 260 గిగావాట్లను ఉత్పత్తి చేసింది. ఇది మునుపటి సంవత్సరం కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. చైనా 14వ పునరుత్పాదక ఇంధన ప్రణాళిక 2022లో అమలు చేయడానికి ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.